# సవరణాత్మక బోధన

## 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక

## తెలుగు

## (3, 4, 5 తరగతులు)

## ఉపాధ్యాయ కరదీపిక

రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ

ఆంధ్రప్రదేశ్

# సవరణాత్మక బోధన - కార్యాచరణ ప్రణాళిక

## స్థాయి - 2 తెలుగు

### రూపకల్పనలో పాల్గొన్నవారు

శ్రీ. గజ్జెల దుర్గారావు, యస్.ఆర్.జి
కృష్ణా జిల్లా.

శ్రీమతి రాచమంటి శాంతకుమారి,
యస్.ఆర్.జి., గుంటూరు జిల్లా.

శ్రీ నక్కా డెవిడ్‌రాజు, యస్.ఆర్.జి.
తూర్పు గోదావరి జిల్లా

శ్రీ తలారి రామాంజనేయులు,
యస్.ఆర్.జి., అనంతపురం జిల్లా.

శ్రీ అక్కాబత్తుల విజయకుమార్,
యస్.ఆర్.జి., పశ్చిమగోదావరి జిల్లా.

శ్రీ దీవి లక్ష్మీనారాయణాచార్యులు,
డి.ఆర్.జి., కృష్ణా జిల్లా.

### సమన్వయం

వాసిరెడ్డి విజయదుర్గ,
కోఆర్డినేటర్, AP SCERT

అల్లం సత్యనారాయణ
కోఆర్డినేటర్, AP SCERT

### సలహాదారు

డా కె. పాండురంగస్వామి, ప్రొఫెసర్, AP SCERT

### ముఖ్య సలహాదారు

ఎమ్.వి.రాజ్యలక్ష్మి, డైరెక్టర్, AP SCERT

### గౌరవ ప్రధాన సలహాదారు

కె.సంధ్యారాణి, I.Po.S.,
కమీషనర్, పాఠశాల విద్య.

శ్రీ. జి.శ్రీనివాస్, I.A.S.,
స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, APSSA

# ముందుమాట

నేర్చుకోవడం పిల్లల సహజ స్వభావం. చూసిన ప్రతి విషయాన్ని ఆకళింపు చేసుకోవాలనే తహతహ, నచ్చిన ప్రతి పనినీ అనుభవంలోకి తెచ్చుకోవాలనే తాపత్రయం, బాల్యానికి ఉండే అద్భుతమైన లక్షణాలు. అవి ఆటలు కావచ్చు, మాటలు కావచ్చు, పాటలు కావచ్చు. ఆ జిజ్ఞాసల కొలువులూ, అభ్యసన కేంద్రాలే కదా! మన పాఠశాలలు. వాటి వెనుక ఉండే వాస్తవాల నిరూపణలే కదా మన పాఠాలు.

విద్యాభ్యాసనంలో పరుగెత్తే విద్యార్థి, అంతులేని అత్మవిశ్వాసంతో ముందుకు దూసుకుపోవడాన్ని మనం గమనిస్తూనే ఉంటాం. మాతృభాషాభ్యసనంలో వెనుకబడిన విద్యార్థి తరగతిలో నిస్తేజంగా ఉండిపోవడం, గణితం, విజ్ఞానశాస్త్రాల అభ్యసనంలోనూ, వాటికి లిఖిత రూపంలో వ్యక్తపరిచే సందర్భంలోనూ వెనుకబడిపోవడం మనకు బాధ కలిగించే వాస్తవం. చదవడంలో వెనుక బడితే చదువులో వెనుకబడినట్టే కదా! కావున తరగతి స్థాయికి తగిన సామర్థ్యాలు సాధించాలంటే మతృభాషలో కనీస అభ్యసన స్థాయిలు కలిగి ఉండే విధంగా ప్రతి విద్యార్థిని తయారు చేయాలి. ఇటీవల కొన్ని రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి సర్వే సంస్థలు మన పాఠశాలల్లో విద్యార్థుల వెనుకబాటుతనం గురించిన గణాంకాలను మన ముందుంచాయి. సామర్థ్యాలవారీగా ప్రగతిలోని బేధాలను విశ్లేషించాయి. గుణాత్మక విద్య కొరకు అహర్నిసలు శ్రమించే దశలో ఈ రకమైన ఫలితాలు ఆహ్వానించదగినవికావు.

రెక్కలకు గాయమై ఎగురలేని పక్షికి కాస్త ఉపశమనం కల్గించే ముందు పూసి, క్రమంగా తలనిమిరి, ఎగరేస్తే కొత్త ఉత్సాహంతో, విశ్వాసంతో తన సమూహంతో కలవడానికి, విను వీధిలో విహరించడానికి ఎగిరిపోతుంది. మన పాఠశాలలో కూడా అభ్యసనంలో వెనుకబడిన విద్యార్థులకు కాస్త చేయూత నిచ్చే, సవర్ణాత్మక బోధన అవసరం ఎంతైనా ఉందనిపించింది.

పిల్లలకు సహజసిద్ధమైన అభ్యసన వాతావరణం కల్పిస్తూ సులువుగా కనీస అభ్యసన స్థాయిలకు చేరుకునే విధంగా ఒక బృహత్తర కార్యక్రమాన్ని రాష్ట్ర విద్యాశాఖ మీముందుకు తీసుకొచ్చింది. నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందంతో నూరు రోజుల పాటు ఒక క్రమ పద్ధతిలో నేర్చుకొనే విధంగా కృత్యాలను, అభ్యాసాలను రూపకల్పన చేయించింది. ఆ అభ్యాసాల, కృత్యాల సమూహమే మీ చేతిలో ఉన్న ఈ కరదీపిక. రోజువారి కార్యక్రమాన్ని చదవండి. అందుబాటులో ఉన్న అన్ని వనరులు సమకూర్చుకోండి. పిల్లలలో ఆసక్తి కల్పించే విధంగా అభ్యాసాల నిర్వహణ చేయండి. దీనికి ఒక పాట, ఒక కధల పుస్తకం, ఒక వార్తాపత్రిక, ఒక ప్రకటన కూడా బోధనాభ్యసన సామాగ్రి కాగలవు.

కారణాలేవైనాగానీ చదువులో వెనుకబడిన చిన్నారులకు కాస్త చేయినందించి, అభ్యసన స్రవంతిలో కలపండి. మీకు కావల్సిన అన్ని రకాల సహాయ సహకారాలు అందించడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే మనలక్ష్యం. ఈ లక్ష్యసాధనలో మీరే మన సైన్యం. ఒక కార్యోన్ముఖులై కార్గిల్ సైనికులవలె పనిచేస్తారని, అందుకు ఈ మెటీరియల్ చక్కగా ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను.


**ప్రొ.ఎమ్. వి.రాజ్యలక్ష్మి**

**డైరెక్టర్, ఎస్.సి.ఇ.ఆర్.టి**

# 3 Rs Remedial Material Day wise Grid

**Subject:** **Class:**

| క్రమ సంఖ్య | రోజు / Day | అంశం/Topic | వ్యూహం/ Strategy | సామాగ్రి / TLM | అభ్యసన ఫలితం / Learning outcome |
|---|---|---|---|---|---|
| 1 | 1 | అక్షరాలను గుర్తిచడం సరళ పదాలు – ప, ల, క | వస్తువుల పేర్లు చెప్పించడం ద్వారా సరళ పదాల గుర్తింపు | వర్ణమాల చార్టు<br>ఫ్లాష్ కార్డులు<br>1.వ త॥ పాఠ్యపుస్తకం | ప, ల, క, – అక్షరాలు – పదాలు నేర్చుకుంటారు. చదవగలరు, రాయగలరు. |
| 2 | 2 | అక్షరాలను గుర్తించడం సరళ పదాలు – ప, డ, వ, (డ,వ) | వాహనాల పేర్లు చెప్పించడం ద్వారా సరళ పదాల గుర్తిపు. | వర్ణమాల చార్టు<br>ఫ్లాష్ కార్డులు<br>1.వ త॥ పాఠ్యపుస్తకం | డ, వ, అక్షరాలతో గల సరళ పదాలు చదవగల్గుతారు, రాయగల్గుతారు. |
| 3 | 3 | అక్షరాలను గుర్తించడం. సరళ పదాలు – ఉ, త | ఆహర పదార్థాలు చెప్పించడం ద్వారా సరళ పదాలు గుర్తింపు. | వర్ణమాల చార్టు<br>ఫ్లాష్ కార్డులు<br>1.వ త॥ పాఠ్యపుస్తకం | ఉ, త అక్షరాలతో గల సరళ పదాలు చదవగలరు, రాయగలరు. |
| 4 | 4 | అక్షరాలను గుర్తించడం. సరళ పదాలు – బ, ం. | పిల్లలు ఆడే ఆటల పేర్లు చెప్పడం ద్వారా – సరళ పదాలు గుర్తింపు | వర్ణమాల చార్టు<br>ఫ్లాష్ కార్డులు<br>1.వ త॥ పాఠ్యపుస్తకం | బ, ం అక్షరాలతో గల సరళ పదాలు చదవగలరు, రాయగలరు. |
| 5 | 5 | అక్షరాలను గుర్తించడం. సరళ పదాలు – అ, ర. | వ్యవసాయంలో వినియోగించే వస్తు వస్తువుల పేర్లు చెప్పడం ద్వారా – సరళ పదాలు గుర్తింపు | వర్ణమాల చార్టు<br>ఫ్లాష్ కార్డులు<br>1.వ త॥ పాఠ్యపుస్తకం | అ, ర అక్షరాలతో గల సరళ పదాలు చదవగలరు, రాయగలరు. |
| 6 | 6 | అక్షరాలను గుర్తించడం. సరళ పదాలు – జ | పువ్వుల పేర్లు – వినియోగం ద్వారా – సరళ పదాలు గుర్తింపు | వర్ణమాల చార్టు<br>ఫ్లాష్ కార్డులు<br>1.వ త॥ పాఠ్యపుస్తకం | ‘జ’ అక్షరంతో గల సరళ పదాలు చదవగలరు, రాయగలరు. |
| 7 | 7 | అక్షరాలను గుర్తించడం. సరళ పదాలు – న, స | పండ్ల పేర్లు చెప్పించడం ద్వారా – సరళ పదాలు గుర్తింపు | వర్ణమాల చార్టు<br>ఫ్లాష్ కార్డులు<br>1.వ త॥ పాఠ్యపుస్తకం | న, స అక్షరాలతో గల సరళ పదాలు చదవగలరు, రాయగలరు. |

# 3 Rs Remedial Material Day wise Grid

**Subject:** **Class:**

| క్రమ సంఖ్య | రోజు / Day | అంశం/Topic | వ్యూహం/ Strategy | సామాగ్రి / TLM | అభ్యసన ఫలితం / Learning outcome |
|---|---|---|---|---|---|
| 8 | 8 | అక్షరాలను గుర్తించడం. సరళ పదాలు – శ, గ | వారాల పేర్లు చెప్పించడం ద్వారా – సరళ పదాలు గుర్తింపు | వర్ణమాల చార్టు<br>ఫ్లాష్ కార్డులు<br>1.వ త॥ పాఠ్యపుస్తకం | శ, గ అక్షరాలతో గల సరళ పదాలు చదవగలరు, రాయగలరు. |
| 9 | 9 | అక్షరాలను గుర్తించడం. సరళ పదాలు – ఈ. ఎ, ఏ, ఐ | సన్నివేశాన్ని వినియోగించడం, చదివించడం ద్వారా – సరళ పదాలు గుర్తింపు | అక్షరమాల,<br>ఫ్లాష్ కార్డులు<br>1.వ త॥ పాఠ్యపుస్తకం | ఈ. ఎ, ఏ, ఐ అక్షరాలతో గల సరళ పదాలు చదవగలరు, రాయగలరు. |
| 10 | 10 | అక్షరాలను గుర్తించడం. సరళ పదాలు – 'ద' | పువ్వుల పేర్లు, వాటి వినియోగం చెప్పించడం ద్వారా – సరళ పదాలు గుర్తింపు | అక్షరమాల,<br>ఫ్లాష్ కార్డులు<br>1.వ త॥ పాఠ్యపుస్తకం | 'ద' అక్షరంతో గల సరళ పదాలు చదవగలరు, రాయగలరు. |
| 11 | 11 | అక్షరాలను గుర్తించడం. సరళ పదాలు – **గం**, ట | పిల్లలకు ఇష్టమైన పనులు, ఆటలు చెప్పించడం ద్వారా – సరళ పదాలు గుర్తింపు. | అక్షరమాల,<br>ఫ్లాష్ కార్డులు<br>1.వ త॥ పాఠ్యపుస్తకం | **గం**, ట అక్షరాలతో గల సరళ పదాలు చదవగలరు, రాయగలరు. |
| 12 | 12 | అక్షరాలను గుర్తించడం. సరళ పదాలు – ఆ, ట | పిల్లలకు ఇష్టమైన పనులు, ఆటలు చెప్పించడం ద్వారా – సరళ పదాలు గుర్తింపు. | అక్షరమాల,<br>ఫ్లాష్ కార్డులు<br>1.వ త॥ పాఠ్యపుస్తకం | ఆ, ట అక్షరాలతో గల సరళ పదాలు చదవగలరు, రాయగలరు. |
| 13 | 13 | అక్షరాలను గుర్తించడం. సరళ పదాలు – మ, చ, ఒ, ఓ | సన్నివేశాన్ని చెప్పించడం ద్వారా – సరళ పదాలు గుర్తింపు. | అక్షరమాల,<br>ఫ్లాష్ కార్డులు<br>1.వ త॥ పాఠ్యపుస్తకం | మ, చ, ఒ, ఓ అక్షరాలతో గల సరళ పదాలు చదవగలరు, రాయగలరు. |
| 14 | 14 | అక్షరాలను గుర్తించడం. సరళ పదాలు – ఊ, య, ల, ఔ | గేయాన్ని పాడించడం, అభినయించడం – నల్లబల్ల పై రాసి పదాలు గుర్తించడం ద్వారా – సరళ పదాలు గుర్తింపు. | అక్షరమాల,<br>ఫ్లాష్ కార్డులు<br>1.వ త॥ పాఠ్యపుస్తకం | ఊ, య, ల, ఔ అక్షరాలతో గల సరళ పదాలు చదవగలరు, రాయగలరు. |

# 3 Rs Remedial Material Day wise Grid

**Subject:** **Class:**

| క్రమ సంఖ్య | రోజు / Day | అంశం/Topic | వ్యూహం/ Strategy | సామాగ్రి / TLM | అభ్యసన ఫలితం / Learning outcome |
|---|---|---|---|---|---|
| 15 | 15 | ఎంతనేర్చుకున్నాం – 1 (ఉపాధ్యాయునిచే) | | | |
| 16 | 16 | వర్ణమాల – సరళ పదాలు | పేర్లు చెప్పడం – నల్లబల్ల పై రాయడం ద్వారా – అక్షరాల గుర్తింపు, పదాలు చదవడం | – అక్షరమాల,<br>– ఫ్లాష్ కార్డులు<br>– 1.వ త॥ పాఠ్యపుస్తకం | సరళ పదాలు చదవగలరు, రాయగలరు. |
| 17 | 17 | కధావాచకాలు –<br>సరళ పదాలు – అభ్యాసాలు | సన్నివేశాన్ని వినిపించడం, మాట్లాడించడం ద్వారా సరళాక్షరాలు, పదాలు గుర్తించుట. | – వర్ణమాల చార్టు<br>– ఫ్లాష్ కార్డులు<br>– 1.వ త॥ పాఠ్యపుస్తకం | - సరళాక్షరాలు గుర్తిచడం.<br>- సరళపదాలు రాయడంతో పాటు చదవగలుగుతారు. |
| 18 | 18 | సరళాక్షర పదాలు – అభ్యాసాలు | గేయాన్ని పాడించడం, మాట్లాడించడం ద్వారా సరళ పదాలు గుర్తించడం | – వర్ణమాల చార్టు<br>– ఫ్లాష్ కార్డులు<br>– 1.వ త॥ పాఠ్యపుస్తకం | - సరళాక్షరాలు గుర్తిచడం.<br>– సరళపదాలు రాయడంతో పాటు చదవగలుగుతారు. |
| 19 | 19 | సరళాక్షర పదాలు – అభ్యాసాలు | వార్తాంశాన్ని వినిపించడం, మాట్లాడించడం ద్వారా సరళ పదాలు గుర్తించడం | – వర్ణమాల చార్టు<br>– ఫ్లాష్ కార్డులు<br>– 1.వ త॥ పాఠ్యపుస్తకం | - సరళాక్షరాలు గుర్తిచడం.<br>– సరళపదాలు రాయడంతో పాటు చదవగలుగుతారు. |
| 20 | 20 | గుణింతాక్షరాల గుర్తింపు–పదనిర్మాణం ('ా', దీర్ఘము) | సన్నివేశాన్ని వినిపించడం, మాట్లాడించడం ద్వారా "ా" దీర్ఘాక్షరాలను గుర్తించడం. | – గుణింతాల చార్టు<br>– ఫ్లాష్ కార్డులు<br>– 1.వ త॥ పాఠ్యపుస్తకం | - "ా" దీర్ఘాక్షరాలను గుర్తిస్తారు<br>- "ా" దీర్ఘాక్షర పదాలు చదవగల్గుతారు, రాయగల్గుతారు. |

# 3 Rs Remedial Material Day wise Grid

**Subject:** **Class:**

| క్రమ సంఖ్య | రోజు / Day | అంశం/Topic | వ్యూహం/ Strategy | సామాగ్రి / TLM | అభ్యసన ఫలితం / Learning outcome |
|---|---|---|---|---|---|
| 21 | 21 | గుణింతాక్షరాల గుర్తింపు–పదనిర్మాణం ('ి', గుడి) | – గేయాన్ని పాడి వినిపించడం, పాడించడం , మాట్లాడించడం.<br>– గేయం ద్వారా ' ి ' గుడి అక్షరం ఉన్న పదాలు గుర్తిస్తారు. | – గుణింతాల చార్టు<br>– ఫ్లాష్ కార్డులు<br>– 1.వ త॥ పాఠ్యపుస్తకం | - "ి" గుడి ఉన్న అక్షరాలను గుర్తిస్తారు<br>- "ి" గుడి అక్షర పదాలు చదవగల్గుతారు, రాయగల్గుతారు. |
| 22 | 22 | | | | |
| 23 | 23 | గుణింతాక్షరాల గుర్తింపు–పదనిర్మాణం (' ు ' కొమ్ము) | – గేయాన్ని పాడి వినిపించడం, పాడించడం , మాట్లాడించడం.<br>– గేయం ద్వారా ' ు ' కొమ్ము ఉన్న అక్షరాలను గుర్తిస్తారు. | – గుణింతాల చార్టు<br>– ఫ్లాష్ కార్డులు<br>– 1.వ త॥ పాఠ్యపుస్తకం | - ' ు ' కొమ్ము ఉన్న అక్షరాలను గుర్తిస్తారు<br>- ' ు ' కొమ్ము అక్షర పదాలు రాస్తారు, చదువుతారు. |
| 24 | 24 | గుణింతాక్షరాల గుర్తింపు – పదనిర్మాణం (' ూ' కొమ్ముదీర్ఘం) | – గేయాన్ని పాడి వినిపించడం, పాడించడం , మాట్లాడించడం.<br>– గేయం ద్వారా ' ూ' కొమ్ముదీర్ఘం ఉన్న అక్షరాలు, పదాలు గుర్తిస్తారు. | – గుణింతాల చార్టు<br>– ఫ్లాష్ కార్డులు<br>– 1.వ త॥ పాఠ్యపుస్తకం | - ' ూ' కొమ్ముదీర్ఘం ఉన్న అక్షరాలను గుర్తిస్తారు<br>- ' ూ' కొమ్ముదీర్ఘం ఉన్న పదాలు రాస్తారు, చదువుతారు. |
| 25 | 25 | 'బాహ్యమూల్యాంకనం' | బాహ్యమూల్యాంకనం – 1 | | |
| 26 | 26 | గుణింతాక్షరాల గుర్తింపు – పదనిర్మాణం (' ే ' ఏత్వము) | – సన్నివేశాన్ని వినిపించడం, మాట్లాడించడం ద్వారా ' ే ' ఏత్వము ఉన్న అక్షరాలు, పదాలు గుర్తించడం. | – గుణింతాల చార్టు<br>– ఫ్లాష్ కార్డులు<br>– 1.వ త॥ పాఠ్యపుస్తకం | - ' ే ' ఏత్వము ఉన్న అక్షరాలను గుర్తిస్తారు<br>- ' ే ' ఏత్వము ఉన్న పదాలు రాస్తారు, చదువుతారు. |

# 3 Rs Remedial Material Day wise Grid

**Subject:** **Class:**

| క్రమ సంఖ్య | రోజు / Day | అంశం/Topic | వ్యూహం/ Strategy | సామాగ్రి / TLM | అభ్యసన ఫలితం / Learning outcome |
|---|---|---|---|---|---|
| 27 | 27 | గుణింతాక్షరాల గుర్తింపు– పదనిర్మాణం (' ే ' ఏత్వదీర్ఘము) | - సన్నివేశాన్ని వినిపించడం, మాట్లాడించడం ద్వారా ' ే ' ఏత్వదీర్ఘము ఉన్న అక్షరాలు, పదాలు గుర్తిస్తారు. | – గుణింతాల చార్టు<br>– ఫ్లాష్ కార్డులు<br>– 1.వ త॥ పాఠ్యపుస్తకం | - ' ే ' ఏత్వదీర్ఘము ఉన్న అక్షరాలను గుర్తిస్తారు<br>- ' ే ' ఏత్వదీర్ఘము అక్షర పదాలు రాస్తారు, చదువుతారు. |
| 28 | 28 | గుణింతాక్షరాల గుర్తింపు – పదనిర్మాణం (' ై ' ఐత్వము) | - అంశాన్ని వినిపించడం, మాట్లాడించడం ద్వారా ' ై ' ఐత్వము ఉన్న పదాలు గుర్తిస్తారు. | – గుణింతాల చార్టు<br>– ఫ్లాష్ కార్డులు<br>– 1.వ త॥ పాఠ్యపుస్తకం | - ' ై ' ఐత్వాక్షరాలు గుర్తిస్తారు పదాలు రాస్తారు, చదువుతారు. |
| 29 | 29 | గుణింతాక్షరాల గుర్తింపు – పదనిర్మాణం (' ొ ' ఓత్వము) | - గేయాన్ని పాడడం, పాడించడం, ద్వారా ' ొ ' ఓత్వము ఉన్న పదాలు గుర్తిస్తారు. | – గుణింతాల చార్టు<br>– ఫ్లాష్ కార్డులు<br>– 1.వ త॥ పాఠ్యపుస్తకం | ' ొ ' ఓతాక్షర పదాలు రాస్తారు, చదువుతారు. |
| 30 | 30 | ఎంతనేర్చుకున్నాం – 2 (ఉపాధ్యాయునిచే) | | | |
| 31 | 31 | గుణింతాక్షరాల గుర్తింపు – పదనిర్మాణం (' ో ' ఓత్వదీర్ఘము) | - గేయాన్ని పాడడం, పాడించడం, ద్వారా ' ో ' ఓత్వదీర్ఘము ఉన్న అక్షరాలు, పదాలు గుర్తిస్తారు.. | – గుణింతాల చార్టు<br>– ఫ్లాష్ కార్డులు<br>– 1.వ త॥ పాఠ్యపుస్తకం | ' ో ' ఓత్వదీర్ఘము ఉన్న పదాలు రాస్తారు, చదువుతారు. |

# 3 Rs Remedial Material Day wise Grid

**Subject:** **Class:**

| క్రమ సంఖ్య | రోజు / Day | అంశం/Topic | వ్యూహం/ Strategy | సామాగ్రి / TLM | అభ్యసన ఫలితం / Learning outcome |
|---|---|---|---|---|---|
| 32 | 32 | గుణింతాక్షరాల గుర్తింపు– పదనిర్మాణం (’ ౌ ’ ఔత్వము) | - గేయాన్ని పాడడం, పాడించడం, ద్వారా ’ౌ ’ ఔత్వము ఉన్న పదాలు గుర్తిస్తారు. | – గుణింతాల చార్టు<br>– ఫ్లాష్ కార్డులు<br>– 1.వ త॥ పాఠ్యపుస్తకం | ’ ౌ ’ ఔత్వము ఉన్న పదాలు రాస్తారు, చదువుతారు. |
| 33 | 33 | | | | |
| 34 | 34 | గుణింత పదాలు, అభ్యాసాలు | గేయంలోని పదాలు – గుణింతాక్షరాలు గుర్తింపచేయడం. | – 1.వ త॥ పాఠ్యపుస్తకం<br>– గుణింతాల చార్టు<br>– ఫ్లాష్ కార్డు | గుణింతపదాలు చదవగలుగుతారు, రాయగలుగుతారు. |
| 35 | 35 | గుణింతాక్షరాల గుర్తింపు– పదాల కూర్పు | కూరగాయలు, ఆకుకూరల పేర్లు చెప్పించడం ద్వారా – గుణింతాక్షరాలు గుర్తింపచేయడం. | – 1.వ త॥ పాఠ్యపుస్తకం<br>– గుణింతాల చార్టు<br>– ఫ్లాష్ కార్డు | గుణింతపదాలు చదవగలుగుతారు, రాయగలుగుతారు. |
| 36 | 36 | గుణింతాక్షరాల గుర్తింపు– పదాల కూర్పు | గేయంలోని పదాల ద్వారా గుణింతాక్షరాలు గుర్తింపచేయడం. | – 1.వ త॥ పాఠ్యపుస్తకం<br>– గుణింతాల చార్టు<br>– ఫ్లాష్ కార్డు | గుణింతపదాలు చదవగలుగుతారు, రాయగలుగుతారు. |
| 37 | 37 | అక్షరాలను గుర్తించడం, పదనిర్మాణం మహా ప్రాణాలు ఖ, ఛ, ఢ, ఠ | గేయంలోని పదాల ద్వారా అక్షరాలను గుర్తింపచేయడం. | – 1.వ త॥ పాఠ్యపుస్తకం<br>– గుణింతాల చార్టు<br>– ఫ్లాష్ కార్డు | మహా ప్రాణాక్షరాలు చదవగలుగుతారు, రాయగలుగుతారు. |
| 38 | 38 | అక్షరాలను గుర్తించడం, పదనిర్మాణం మహా ప్రాణాలు థ, ధ, ఫ, భ | గేయంలోని పదాల ద్వారా అక్షరాలను గుర్తింపచేయడం. | – 1.వ త॥ పాఠ్యపుస్తకం<br>– గుణింతాల చార్టు<br>– ఫ్లాష్ కార్డు | మహా ప్రాణాక్షరాలు చదవగలుగుతారు, రాయగలుగుతారు. |

# 3 Rs Remedial Material Day wise Grid

**Subject:** **Class:**

| క్రమ సంఖ్య | రోజు / Day | అంశం/Topic | వ్యూహం/ Strategy | సామాగ్రి / TLM | అభ్యసన ఫలితం / Learning outcome |
|---|---|---|---|---|---|
| 39 | 39 | అక్షరాలను గుర్తించడం, పదనిర్మాణం మహా ప్రాణాలు ఘ, ఝ, ష, ణ, ళ, హ | గేయంలోని పదాల ద్వారా అక్షరాలను గుర్తింపచేయడం. | – 1.వ త॥ పాఠ్యపుస్తకం<br>– గుణింతాల చార్టు<br>– ఫ్లాష్ కార్డు | మహా ప్రాణాక్షరాలు చదవగలుగుతారు, రాయగలుగుతారు. |
| 40 | 40 | గుణింతాక్షరాలు – వాక్యనిర్మాణం | సంత/రైతుబజార్ గురించి మాట్లాడించడం. గుణింత పదాలు – పదాలతో వాక్యనిర్మాణం. | – 1.వ త॥ పాఠ్యపుస్తకం<br>– గుణింతాల చార్టు<br>– ఫ్లాష్ కార్డు | గుణింత పదాలు, వాక్యాలు చదవగలుగుతారు, రాయగలుగుతారు. |
| 41 | 41 | గుణింత పదాలు, వాక్యాలు – అభ్యాసాలు | పక్షులు గురించి, జంతువుల గురించి మాట్లాడించడం.<br>పదాలు – వాక్యాలు | – 1.వ త॥ పాఠ్యపుస్తకం<br>– గుణింతాల చార్టు<br>– ఫ్లాష్ కార్డు | గుణింత వాక్యాలను చదవగలుగుతారు, రాయగలుగుతారు. |
| 42 | 42 | గుణింత పదాలు, వాక్యాలు – అభ్యాసాలు | పండుగల గురించి మాట్లాడించడం<br>పదాలు – వాక్యాలు | – 1.వ త॥ పాఠ్యపుస్తకం<br>– గుణింతాల చార్టు<br>– ఫ్లాష్ కార్డు | గుణింత వాక్యాలను చదవగలుగుతారు, రాయగలుగుతారు. |
| 43 | 43 | గుణింత పదాలు, వాక్యాలు – అభ్యాసాలు | కథ ద్వారాఇ– గుణింతవాక్యాలు | – 1.వ త॥ పాఠ్యపుస్తకం<br>– గుణింతాల చార్టు<br>– ఫ్లాష్ కార్డు | గుణింత వాక్యాలను చదవగలుగుతారు, రాయగలుగుతారు. |
| 44 | 44 | | | | |
| 45 | 45 | ఎంతనేర్చుకున్నాం – 3 (ఉపాధ్యాయునిచే) | | | |

# 3 Rs Remedial Material Day wise Grid

**Subject:** **Class:**

| క్రమ సంఖ్య | రోజు / Day | అంశం/Topic | వ్యూహం/ Strategy | సామాగ్రి / TLM | అభ్యసన ఫలితం / Learning outcome |
|---|---|---|---|---|---|
| 46 | 46 | గుణింత పదాలు, వాక్యాలు – అభ్యాసాలు | గేయం ద్వారా పదాలు – వాక్యాలు | – 1.వ త॥ పాఠ్యపుస్తకం<br>– గుణింతాల చార్టు<br>– ఫ్లాష్ కార్డు | గుణింత వాక్యాలను చదవగలుగుతారు, రాయగలుగుతారు. |
| 47 | 47 | గుణింత పదాలు, వాక్యాలు – అభ్యాసాలు | ఊరు పేర్లు చెప్పించడం – సొంత వాక్యాలు | – 1.వ త॥ పాఠ్యపుస్తకం<br>– గుణింతాల చార్టు<br>– ఫ్లాష్ కార్డు | గుణింత వాక్యాలను చదవగలుగుతారు, రాయగలుగుతారు. |
| 48 | 48 | గుణింత పదాలు, వాక్యాలు – అభ్యాసాలు | గేయం ద్వారా పదాలు – వాక్యాలు | – 1.వ త॥ పాఠ్యపుస్తకం<br>– గుణింతాల చార్టు<br>– ఫ్లాష్ కార్డు | గుణింత వాక్యాలను చదవగలుగుతారు, రాయగలుగుతారు. |
| 49 | 49 | గుణింత వాక్యాలు – అభ్యాసాలు | కధను పరిచయం చేసి దానిలోని గుణింత పదాలను గుర్తింపచేయడం ద్వారా | – 2.వ త॥ పాఠ్యపుస్తకం<br>– కధావాచకాలు | గుణింత వాక్యాలను చదవగలుగుతారు, రాయగలుగుతారు. |
| 50 | 50 | బాహ్యమూల్యాంకనం – 2 | | | |
| 51 | 51 | ద్విత్వాక్షర పదాలు – వాక్య నిర్మాణం ( ్ట , ్ల ) ఒత్తు పదాలు | –సంఘటన పరిచయం చేయడం ద్వారా దానిలోని ్ట , ్ల ఒత్తు పదాలను గుర్తింపచేయడం. | – 2.వ త॥ పాఠ్యపుస్తకం<br>– కధావాచకాలు<br>– వార్తాపత్రికలు | ్ట , ్ల ఒత్తులు గల ద్విత్వాక్షర పదాలను చదవగలరు, రాయగలరు. |
| 52 | 52 | ద్విత్వాక్షర పదాలు – వాక్య నిర్మాణం ( ్ర , ్న ) ఒత్తు పదాలు | – గేయాన్ని పరిచయం చేయడం ద్వారా ్ర , ్న ఒత్తు పదాలను అభ్యసింపచేయడం. | – 2.వ త॥ పాఠ్యపుస్తకం<br>– కధావాచకాలు<br>– వార్తాపత్రికలు | ్ర , ్న ఒత్తులు గల ద్విత్వాక్షర పదాలను చదవగలరు, రాయగలరు. |

# 3 Rs Remedial Material Day wise Grid

**Subject:** **Class:**

| క్రమ సంఖ్య | రోజు / Day | అంశం/Topic | వ్యూహం/ Strategy | సామాగ్రి / TLM | అభ్యసన ఫలితం / Learning outcome |
|---|---|---|---|---|---|
| 53 | 53 | ద్విత్వాక్షర పదాలు – వాక్య నిర్మాణం ( ్ప , ్ద ) ఒత్తు పదాలు | – కథను పరిచయం చేయడం ద్వారా ్ప, ్ద ఒత్తు పదాలను గుర్తింపచేయడం. | – 2.వ త॥ పాఠ్యపుస్తకం<br>– కథావాచకాలు<br>– వార్తాపత్రికలు | ్ప, ్ద ఒత్తు పదాలను (ద్విత్వాక్షర పదాలు) చదవగలరు, రాయగలరు. |
| 54 | 54 | ద్విత్వాక్షర పదాలు – వాక్య నిర్మాణం ( ్చ, ్జ, ్న) ఒత్తు పదాలు | – సంఘటనలు పరిచయం చేయడం ద్వారా ( ్చ, ్జ, ్న) ఒత్తు పదాలను గుర్తింపచేయడం. | – 2.వ త॥ పాఠ్యపుస్తకం<br>– కథావాచకాలు<br>– వార్తాపత్రికలు | ్చ, ్జ, ్న ఒత్తు పదాలను (ద్విత్వాక్షర పదాలు) చదవగలరు, రాయగలరు. |
| 55 | 55 | | | | |
| 56 | 56 | ద్విత్వాక్షర పదాలు – అభ్యాసాలు ( ్య, ్మ) ఒత్తు పదాలు | – గేయాన్ని పరిచయం చేయడం ద్వారా ్య, ్మ ఒత్తు పదాలను గుర్తింపచేయడం. | – 2.వ త॥ పాఠ్యపుస్తకం<br>– కథావాచకాలు<br>– వార్తాపత్రికలు | ్య, ్మ ఒత్తు పదాలను (ద్విత్వాక్షర పదాలు) చదవగలరు, రాయగలరు. |
| 57 | 57 | ద్విత్వాక్షర పదాలు – అభ్యాసాలు ( ్బ , ్ళ) ఒత్తు పదాలు | – సన్నివేశాలను చెప్పించడం ద్వారా ్బ, ్ళ ఒత్తు పదాలను గుర్తింపచేయడం. | – 2.వ త॥ పాఠ్యపుస్తకం<br>– కథావాచకాలు<br>– వార్తాపత్రికలు<br>– ఒత్తుల చార్టు | ్బ, ్ళ ఒత్తు పదాలను చదవగలరు, రాయగలరు. |
| 58 | 58 | ద్విత్వాక్షర పదాలు – అభ్యాసాలు ( ్డ, ్గ, ్త) ఒత్తు పదాలు | – గేయం చెప్పించడం ద్వారా ్డ, ్గ, ్త ఒత్తు పదాలను గుర్తింపచేయడం. | – 2.వ త॥ పాఠ్యపుస్తకం<br>– కథావాచకాలు<br>– వార్తాపత్రికలు<br>– ఒత్తుల చార్టు | ్డ, ్గ, ్త ఒత్తు పదాలను చదవగలరు, రాయగలరు. |

# 3 Rs Remedial Material Day wise Grid

**Subject:** **Class:**

| క్రమ సంఖ్య | రోజు / Day | అంశం/Topic | వ్యూహం/ Strategy | సామాగ్రి / TLM | అభ్యసన ఫలితం / Learning outcome |
|---|---|---|---|---|---|
| 59 | 59 | ద్విత్వాక్షర పదాల పునశ్చరణ | – గేయం చెప్పించడం ద్వారా అన్ని ఒత్తుల ద్విత్వాక్షర పదాలను గుర్తింపచేయడం. | – 2.వ త॥ పాఠ్యపుస్తకం<br>– కథావాచకాలు<br>– వార్తాపత్రికలు<br>– ఒత్తుల చార్టు | అన్ని ఒత్తుల ద్విత్వాక్షర పదాలను చదవగల్గుతారు, రాయగల్గుతారు. |
| 60 | 60 | ఎంతనేర్చుకున్నాం – 4 (ఉపాధ్యాయునిచే) | | | |
| 61 | 61 | సంయుక్తాక్షర పదాలు – అభ్యాసాలు<br>( ్ట , ్ల ) ఒత్తు పదాలు | –సన్నివేశాలను చెప్పించడం ద్వారా ్ట ,్ల ఒత్తు పదాలను గుర్తింపచేయడం. | – 2.వ, 3వ త॥ పాఠ్యపుస్తకాలు<br>– కథల పుస్తకాలు | ్ట ,్ల ఒత్తు పదాలను, వాక్యాలను చదవగల్గుతారు, రాయగల్గుతారు. |
| 62 | 62 | సంయుక్తాక్షర పదాలు – అభ్యాసాలు<br>( ్ర , ్న ) ఒత్తు పదాలు | –సన్నివేశాలను చెప్పించడం ద్వారా ్ర , ్న ఒత్తు పదాలను గుర్తింపచేయడం. | – 2.వ, 3వ త॥ పాఠ్యపుస్తకాలు<br>– కథల పుస్తకాలు | ్ర , ్న ఒత్తు పదాలను, వాక్యాలను చదవగల్గుతారు, రాయగల్గుతారు. |
| 63 | 63 | సంయుక్తాక్షర పదాలు – అభ్యాసాలు<br>( ్వ , ్ద ) ఒత్తు పదాలు | –సన్నివేశాలను చెప్పించడం ద్వారా ్వ,్ద ఒత్తు పదాలను గుర్తింపచేయడం. | – 2.వ, 3వ త॥ పాఠ్యపుస్తకాలు<br>– కథల పుస్తకాలు | ్వ, ్ద ఒత్తు పదాలను, వాక్యాలను చదవగల్గుతారు, రాయగల్గుతారు. |
| 64 | 64 | సంయుక్తాక్షర పదాలు – అభ్యాసాలు<br>( ్చ, ్జ, ్ఞ) ఒత్తు పదాలు | –సన్నివేశాలను చెప్పించడం ద్వారా ( ్చ, ్జ, ్ఞ) ఒత్తు పదాలను గుర్తింపచేయడం. | – 2.వ, 3వ త॥ పాఠ్యపుస్తకాలు<br>– కథల పుస్తకాలు | ్చ, ్జ, ్ఞ ఒత్తు పదాలను, వాక్యాలను చదవగల్గుతారు, రాయగల్గుతారు. |

# 3 Rs Remedial Material Day wise Grid

**Subject:** **Class:**

| క్రమ సంఖ్య | రోజు / Day | అంశం/Topic | వ్యూహం/ Strategy | సామాగ్రి / TLM | అభ్యసన ఫలితం / Learning outcome |
|---|---|---|---|---|---|
| 65 | 65 | సంయుక్తాక్షర పదాలు – వాక్య నిర్మాణం ( ్వ, ్ర) | – కొన్ని వాక్యాలను నల్లబల్ల పై రాసి సంయుక్తాక్షర పదాలను గుర్తింపచేయడం ద్వారా | – 2.వ త॥ పాఠ్యపుస్తకం<br>– కధావాచకాలు<br>– వార్తాపత్రికలు | సంయుక్తాక్షర పదాలను గుర్తించగలుగుతారు. రాయగలుగుతారు. |
| 66 | 66 | సంయుక్తాక్షర పదాలు – వాక్య నిర్మాణం ( ్య, ్మ ) | – కొన్ని వాక్యాలను నల్లబల్ల పై రాసి సంయుక్తాక్షర పదాలను గుర్తింపచేయడం ద్వారా | – 2.వ త॥ పాఠ్యపుస్తకం<br>– కధావాచకాలు<br>– వార్తాపత్రికలు | సంయుక్తాక్షర పదాలను గుర్తించగలుగుతారు. రాయగలుగుతారు. |
| 67 | 67 | సంయుక్తాక్షర పదాలు – వాక్య నిర్మాణం ( ్బ, ్ళ ) | – గేయాన్ని నల్లబల్ల పై రాసి సంయుక్తాక్షర పదాలను గుర్తింపచేయడం ద్వారా | – 2.వ త॥ పాఠ్యపుస్తకం<br>– కధావాచకాలు<br>– వార్తాపత్రికలు | సంయుక్తాక్షర పదాలను గుర్తించగలుగుతారు. రాయగలుగుతారు. |
| 68 | 68 | సంయుక్తాక్షర పదాలు – వాక్య నిర్మాణం ( ్డ, ్గ, ్త) | – కొన్ని వాక్యాలను నల్లబల్ల పై రాసి సంయుక్తాక్షర పదాలను గుర్తింపచేయడం ద్వారా | – 2.వ త॥ పాఠ్యపుస్తకం<br>– కధావాచకాలు<br>– వార్తాపత్రికలు | సంయుక్తాక్షర పదాలను గుర్తించగలుగుతారు. రాయగలుగుతారు. |
| 69 | 69 | సంయుక్తాక్షర పదాలు – వాక్య నిర్మాణం | పిల్లలకు తెలిసిన జాతీయ పండుగల పేర్లు చెప్పించి నల్లబల్ల పై రాసి సంయుక్తాక్షర పదాలు గుర్తింపజేయడం ద్వారా | – 2.వ త॥ పాఠ్యపుస్తకం<br>– కధావాచకాలు<br>– వార్తాపత్రికలు | సంయుక్తాక్షర పదాలను గుర్తించగలుగుతారు. రాయగలుగుతారు. |
| 70 | 70 | చిన్నపేరాలు – అభ్యాసాలు నామవాచకాలు గుర్తించుట | నామవాచకాలతో కూడిన వాక్యాలు నల్లబల్ల పై రాసి వాటి నుండి నామవాచకాలు గుర్తింపజేయడం ద్వారా. | – కధావాచకాలు<br>– వానచినుకులు<br>– వార్తాపత్రికలు | చిన్న చిన్న పేరాలలో నామవాచకాలను గుర్తించగలుగుతారు. |

# 3 Rs Remedial Material Day wise Grid

**Subject:** **Class:**

| క్రమ సంఖ్య | రోజు / Day | అంశం/Topic | వ్యూహం/ Strategy | సామాగ్రి / TLM | అభ్యసన ఫలితం / Learning outcome |
|---|---|---|---|---|---|
| 71 | 71 | చిన్నపేరాలు – అభ్యాసాలు<br>సర్వనామాలు గుర్తించుట | కొన్ని పేరాలను నల్లబల్ల పై రాసి వాటినుండి సర్వనామాలు గుర్తింపచేయడం, వాటితో కూడిన కొన్ని వాక్యాలు సొంతంగా చెప్పించడం ద్వారా | – కథల పుస్తకాలు<br>– వార్తాపత్రికలు | చిన్న చిన్న పేరాలు రాయగల్గుతారు. ఇవ్వబడిన పేరాలలో సర్వనామాలు గుర్తించగలుగుతారు. |
| 72 | 72 | చిన్నపేరాలు – అభ్యాసాలు<br>భాషాభాగాలు – క్రియలు | పేరాలను నల్లబల్ల పై రాసి పేరాల నుండి క్రియలు గుర్తింపజేయడం, క్రియలతో కూడిన కొన్ని వాక్యాలు సొంతంగా చెప్పించడం ద్వారా | – కథల పుస్తకాలు<br>– వార్తాపత్రికలు | చిన్న చిన్న పేరాలు రాయగల్గుతారు. ఇవ్వబడిన పేరాలలో క్రియలను గుర్తించగలుగుతారు. |
| 73 | 73 | చిన్నపేరాలు – అభ్యాసాలు<br>విశేషణాలు | కొన్ని సన్నివేశాలు నల్లబల్ల పై రాసి విశేషనాలు గుర్తింపజేయడం ద్వారా, చిన్న చిన్న పేరాలు రాయించడం ద్వారా | – 2.వ త॥ పాఠ్యపుస్తకం<br>– కథావాచకాలు<br>– వార్తాపత్రికలు | చిన్న చిన్న పేరాలు సొంతంగా రాయగల్గుతారు. ఇవ్వబడిన పేరాలలో విశేషనాలు గుర్తించగల్గుతారు. |
| 74 | 74 | ఎంతనేర్చుకున్నాం – 5 (ఉపాధ్యాయునిచే) | | | |
| 75 | 75 | బాహ్యమూల్యాంకనం – 3 | | | |
| 76 | 76 | విరామ చిహ్నాలు – అభ్యాసాలు<br>వాక్యాంత బిందువు (.)<br>స్వల్ప విరామం చిహ్నం (,) | కొన్ని వాక్యాలు నల్లబల్లపై రాసి వాటిలో (.) (,) గుర్తింప జేయటం ద్వారా ...... | – 2.వ త॥ పాఠ్యపుస్తకం<br>– కథావాచకాలు<br>– వార్తాపత్రికలు | వాక్యాలలో (.) (,) పెట్టగలుగుతారు. |
| 77 | 77 | విరామ చిహ్నాలు – అభ్యాసాలు<br>ప్రశ్నార్ధకం (?) | కొన్ని వాక్యాలు నల్లబల్లపై రాసి వాటిలో (?) గుర్తింప జేయటం ద్వారా ...... | – 2.వ త॥ పాఠ్యపుస్తకం<br>– కథావాచకాలు<br>– వార్తాపత్రికలు | వాక్యాలలో (?) పెట్టగలుగుతారు. |

# 3 Rs Remedial Material Day wise Grid

**Subject:** **Class:**

| క్రమ సంఖ్య | రోజు / Day | అంశం/Topic | వ్యూహం/ Strategy | సామాగ్రి / TLM | అభ్యసన ఫలితం / Learning outcome |
|---|---|---|---|---|---|
| 78 | 78 | విరామ చిహ్నాలు – అభ్యాసాలు ఆశ్చర్యార్ధకం (!) | సన్నివేశాన్ని నల్లబల్లపై రాసి ఆ సన్నివేశం లోని ఆశ్చర్యార్ధక పదలను గుర్తింపజేయడం, ద్వారా..... | – 2.వ త॥ పాఠ్యపుస్తకం<br>– కధావాచకాలు<br>– వార్తాపత్రికలు | వాక్యాలతో విరామ చిహ్నాలను గుర్తించగలుగుతారు. ఆశ్చర్యార్ధకాలను గుర్తించగలుగుతారు. |
| 79 | 79 | విరామ చిహ్నాలు – అభ్యాసాలు పునశ్చరణ | విరామ చిహ్నాలు లేకపోతే వచ్చే ఇబ్బందులను గుర్తింపజేయడం, విరామ చిహ్నాలను గుర్తిపజేయడం. | – కధావాచకాలు<br>– వార్తాపత్రికలు | వాక్యాలతో విరామ చిహ్నాలను గుర్తించగలుగుతారు. |
| 80 | 80 | విరామ చిహ్నాలు – అభ్యాసాలు పునశ్చరణ | వాక్యాలతో అన్ని విరామ చిహ్నాలు గుర్తింపజేయడం ద్వారా ...... | – 2.వ త॥ పాఠ్యపుస్తకం<br>– కధావాచకాలు<br>– వార్తాపత్రికలు | వాక్యాలతో విరామ చిహ్నాలను గుర్తించగలుగుతారు. |
| 81 | 81 | చిన్నపేరాలు – అభ్యాసాలు | కధను నల్లబల్లపై రాసి కధనుండి చిన్నచిన్న వాక్యాలను గుర్తింపజేయడం, కొన్నివాక్యాలు సొంతంగా చెప్పించడం ద్వారా. | – కధావాచకాలు<br>– వార్తాపత్రికలు<br>– వానచినుకులు | చిన్నపేరాలు రాయగల్గుతారు. చిన్న వాక్యాలు, పేరాలు చెప్పగలుగుతారు. |
| 82 | 82 | చిన్నపేరాలు – అభ్యాసాలు | కధను నల్లబల్లపై రాసి కధనుండి చిన్నచిన్న వాక్యాలను గుర్తింపజేయడం, సొంతం వాక్యాలు రాయించడం. | – కధావాచకాలు<br>– వార్తాపత్రికలు<br>– వానచినుకులు | చిన్న వాక్యాలు, పేరాలు రాయగల్గుతారు. చెప్పగలుగుతారు. |
| 83 | 83 | చిన్నపేరాలు – అభ్యాసాలు | సన్నివేశం ద్వారా వాక్య నిర్మాణం. చిన్నవాక్యాలు చిన్నపేరాలు రాయగలగటం. | – కధావాచకాలు<br>– వార్తాపత్రికలు<br>– వానచినుకులు | పదాలతో వాక్యాలు నిర్మాణం, చిన్నపేరాలు రాయగల్గుతారు. |

# 3 Rs Remedial Material Day wise Grid

**Subject:** **Class:**

| క్రమ సంఖ్య | రోజు / Day | అంశం/Topic | వ్యూహం/ Strategy | సామాగ్రి / TLM | అభ్యసన ఫలితం / Learning outcome |
|---|---|---|---|---|---|
| 84 | 84 | చిన్నపేరాలు – అభ్యాసాలు | సన్నివేశం బల్లబల్లపై రాసి వాక్య నిర్మాణం. చిన్నవాక్యాలు గుణింత, బత్తుల పదాల గుర్తింపు . | – కథావాచకాలు<br>– వార్తాపత్రికలు<br>– వానచినుకులు | బత్తుల పదాలతో వాక్యానిర్మాణం చేయగలుగుతారు. |
| 85 | 85 | చిన్నపేరాలు – అభ్యాసాలు | సన్నివేశం నల్లబల్లపై రాయడం. పదాలను. వాక్యాలను గుర్తింప చేయడం. | – కథావాచకాలు<br>– వార్తాపత్రికలు<br>– వానచినుకులు | రెండు, మూడు అక్షరాల పదాలు, వాక్యాలు తయారు చేయగలుగుతారు. |
| 86 | 86 | చిన్నపేరాలు – అభ్యాసాలు | సన్నివేశం నల్లబల్లపై రాయడం. వాక్య నిర్మాణం. ప్రశ్నలు తయరు చేయించడం. సొంతమాటల్లో చెప్పించడం. | – కథావాచకాలు<br>– వార్తాపత్రికలు<br>– వానచినుకులు | సన్నివేశం అర్ధం చేసుకుంటారు సొంతమాటల్లో చెప్పగలరు వాక్యాలు సొంతంగా రాయగలరు. |
| 87 | 87 | చిన్నపేరాలు – అభ్యాసాలు | కథను నల్లబల్లపై రాయడం విద్యార్థులతో చదివించడం. | – కథావాచకాలు<br>– వార్తాపత్రికలు<br>– వానచినుకులు | కథలోని సారాంశ అర్ధం చేసుకుంటారు. పదాలతో వాక్యాలను చదవగలుగుతారు.రాయగలుగుతారు. |
| 88 | 88 | | | | |
| 89 | 89 | చిన్నపేరాలు – అభ్యాసాలు | సన్నివేశాన్ని నల్లబల్లపై రాయడం పిల్లలతో చదివించడం – ప్రశ్నలు తయారు చేయించడం. | – కథావాచకాలు<br>– వార్తాపత్రికలు<br>– వానచినుకులు | చిన్న చిన్న వాక్యాలు రాయగలరు. కథాంశాలు అర్ధంచేసుకోగరు. సొంతవాక్యాలు రాయగలరు. |
| 90 | 90 | ఎంతనేర్చుకున్నాం – 6 (ఉపాధ్యాయునిచే) | | | |

# 3 Rs Remedial Material Day wise Grid

**Subject:** **Class:**

| క్రమ సంఖ్య | రోజు / Day | అంశం/Topic | వ్యూహం/ Strategy | సామాగ్రి / TLM | అభ్యసన ఫలితం / Learning outcome |
|---|---|---|---|---|---|
| 91 | 91 | లేఖలు | మాదిరి లేఖను నల్లబల్ల పై రాసి, లేఖ రాసేవిధానం, లేఖల్లో రకాలు వివరించడం. | – పాత లేఖలు<br>– లేఖా రచన పుస్తకాలు<br>– వార్తాపత్రికలు | లేఖ రాయడం లోని అంశాలను గుర్తిస్తారు. లేఖ రాయడం నేర్చుకుంటారు. లేఖలోని భాగాలు గుర్తిస్తారు. |
| 92 | 92 | లేఖలు | మాదిరి లేఖను నల్లబల్ల పై రాసి, లేఖ రాసే విధానాన్ని, మెళకువలు పద్దతులు వివరిస్తారు. | – లేఖా రచన పుస్తకాలు<br>– పాత లేఖలు<br>– వార్తాపత్రికలు | లేఖలు – రకాలు – ఏ లేఖ ఎలా రాయాలో అవగహన చేసుకుంటారు. లేఖలోని భాగలు గుర్తిస్తారు. |
| 93 | 93 | ఆహ్వాన పత్రిక | మాదిరి ఆహ్వాన పత్రికను నల్లబల్లపై రాసి, పిల్లల చేత చదివించడం ఆహ్వానపత్రిక రాసే విధానం వివరించడం. | – పాత శుభలేఖలు<br>– ఆహ్వాన పత్రాలు<br>– వార్తాపత్రికలు | ఆహ్వాన పత్రికలను ఎలా తయారు చేయాలో అవగాహన కలుగుతుంది. |
| 94 | 94 | సంభాషణలు | పిల్లల చేత వివిధ అంశాల మీద మాట్లాడించడం, ఆ సంభాషణలు నల్లబల్లపై రాయించి, అభ్యాసం కల్పించడం. | – నాటకాలు<br>– కథల పుస్తకాలు<br>– కథావాచకాలు. | సంభాషించటం లో మెలుకువలు నేర్చుకుంటారు. సంభాషణలు రాయడం. హావభావాలతో మాట్లాడడం అలవాటవుతుంది, |
| 95 | 95 | సంభాషణలు | పిల్లల చేత వివిధ అంశాల మీద మాట్లాడించడం, ఆ సంభాషణలు నల్లబల్లపై రాయించి, అభ్యాసం కల్పించాలి. | – నాటకాలు<br>– కథావాచకాలు. | వివిధ అంశాలపై సంభాషణల రూపం లో మాట్లాడటం. కథా రూపాలను సంభషణలుగా మాట్లాడతారు. |
| 96 | 96 | గేయ కథ – అభ్యాసాలు | కథను గేయం రూపంలో నల్లబల్ల పై రాయడం, పిల్లలచేత లయ బద్దంగా, రాగ యుక్తంగా పాడించడం. | – బాలల గేయాలు<br>– కథావాచకాలు<br>– వార్తాపత్రికలు | గేయాలు లయబద్దంగా పాడతారు. కథావస్తువును అవగాహన చేసుకుంటారు. |

# 3 Rs Remedial Material Day wise Grid

**Subject:** **Class:**

| క్రమ సంఖ్య | రోజు / Day | అంశం/Topic | వ్యూహం/ Strategy | సామాగ్రి / TLM | అభ్యసన ఫలితం / Learning outcome |
|---|---|---|---|---|---|
| 97 | 97 | పద్యం – అభ్యాసాలు | పద్యాన్ని భావాన్ని నల్లబల్ల పై రాసి పద్యాలను లయబద్దంగా చెప్పించడం ద్వారా..... | కథల పుస్తకాలు | పద్యాలను లయబద్ధంగా పాడగల్గుతారు. |
| 98 | 98 | అన్ని అభ్యాసాలపై పునశ్చరణ | కొన్ని సంఘటనలు నల్లబల్ల పై రాసి, వాటి నుండి సరళ పదాల నుండి చిన్న చిన్న వాక్యాలు గుర్తింపజేయడం ద్వారా... | 2,3,4, తరగతుల పాఠ్యపుస్తకాలు వార్తాపత్రికలు | పాఠాలలో సరళపదాల నుండి చిన్న చిన్న వాక్యాలను చదవగలుగుతారు. సొంతంగా రాయగలుగుతారు. |
| 99 | 99 | పునశ్చరణ | | | |
| 100 | 100 | బాహ్యమూల్యాంకనం (4) | | | |

# అక్షరాలను గుర్తించడం - సరళ పదాల కూర్పు

## ప, ల, క

Teacher Sheet: 1 Day:1

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి, పలకరించండి.

- పిల్లల పుస్తకాల సంచిలోగల వస్తువులు పేర్లు చెప్పమనండి. చెప్పిన పేర్లు నల్ల బల్లపై రాయండి.

  ఉదా: పుస్తకాలు, పెన్ను, పెన్సిల్, పలక, బాక్సు.......

- రాసిన పదాలను చదివించండి.

- పదాలలో సరళ అక్షరాలను గుర్తించండి.

ఉదా: పుస్త(కం) , పెన్ను, పెన్సిల్, (ప)(ల)(క) , బాక్సు

- వర్ణమాలలో పై సరళ అక్షరాలను గుర్తించండి.

- ప, ల, క అక్షరాలను నల్లబల్ల పై రాయండి.

- కింది పదాలను నల్లబల్లపై రాయండి.

| | | | |
|---|---|---|---|
| కల | కలకల | పక | పకపక |
| పలక | కలప | లకలక | |

- పై పదాలను పిల్లలతో చదివించండి, రాయించండి.

- పై పదాల నుండి కొన్ని ఉక్తలేఖనం యివ్వండి, సరిచేసుకోమనండి.

# అక్షరాలను గుర్తించడం - సరళ పదాల కూర్పు

## పడవ (డ, వ)

TEACHER SHEET:2 Day: 2

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- ఉపాధ్యాయుడు పిల్లలను గుండ్రంగా కోర్చోబెట్టి, పలకరించండి

- వాహనాల పేర్లు చెప్పమనండి, నల్లబల్లపై రాయండి

ఉదా: కారు, బస్సు, స్కూటరు, లారీ,

ఆటో, పడవ, లాంచీ,

ఓడ , రైలు, విమానం

- సరళ పదాలకు సున్నా చుట్టండి.

ఉదా:- (ప) (డ) (వ) , కారు, బస్సు, లారీ, ఓ (డ) , రైలు

- సున్నా చుట్టిన అక్షరాలను అక్షరమాలలో గుర్తించండి.

- పై అక్షరాలతో వచ్చే పదాలను నల్లబల్లపై రాయండి.

| | | | |
|---|---|---|---|
| వల, | కల, | వడ, | కడ |
| పడవ, | కడవ, | కడప | |

- పదాలను చెప్పించండి

- పై పదాలనుండి కొన్ని ఉక్తలేఖనం ఇవ్వండి. సరిచేసుకోమనండి.

# అక్షరాలను గుర్తించడం - సరళ పదాల కూర్పు

## ఉడత (ఉ, త)

TEACHER SHEET: 3 Day: 3

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- పిల్లలను గుండ్రంగా కోర్చోబెట్టి, మాట్లాడించండి.

- ఉదయం తిన్న ఆహార పదార్ధాలను చెప్పమనండి. నల్లబల్లపై రాయండి.

ఉదా:- అట్టు, పూరీ, గారి, ఉప్మా, చపాతి, ఇడ్లీ, పచ్చడి..

- పదాలను పిల్లలచే చెప్పించండి. సరళాక్షరాలకు ’◎’చుట్టండి.

ఉదా:- (అ)ట్టు, (ఉ)ప్మా, (చ)పాతి

(ఇ)డ్లీ, (ప)చ్చడి

- చుట్టిన అక్షరాలను వర్ణమాలలో గుర్తింపజేయండి.

- ఉ, త, డ, వ, ప, ల, క అక్షరాలను పెద్దగా రాయండి.

- పై అక్షరాలతో ఏర్పడే పదాలను నల్లబల్లపై రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| తడ | ఉడత | తడవ | వడ | వలవల |
| పడవ | ఉలవ | లత | కడవ | |

- మరికొన్ని పదాలను నల్లబల్లపై రాయండి. చదివించండి.

- పై పదాలనుండి కొన్ని పదాలను ఉక్తలేఖనంగా ఇవ్వండి. సరిచేసుకోమనండి.

## అక్షరాలను గుర్తించడం -  సరళ పదాల కూర్పు

## బలపం (బ, ం)

TEACHER SHEET:4 Day: 4

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి. మాట్లాడించండి.

- పిల్లలు ఆడే ఆటలు చెప్పమనండి నల్లబల్లపై రాయండి.

- కబాడీ, క్రికెట్, తాడాట, కోకో, బంతాట, పరుగు, కుంటాట

- పదాలను చదివించండి, సరళాక్షరాలకు సున్నా చుట్టండి.

ఉదా:- (క) బాడీ (బం) తా (ట) (ప) రుగు కుంటా (ట)

- చుట్టిన అక్షరాలను వర్ణమాలలో గుర్తింపచేయండి.

- బ, ం, ఉ, త, ప, ల, క, డ, వ అక్షరాలను పెద్దగా నల్లబల్లపై రాయండి.

పై అక్షరాలతో ఏర్పడే పదాలను నల్లబల్ల పై రాయండి. మరికొన్ని పదాలను చేర్చండి.

| | | | |
|---|---|---|---|
| కంప | ఉండ | బండ | బడబడ |
| కంత | ఉలవ | బంక | బంబం |
| కలం | కలక | బలం | తబల |

- పై పదాలను చెప్పించండి, కొన్ని ఉక్తలేఖనం చెప్పండి. చూసిరాసినా అనుమతించండి. సరిచేసుకోమనండి.

# అక్షరాలను గుర్తించడం – సరళ పదాల కూర్పు

**TEACHER SHEET:5** **Day-5**

---

## అరక (అ,ర)

**ఉపాధ్యాయులకు సూచనలు:**

– పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి, మాట్లాడండి.

– వ్యవసాయంలో ఉపయోగించేపనిముట్ల పేర్లు చెప్పించండి, రాయించండి.

ఉదా:– ఎద్దు, నాగలి, పార, గునపం, పలుగు, ట్రాక్టరు, అరక , ఎద్దులబండి, కొడవలి, గొడ్డలి.

– పదాలను పిల్లలతో చెప్పించండి, సరళ పదాలు నల్లబల్ల పై రాయండి. ◯చుట్టించండి.

ఉదా:– (ఎ)ద్దు, నా(గ)లి, పా(ర) గు(న)(పం), ఎద్దు(ల)(బం)డి, ట్రాక్టరు
కొ(డ)(వ)లి.

– ప, ల, క, ఉ, డ, త, వ, అ, ర, బ, ం అక్షరాలు నల్లబల్లపై రాయండి.

పై అక్షరాలలో ఏర్పడే పదాలను నల్లబల్లపై రాయండి

| | | | | | |
|---|---|---|---|---|---|
| వడ | పలక | అరక | ఉండ | రంపం | కల |
| కలప | అలక | కండ | అంబరం | తల | ఉడత |
| ఉలవ | తడప | కండరం | లత | తడవ | పరక |
| అవతల | | | | | |

– పై పదాలతోపటు మరికొన్ని పదాలను నల్లబల్లపై రాయండి.పిల్లలచే పలికించండి.

– పై పదాలలో కొన్ని ఉక్తలేఖనం యివ్వండి.తప్పులను సరిచేసుకోమనండి.

# అక్షరాలను గుర్తించడం – సరళ పదాల కూర్పు

## జ

**TEACHER SHEET:6** **Day-6**

---

**ఉపాధ్యాయులకు సూచనలు**

– పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి, పలకరించండి

– పువ్వుల పేర్లు, ఉపయోగం గూర్చి మట్లాడించండి, అభినందించండి.

– పిల్లలు చెప్పిన పదాలను నల్లబల్ల పై రాయండి

ఉదా:– గులాబి మల్లెపూవు బంతి చామంతి కలువ

కనకాంబరం దండ జడ పూజ మందారం

- రాసిన పదాలలో సరళాక్షరాలను గుర్తింపజేయండి.

ఉదా:– (బం) తి; (క) లువ; (క) (న) కాం (బ) (రం) ;

(జ) (డ) (దం) పూ ; దా (జ) (మం) (రం)

– సున్నా చుట్టిన అక్షరాలను వర్ణమాలలో గుర్తింపచేయండి

– గుర్తించిన అక్షరాలతో పదాలు చెప్పించి నల్లబల్లపై రాయండి.

ఉదా:

| | | | |
|---|---|---|---|
| జలజ | జడ | అలజడి | పూలదండ |
| జపం | జలజల | జరజర | జగడం |

– పై పదాలతోపాటు మరికొన్ని పదాలను నల్లబల్లపై రాసి చదివించండి

– పై పదాలలో కొన్ని ఉక్తలేఖనం చెప్పండి.తప్పులను సరిచేసుకోమనండి.

# అక్షరాలను గుర్తించడం – సరళ పదాల కూర్పు

## న, స

TEACHER SHEET.7 Day:7

---

ఉపాధ్యాయులకు సూచనలు:

– పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి, పలకరించండి.

– పిల్లలచే పండ్ల పేర్లను చెప్పించండి, నల్లబల్లపై రాయండి.

ఉదా:– ఆపిల్, మామిడి, పనస, అరటిపండు, సపోట,
బత్తాయి, జామపండు, నారింజ, కమలాలు.

– రాసిన పదాలను పిల్లలతో చెప్పించండి.

– రాసిన పదాలలో సరళాక్షరాలను '◯ ' తో గుర్తింపజేయాలి.

ఉదా:– (ప)(న)(స) (స)పోట; (బ)త్తాయి; (క)(మ)లాలు.

– సున్నాచుట్టిన అక్షరాలను అక్షరమాలలో గుర్తించండి.

– కీలక అక్షరాలు ' న, స ' తో గల పదాలను నల్లబల్ల పై రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| నడక, | నడికుడి, | సరసం, | సలసల, | సంపద |
| నడక, | నటన, | సంత, | సంతోషం, | కనకం |

– పై పదాలతోపాటు మరికొన్ని పదాలను నల్లబల్ల పై రాయండి, చదివించండి.

– పై పదాలలో కొన్నింటిని ఉక్తలేఖనం చెప్పండి, సరిచేసుకోమనండి.

## అక్షరాలను గుర్తించడం – సరళ పదాల కూర్పు

### శనగ (శ, గ)

**TEACHER SHEET:8** **Day-8**

---

**ఉపాధ్యాయులకు సూచనలు:–**

**– పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి, మాట్లాడండి.**

**– వారాల పేర్లను చెప్పించండి, నల్లబల్ల పై రాయండి.**

**ఉదా: ఆదివారం సోమవారం మంగళవారం బుధవారం**

**గురువారం శుక్రవారం శనివారం**

**– రాసిన పదాలలో గల 'శ, గ' తో గల పదాలు గుర్తింపచేయండి.**

**శుక్రవారం, శనివారం**

**మంగళవారం గురువారం**

**–కింది పదాలను నల్లబల్లపై రాయండి, చదివి** వినిపించండి, **చదివించండి.**

| | | | | |
|---|---|---|---|---|
| శనగ | శని | శపథం | శరము | శరీరము |
| గళము | గంట | గంప | గలగల | గణపవరం |

**– పై పదాలతోపాటు మరికొన్ని పదాలను నల్ల బల్లపై రాయండి.**

**– పై పదాలలో కొన్నింటిని ఉక్తలేఖనం ఇవ్వండి.సరిచేసుకోమనండి.**

# అక్షరాలను గుర్తించడం – సరళ పదాల కూర్పు

## ఈక (ఈ, ఎ, ఏ, ఐ)

**TEACHER SHEET :9** **Day - 9**

---

**ఉపాధ్యాయులకు సూచనలు:**

**– పిల్లల్ని గుండ్రంగా కూర్చోబెట్టండి, మాట్లాడించండి.**

**– జంతువుల గూర్చి మాట్లాడమనండి, అభినందించండి**

**– ఈ క్రింది సన్నివేశాన్ని నల్లబల్లపై రాయండి.**

> ఈశ్వర్, ఐజక్ సర్కస్ కు వెళ్ళారు. సర్కస్ లో జంతువులను చూశారు. ఏనుగు, పులి, సింహం, ఎలుకలు, సర్కస్ చేయడం చూశారు. సర్కస్ లో నెమలి ఈకలతో నాట్యం చేయండం చూశారు.

**– పై సన్నివేశంలోని కీలక పదాలను నల్లబల్లపై రాయండి. చదివి వినిపించండి, చదివించండి.**

**ఉదా:– ఈశ్వర్, ఐజక్, ఏనుగు, ఎలుక**

**– కీలక అక్షరాలకు వర్ణమాలలో గుర్తింపచేయండి**

**– కీలక అక్షరాలతోపాటు నేర్చిన అక్షరాలను కలిపి పదాలు చెప్పించండి. నల్లబల్లపై రాయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఈల | ఎంత | ఏతం | ఐస్ | ఈక | ఎండ |
| ఏమది | ఐతవరం | ఈగ | ఎచట | ఏమిటి | ఐజ |

**– మరికొన్ని పదాలను నల్లబల్లపై రాసి చదివించండి**

**– పదాలలో కొన్నిటిని ఉక్తలేఖనం చెప్పండి. సరిచేసుకోమనండి.**

# అక్షరాలను గుర్తించడం – సరళ పదాల కూర్పు

## దండ (ద)

**TEACHER SHEET - 10** **Day - 10**

---

**ఉపాధ్యాయులకు సూచనలు:**

**– పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి, మట్లాడించండి.**

**– పిల్లలకు తెలిసిన పువ్వుల పేర్లు చెప్పించండి, పువ్వులతో ఏమేమి చేస్తారో చెప్పించండి, అభినందించండి.**

**– పిల్లలు చెప్పిన పదాలను చిన్న చిన్న వాక్యాలను నల్లబల్ల పై రాయండి, పలికించండి.**

**ఉదా:–**

| | | | | |
|---|---|---|---|---|
| గులాబి | మల్లి | చామంతి | తామర | కలువ |
| మందారం | దండ | జడ | పూలదండలు | మెడలోవేస్తాం |
| జడలో | దండకడతాము | | దేవునికిపూలు | మెడలోదండవేస్తాం |

**– రాసిన పదాలు/ వాక్యాలలో సరళ అక్షరాలు గుర్తింపజేయండి.పలికించండి.**

**ఉదా:– తా** (మ)(ర) ; (క) (వ)ు (దం)(డ) (జ)(డ)

**– గుర్తించిన అక్షరాలను వర్ణమాలలో గుర్తింపజేయండి.**

**– కీలక అక్షరం ' ద' తో పాటు, చేర్చిన అక్షరాలను నల్లబల్ల పై రాయండి.**

**ఉదా:– ద, క, ప, ల, డ, వ, ఉ, త, బ, అ, ర, జ, న, స, శ, గ, ఈ, ం**

**ఉదా:–**

| | | | | | |
|---|---|---|---|---|---|
| దడ | వడ | తల | తబల | శనగ | దవడ |
| దండ | దండగ | దశ | గద | దడదడ | |

**– పై పదములతోపటు మరికొన్ని పదాలు రాసి, చదవండి, పలికించండి.**

**– పై పదాలలో కొన్ని ఉక్తలేఖనం యివ్వండి.సరిచేసుకోమనండి.**

## అక్షరాలను గుర్తించడం – సరళ పదాల కూర్పు

## గంట

**TEACHER SHEET: 11** **Day: 11**

---

**ఉపాధ్యాయులకు సూచనలు**

– పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి

– వారిని పలకరించండి, మాట్లాడించండి.

– పిల్లలకు తెలిసిన వస్తువుల పేర్లు చెప్పించండి.నల్లబల్లపై రాయండి.

ఉదా: పుస్తకం, బలపం, పలక, గంట, వల, సంచి,కత్తి ,కలము

– పదాలలోని సరళాక్షరాలకు ‘ ◯ ’ చుట్టండి.

ఉదా:– పుస్త(కం) , (బ)(ల)(పం) ; (ప)(ల)(క); (గం)(ట)

–‘ ◯ ‘ చుట్టిన అక్షరాలను వర్ణమాలలో గుర్తించండి.

– కింది పదాలను నల్లబల్లపై రాయండి.చదివి వినిపించండి.చదివించండి.

| | | | | |
|---|---|---|---|---|
| వడ, | అమల, | కమల, | పలక, | నటన, |
| అలసట | తడక | మడక పడక | టపటప | టకటక |

– పై పదాలలో కొన్ని పదాలను ఉక్తలేఖనం చెప్పండి.

– రాసిన తరువాత సరిచేసుకోమనండి.

## అక్షరాలను గుర్తించడం – సరళ పదాల కూర్పు

## ఆ, ట

**TEACHER SHEET:12** **Day-12**

---

**ఉపాధ్యాయులకు సూచనలు**

– పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి.

– వారిని పలకరించండి. మట్లాడించండి

– పిల్లలకు ఇష్టమైన పనులు గురించి మాట్లాడించండి.

– పిల్లలు చెప్పే పదాలను నల్లబల్లపై రాయండి

ఉదా: ఆటలు, ఆడడం, ఈదడం, పాటలు పాడడం, బొమ్మలు గీయడం

– పదాలలోని సరళాక్షరాలను '◯' చుట్టండి.

ఉదా: (ఆ)(ట)లు, (ఆ)(డ)(డం) (ఈ)(ద)(డం) పా(ట)లు, గీ(య)(డం)

– ◯ చుట్టిన అక్షరాలను వర్ణమాలలో గుర్తింపచేయండి.

– కింది పదాలను నల్లబల్లపై రాయండి.చెప్పించండి, చదివించండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆనందం | ఆడడం | ఆపడం | ఆగడం | ఆపద | ఆలమంద |
| ఆమడ | ఒకటవ | ఇచట | శకటం | ఈదటం | |

– పై పదాలలో కొన్నింటిని ఉక్తలేఖనం చెప్పండి, సరిచేసుకోమనండి.

– రాసిన తరువాత సరిచేసుకోమనండి.

# అక్షరాలను గుర్తించడం – సరళపదాల కూర్పు

## మంచం (మ, చ, ఒ, ఓ )

TEACHER SHEET:13 Day-13

---

**ఉపాధ్యాయులకు సూచనలు:**

– పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి

– వారిని పలకరించండి, మాట్లాడించండి.

– పిల్లలకు తెలిసిన వస్తువులపేర్లు అలాగే 'ఒ', 'ఓ' లతో వచ్చేపదాలు చెప్పించండి. నల్లబల్లపై రాయండి.

ఉదా:– కడవ, కంచం, మంచం, ఒంటె, ఓడ, తలగడ, ఫ్యాను, చరఖ, కలము, పుస్తకం

– పదాలలోని సరళ అక్షరాలను గుర్తించి చుట్టండి.

ఉదా: (కం)(చం), (మం)(చం) (క)(డ)(వ) (ఒం)టె, (ఓ)(డ)

– '◯' చుట్టిన అక్షరాలను వర్ణమాలలో గుర్తించండి.

– కింది పదాలను నల్లబల్లపై రాయండి. చదవండి. పిల్లలతో చదివించండి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| మడక, | మంచం, | మరక, | చవక, | చవట, | చలం, | ఒక, |
| ఒర, | ఒకటవ, | ఓరగా, | ఓడు, | ఓడ, | | |

– పై పదాలలో కొన్ని పదాలను ఉక్తలేఖనంగా చెప్పండి.

– రాసిన తరువాత సరిచేసుకోమనండి.

## అక్షరాలను గుర్తించడం – సరళ పదాల కూర్పు

## ఊయల (ఊ, య, ల, ఔ)

**TEACHER SHEET: 14** **Day:14**

---

**ఉపాధ్యాయులకు** సూచనలు:

**– పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి.**

**–** వారిని **పలకరించండి. మట్లాడించండి**

**– పిల్లలకు తెలిసిన గేయాన్ని పాడించండి. అభినందించండి.**

**– కింది గేయాన్ని నల్లబల్లపై రాయండి. పాడండి. పిల్లలతో పాడించండి.**

| |
|---|
| ఉడత ఊయల ఊగింది |
| పండిన కాయలు కోసింది |
| ఔటు పేలగ వణికింది |
| ఊయల దూకి పోయింది |

**– పై గేయంలో** సరళాక్షర **పదాల**ను **గుర్తింపజేసి చెప్పించండి. నల్లబల్లపై రాయండి.**

**ఉదా: ఉడత, ఊయల, ఊగింది, కాయలు, ఔటు, పేలగ**

**– పై పదాలలో సరళాక్షరాలకు ‘ ◯ ‘ చుట్టండి.**

**ఉదా: (ఉ)(డ)(త); (ఊ)(య)(ల); (ఊ)గింది ;**

**కా(య)లు (ఔ)టు; పే(ల)(గ)**

**–◯ చుట్టిన అక్షరాలను వర్ణమాలలో గుర్తింప చేయండి.**

– కింది పదాలను నల్లబల్లపై రాయండి. చదవండి, పిల్లలతో చదివించండి.

| | | | | |
|---|---|---|---|---|
| ఉడత | ఊయల | ఊగడం | ఊపడం | లత |
| యమ | మయం | లయ | లయం | పయనం |
| ఔరా | ఔషధం | | | |

– పై పదాలలో కొన్ని పదాలను ఉక్తలేఖనంగా రాయించండి.

– రాసిన తరువాత సరిచేసుకోమనండి.

# వర్ణమాల – సరళ పదాలు – అభ్యాసాలు

TEACHER SHEET:16 Day:16

---

ఉపాధ్యాయులకు సూచనలు:

– పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి.

– వారిని పలకరించి మాట్లాడించండి.

– ఏవైన కొన్ని పేర్లు చెప్పించండి. నల్లబల్ల పై రాయండి.

ఉదా: లత, కవిత, అనిత, రవి, పవన్, గంగ, శంకర, తేజ, ఉష, కమల, యమున, భవాని......

– పై పదాలలోని సరళ అక్షరాలకు సున్నా చుట్టండి.

ఉదా: (ల)(త) ; (క)వి(త) ; (అ)ని(త) ; (ర) వి ;(ప)(వ) న్

(గ)(గ) ; (శం)(క)(ర) (తే) జ

– సున్నా చుట్టిన అక్షరాలను వర్ణమాలలో గుర్తింపచేయండి.

– కింది పదాలను నల్లబల్లపై రాయండి. చదవండి. పిల్లలతో చదివించండి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| అరక, | ఆట, | ఇట, | ఈగ, | ఎడమ, | ఏతం, | ఉడత, |
| ఊయల, | పడక , | తలగడ, | శనగ, | మంచం, | | |
| ఒక, | ఓడ, | దయ, | బలపం, | భవనం, | గంగ. | |

– పై పదాలలో ఏవైనా పది పదాలను ఉక్తలేఖనంగా చెప్పండి.

– రాసిన తరువాత సరిచేసుకోమనండి.

# కథావాచకాలు – సరళ పదాలు – అభ్యాసాలు

TEACHER SHEET:17 Day:17

---

ఉపాధ్యాయులకు సూచనలు:

– పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి. పలకరించండి.

– పిల్లలకు తెలిసిన కథను చెప్పించండి. వారిని అభినందించండి.

– కింది సన్నివేశాన్ని నల్లబల్లపై రాసి, చదివి వినిపించండి. పిల్లలతో మాట్లాడించండి.

| |
|---|
| ఒక రోజు రమణ, అమల, వనజ, కడప కు వెళ్ళారు. కడపలో సరళ ఇంటికి వెళ్ళారు. అక్కడ పనస పండు తిన్నారు. ఊయల ఊగారు. ఆకుతో పడవ చేశారు. ఆనందంగా నీటిలో వదిలారు. |

– పై పేరాలో సరళాక్షర పదాలు గుర్తింపచేసి, చెప్పించండి. నల్లబల్లపై రాయండి.

ఉదా: 1. (ఒక) రోజు

2. (అమల) (రమణ) (వనజ) (కడప) కు వెళ్ళారు.

– పై పేరాలోని సరళాక్షర పదాలను పట్టికలో రాయండి. మరికొన్ని పదాలు చేర్చి రాయండి. చదివి వినిపించండి. చదివించండి.

| |
|---|
| ఒక, రమణ, అమల, వనజ, పనస, ఊయల, పడవ, ఆనందం, ఓర, ఆమడ, మరక, కలప, ఉడత, వరస, దవడ |

– పై పదాలలో పది పదాలు ఉక్తలేఖనంగా చెప్పండి.

– పిల్లలు రాసిన తరువాత సరిచేసుకోమనండి.

# సరళ అక్షరాలను గుర్తించడం – సరళ పదాల కూర్పు

TEACHER SHEET:18 Day:18

---

ఉపాధ్యాయులకు సూచనలు:

– పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి. వారిని పలకరించండి.

– పిల్లలకు తెలిసిన గేయాన్ని పాడించండి. మాట్లాడించండి.

– కింది గేయాన్ని నల్లబల్లపై రాయండి. పాడండి. పిల్లలతో పాడించండి.

| |
|---|
| కమల వనజ సంతకు పెళ్ళారు. |
| అరక పలక పనస తెచ్చారు. |
| అరకను రమణకు ఇచ్చారు. |
| పలకను అమలకు ఇచ్చారు. |
| పనస పండును అందరు తిన్నారు |
| ఆనందంగా గంతులు వేశారు. |

– పై గేయంలో పదాలను గుర్తించి చెప్పండి. నల్లబల్లపై రాయండి. అందులోని సరళాక్షరాలకు ' సున్నా' చుట్టండి.

ఉదా: క మ ల వ న జ స త కు అ ర క

ప ల క ప న స అ మ ల

– 'సున్నా' చుట్టిన అక్షరాలను వర్ణమాలలో గుర్తింపచేయండి.

– కింది పదాలు నల్లబల్లపై రాయండి. చదవండి. పిల్లలతో చదివించండి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| కమల | వనజ | సంత | అరక | పలక | పనస | రమణ |
| అమల | ఈదర | జలజ | ఎడమ | కడవ | ఏడవ | ఆమడ |
| ఉలవ | | | | | | |

– పై పదాలలో పది పదాలను ఉక్తలేఖనంగా చెప్పండి.

– రాసిన తరువాత సరిచేసుకోమనండి.

# సరళ అక్షరాలను గుర్తించడం – సరళ పదాల కూర్పు

TEACHER SHEET:19 Day:19

---

ఉపాధ్యాయులకు సూచనలు:

– పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి. వారిని పలకరించండి.

– వార్తా పత్రికలలో వచ్చే వార్తలు గురించి మాట్లాడించండి.

– కింది వార్తను నల్లబల్లపై రాయండి. చదివి వినిపించండి. పిల్లలతో మాట్లాడించండి.

| |
|---|
| జనవరి **26**: అనంతపురం: |
| అమరవరం గ్రామంలోని బడిలో వనసంబరం జరిగింది. ఈ సంబరంలో లత, కమల, జయ లు పాల్గొన్నారు. పనస, వేప, జనప, రేగు మొక్కలు నాటారు. అనంతరం జరిగిన సభలో మంత్రిగారు మాట్లాడుతూ, చెట్లు కాయలు, కలప, ఔషధం, నీడనిస్తాయని తెలిపారు. చెట్లను విరివిగా పెంచాలని పిలుపునిచ్చారు. |

– పై అంశంలోని సరళ పదాలను గుర్తింపజేసి చెప్పించండి. నల్లబల్లపై రాయండి.

ఉదా: అమరవరం, వనసంబరం, సంబరం, లత, కమల .........

– నల్లబల్లపై రాసిన పదాలను చదవండి. పిల్లలతో చదివించండి.మరికొన్ని పదాలు చేర్చి రాయండి. చదవండి, చదివించండి.

| |
|---|
| అమరవరం, వనసంబరం, సంబరం, లత, కమల, జయ, పనస, జనప, కలప, ఔషధం, వలన, గలగల, జలజల, జరజర, టకటక |

– పై పదాలలో ఏవైన పది పదాలు ఉక్తలేఖనంగా చెప్పండి.
– రాసిన తరువాత సరిచేసుకోమనండి.

# గుణింతాక్షరాల గుర్తింపు – పదవి నిర్మాణం
## ( ా )

TEACHER SHEET: 20 Day: 20

---

ఉపాధ్యాయులకు సూచనలు:

– పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి.

– వారిని పలకరించండి. మాట్లాడించండి.

– కథలు వచ్చిన పిల్లలతో చేత చిన్న  చిన్న కథలు చెప్పించండి. అభినందించండి.

– కింది సన్నివేశాన్ని నల్లబల్లపై రాయండి. చదివి వినిపించండి. మాట్లాడించండి.

> ఒక ఊరిలో సరిత అనే పాప ఉంది. ఒకరోజు సరిత తాతతో కలసి జాతరకు పోయింది. జాతరలో తామరపూలు తీసుకుంది. పాప పూల వాసన చూసింది. అంతే పాప మాయమయిపోయింది. తాత పాపకోసం వెతికాడు. పాప జాడ కనబడలేదు. పాపం పాప ఏమైఉంటుంది. పాప తిరిగి రావడానికి తాత ఏం చేశాడు.

– పై సన్నివేశం లోని ’ ా’ ఉన్న పదాలను గుర్తింపచేయండి

ఉదా: ఒక ఊరిలో సరిత అనే పాప ఉంది.

– ’ ా’ ఉన్న పదాలు అన్నీ నల్లబల్లపై రాయండి. మరికొన్ని పదాలను చేర్చి చదివి, వినిపించండి. అందరితో చెప్పించండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| తాత | పాప | జాతర | తామర | వాన | మాయ |
| పాపం | దాత | పాక | జామ | వాసన | వాత |
| మామ | పాతర | | | | |

– పై పదాల నుండి ఉక్తలేఖనం చెప్పండి (చూసి రాసినా అనుమతించండి) సరిచేసుకోమనండి.

# గుణింతాక్షర పదాల గుర్తింపు – పద నిర్మాణం
## 'ి'

**TEACHER SHEET: 21** **Day: 21**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి,
- వారిని పలకరించండి. మాట్లాడించండి
- పిల్లల్లో బాగా గేయాలు పాడే వారెవరో తెలుసుకోండి. ఒక గేయం పాడించి అభినందించండి.
- కింది గేయాన్ని నల్లబల్లపై రాయండి. పాడి వినిపించి అందరితో పాడించండి.

| |
|---|
| ఒకటి ఒకటి రెండు – వేళకు బడికి రండు<br>రెండు ఒకటి మూడు – ఒకరికి ఒకరు తోడు<br>మూడు ఒకటి నాలుగు – కలసి మెలసి చదువు<br>నాలుగు ఒకటి ఐదు – ఆడి పాడి గెలువు. |

- పై గేయంలోని ' ి' పదాలను గుర్తింపజేయండి.

ఉదా: ఒకటి, కలసి, బడి .......

- గేయంలో 'ి' ఉన్న పదాలను నల్లబల్లపై రాయండి. మరికొన్ని పదాలను చేర్చి చదివి వినిపించి అందరితో చెప్పించండి.

| | | | | |
|---|---|---|---|---|
| ఒకటి | బడి | ఒకరికి | కలసి | మెలసి |
| మిడత | పిడి | పండింది | కాచింది | విని |
| పది | గిలక | గిరిజ | విమానం | శిల |

- పై పదాల నుండి ఉక్తలేఖనం చెప్పండి (చూసి రాసినా అనుమతించండి). సరిచేసుకోమనండి.

# గుణింతాక్షరాల గుర్తింపు – పదనిర్మాణం

'ీ'

**TEACHER SHEET: 22** **Day: 22**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

– పిల్లలను గుండ్రంగా కూర్చోపెట్టండి.

– వారిని పలకరించండి. మాట్లాడించండి.

– పిల్లల్లో బాగా గేయాలు పాడేవారెవరో తెలుసుకోండి. గేయం పాడించండి. అభినందించండి.

– కింది గేయాన్ని నల్ల బల్ల పై రాయండి. పాడి వినిపించి అందరితో పాడించండి.

| |
|---|
| అదిగో అదిగో ఒక ఈగ |
| ఆ ఈగ పెంచింది బీరతీగ |
| తీగకు కాసింది బీరకాయ |
| సీసాలోని నూనె దీపంలో పోసి |
| గీతల బీరకు కాపలా కాసి, |
| పీట మీదే నిదురపోయింది ఈగ. |

– పై గేయంలోని 'ీ' ఉన్న పదాలను గుర్తింపజేయండి.

ఉదా:– ఆ ఈగ పెంచింది ఒక (బీర) (తీగ)

– గేయంలోని 'ీ' ఉన్న పదాలను నల్లబల్ల పై రాయండి. మరికొన్ని పదాలను చేర్చి చదివి వినిపించి అందరితో చెప్పించండి.

| | | | | |
|---|---|---|---|---|
| తీగ | చీర | సీసా | దీపం | పీట |
| మీట | లారీ | మీగడ | రీతి | దీపిక |

– పై పదాలనుండి ఉక్తలేఖనం చెప్పండి. (చూసిరాసినా అనుమతించండి). సరిచేసుకోమనండి.

# గుణింతాక్షరాల గుర్తింపు – పదనిర్మాణం

## ‘ ు’

**TEACHER SHEET: 23** **Day: 23**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- – పిల్లలను గుండ్రంగా కూర్చోపెట్టండి.
- – వారిని పలకరించండి. మాట్లాడించండి.
- – పిల్లల్లో బాగా గేయాలు పాడేవారెవరో తెలుసుకోండి. గేయం పాడించండి. అభినందించండి.
- – కింది గేయాన్ని నల్ల బల్ల పై రాయండి. పాడి వినిపించండి. పిల్లలతో పాడించండి.

ఆడుదాం – పాడుదాం

అల్లరి ఎంతో చేద్దాం

గెంతుదాం – దూకుదాం

గమ్మత్తెంతో చూద్దాం

కుంటుదాం – కులుకుదాం

ఉరుకులు, పరుగులు తీద్దాం.

– పై గేయంలోని ‘ ు’ ఉన్న పదాలను గుర్తించండి.

ఉదా: (ఆడు)దాం– (పాడు) దాం.

– గుర్తించిన పదాలతోపాటు మరికొన్ని ’ ు’ గుణింత పదాలను చేర్చి చదివి వినిపించండి. చెప్పించండి.

| | | | | |
|---|---|---|---|---|
| ఉడుము | కాయలు | గుడి | ముడుపు | సులువు |
| కుడుము | ఏనుగు | చురక | యుగం | దూకు |
| ఎలుక | పరుగు | తులం | శునకం | ఆడు |

– పై పదాల నుండి ఉక్తలేఖనం చెప్పండి. (చూసిరాసినా అనుమతించండి). సరిచేసుకోమనండి.

# గుణింతాక్షరాల గుర్తింపు – పదనిర్మాణం

## ‘ ూ’

**TEACHER SHEET: 24** **Day: 24**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- పిల్లలను గుండ్రంగా కూర్చోపెట్టండి.
- వారిని పలకరించండి. మాట్లాడించండి.
- పిల్లల్లో బాగా గేయాలు పాడేవారెవరో తెలుసుకోండి. గేయం పాడించండి. అభినందించండి.
- కింది గేయాన్ని నల్ల బల్ల పై రాయండి.

| |
|---|
| అందాల మాసూరి |
| సూదితో వచ్చాడు |
| పూలనే తెచ్చాడు |
| దూడ మెడలో వేశాడు |
| రూపాయి ఇచ్చాడు |
| తూనీగ పట్టాడు |

- పై గేయంలోని వాక్యాలలో ’ ూ ’ గుణింత పదాలను గుర్తింప చేయండి.

ఉదా: అందాల మాసూరి

- గుర్తించిన పదాలతో పాటు మరికొన్ని పదాలను నల్లబల్ల పై రాయండి. చదివి వినిపించండి. పలికించండి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| సూది | కూర | జూలు | నూకలు | రూపాయి | దూడ | శూలం |
| గూడు | దూలం | మూడు | పూజ | తూనీగ | కూడిక | సూకరం |

- పై పదాలను ఉక్తలేఖనం చెప్పండి (చూసిరాసినా అనుమతించండి). సరిచేసుకోమనండి.

# గుణింతాక్షరాల గుర్తింపు – పదనిర్మాణం

## 'ె'

**TEACHER SHEET: 26** **Day: 26**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- పిల్లలను గుండ్రంగా కూర్చోపెట్టండి.
- వారిని పలకరించండి. మాట్లాడించండి.
- పిల్లలను సెలవులలో వారు వెళ్ళే ఊళ్ళ గురించి / అక్కడి ఏమి చేస్తారు? అనే విషయాల గురించి మాట్లాడించండి.
- క్రింది సన్నివేశం నల్లబల్లపై రాయండి.. చదివి, వినిపించండి.

| |
|---|
| వేసవి సెలవులకు నేను మా మామ గారి ఊరు రావెల వెళ్ళాను. అక్కడ పిల్లలతో పరుగుపందెం పెట్టుకున్నాము. ఆటలో నేను గెలిచాను. నెమలిపింఛం నాకు బహుమతి గా ఇచ్చారు. ఆ రోజు పౌర్ణమి. తెల్లని వెన్నెలవెలుగు మాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చాయి. |

- పై వాక్యాలలోని 'ె' పదాలను గుర్తింపచేయండి.

ఉదా: వేసవి సెలవు లకు నేను మా మామగారి ఊరు.

- సన్నివేశంలో 'ె' పదాలతో పాటు, మరికొన్ని పదాలను చేర్చి చదివి వినిపించండి. అందరితో చెప్పించండి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| వెల | సెలవు | పందెం | గెలిచి | తెలుగు | గెల | కెరటం |
| టెంకాయ | తెగువ | తెగులు | సెల | వెలుగు | నీరెండ | |

- పై పదాల నుండి ఉక్తలేఖనం చెప్పండి. (చూసి రాసినా అనుమతించండి సరిచేసుకోమనండి).

# గుణింతాక్షరాల గుర్తింపు – పదనిర్మాణం
## ‘ ే ’

**TEACHER SHEET: 27** **Day: 27**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- పిల్లలను గుండ్రంగా కూర్చోపెట్టండి.
- వారిని పలకరించండి. మాట్లాడించండి.
- పిల్లలతో వారికి వచ్చిన చిన్న చిన్న కథలు చెప్పించండి.
- కింది సన్నివేశాన్ని నల్లబల్లపై రాయండి. చదివి వినిపించండి.

| |
|---|
| కవి వేమన కు బంగారం చేసే శక్తి ఉందని అందరూ అనుకునే వారు. ఇది విని ఒక పేరయ్య వేమన దగ్గరకు వచ్చాడు. తనకు బంగారం తయారు చేసే విద్య నేర్పమని వేడుకున్నాడు. " నీవేం చేస్తావు" ? అని అడిగాడు వేమన. నేను కుండలు చేస్తాను అని చెప్పాడు పేరయ్య. |

– పై వాక్యాలలో ఉన్న ‘ ే ’ పదాలను గుర్తించమనండి.

ఉదా: కవి (వేమన) కు (బంగారం) చేసే శక్తి ఉంది.

– గుర్తించిన పదాలతో పాటు మరికొన్ని ‘ ే ’ పదాలను చేర్చండి. చదివి వినిపించండి. పిల్లలతో పలికించండి.

| | | | | |
|---|---|---|---|---|
| కేక | టేకు | నేల | వేదం | |
| గేదె | డేరా | పేరు | శేకూరు | |
| తేలు | తేట | బేరం | సేలం | |
| వేప | దేవత | రేకు | వేమన | వేప |

– పై పదాల నుండి ఉక్తలేఖనం చెప్పండి. (చూసి రాసినా అనుమతించండి) సరిచేసుకోమనండి.

# గుణింతాక్షరాల గుర్తింపు – పదనిర్మాణం

‘ ై ’

**TEACHER SHEET: 28** **Day: 28**

---

ఉపాధ్యాయులకు చూచనలు:

- పిల్లలను గుండ్రంగా కూర్చోపెట్టండి.
- వారిని పలకరించండి. మాట్లాడించండి.
- పిల్లల్లో గేయాలు పాడే వారెవరో తెలుసుకోండి. ఒక గేయం పాడించి అభినందించండి.
- కింది అంశాన్ని నల్లబల్ల పై రాయండి.

| |
|---|
| సైదులు సైకిలు టైరు కొనడానికి వాళ్ళ నాన్నను ఇరపై రూపాయలు అడిగాడు. ఇంతలో మైకులో పాటలు వింటూ టైరు సంగతే మరిచాడు. |

– పై వాక్యాలలోని ‘ ై ‘ పదాలను గుర్తించమనండి.

ఉదా: (సైదులు), (సైకిలు) (టైరు) కొనడానికి

– గుర్తించిన పదాలతో పాటు మరికొన్ని ‘ ై ’ పదాలను చేర్చండి. చదివి వినిపించండి. పిల్లలతో పలికించండి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| సైదులు | మైకు | తైలం | మైలు | శైలజ | సైకిలు | చైను |
| దైవం | రైలు | సైతం | టైరు | జైలు | సైరుతి | పైనం |
| హైమ | ఇరపై | డైరీ | | | | |

– పై పదాలనుండి కొన్నింటిని పిల్లలకు ఉక్తలేఖనం చెప్పండి. సరిచేసుకోమనండి.

# గుణింతాక్షరాల గుర్తింపు – పదనిర్మాణం

‘ ొ’

**TEACHER SHEET: 29** **Day: 29**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

– పిల్లలందరినీ గుండ్రంగా కూర్చోబెట్టండి.

– వారిని పలకరించండి.

– పిల్లలకు తెలిసిన గేయాన్ని పాడించండి. అభినందించండి.

– కింది గేయాన్ని నల్లబల్ల పై రాయండి. పాడి వినిపించండి. అందరితో పాడించండి.

– మ, య లకు ‘ ొ’ గల తేడాను గుర్తింప చేయండి

ఉదా: మొక్క, యొక్క, మొసలి, మొసగాడు, మొగలి, మొర

| |
|---|
| కొంగ ఒకటి వచ్చింది – కొమ్మ మీద వాలింది |
| కొంత సేపు చూసింది – కొలను కొరకు వెదికింది |
| కొలను ఒకటి కనబడింది – కొంగ కొలను చేరింది |
| చేపలను చూసింది – కొంగనోరు ఊరింది |
| కొమరయ్యను చూసింది – కొంగ ఎగిరిపోయింది. |

– గేయంలోని ‘ ొ ’ ఉన్న పదాలను గుర్తించండి. నల్లబల్ల పై రాయండి. మరిన్ని పదాలను రాయండి. చదివి వినిపించండి.

ఉదా: కొంగ, కొలను, కొరకు

– పదాలను పిల్లలతో పలికించండి.

| | | | | |
|---|---|---|---|---|
| కొంగ | కొడుకు | కొంత | సొర | గొడుగు |
| చొరవ | నొసలు | పొంగలి | తొడుగు | సొంపు |
| కొన | రొద | మొర | పొర | బొంత |

– పై పదాల నుండి ఉక్తలేఖనం చెప్పండి. తప్పులు సరిచేసుకోమనండి.

# గుణింతాక్షరాల గుర్తింపు – పద నిర్మాణం
# కోయిల పాట ( ో )

**TEACHER SHEET:31** **Day: 31**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- పిల్లలందరినీ గుండ్రంగా కూర్చోబెట్టండి.
- వారిని పలకరించండి. మాట్లాడించండి.
- పిల్లలకు తెలిసిన గేయాన్ని పాడించండి. అభినందించండి.
- కింది గేయాన్ని నల్ల బల్ల పై రాయండి. పాడి వినిపించండి.

| | |
|---|---|
| కోతి బావకు పెళ్ళంట | – కొండా కోనా విడిదంట |
| కోయిల పాటలు పాడింది | – నెమలి నాట్యం చేసింది |
| కోడి, కొంగ వచ్చాయి | – వంటలు బాగా చేశాయి |
| కోతులు పెళ్ళి చేశాయి | – కడుపు నిండా తిన్నాయి |

- పై గేయంలోని ’ ో’ ఉన్న పదాలను గుర్తింపచేయండి. నల్ల బల్ల పై రాయండి. మరిన్ని కొత్త పదాలను రాయండి.

  ఉదా: కోయిల, కోన, కోడి

- పదాలను పలికించండి
- కింది పదాలను నల్ల బల్ల పై రాయండి. పిల్లలచే పలికించండి.

| | | | |
|---|---|---|---|
| కోయిల | సపోట | రోకలి | కోట |
| చోటు | బోరుబావి | హోరుగాలి | తోట |
| జోరువాన | కోలాటం | రోలు | కోడి |

- పై పదాలను ఉక్తలేఖనం చెప్పండి. తప్పులను సరిచేసుకోమనండి.

# గుణింతాక్షరాల గుర్తింపు – పద నిర్మాణం
## గౌరి – గౌను

**TEACHER SHEET:32** **Day: 32**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- పిల్లలందరినీ గుండ్రంగా కూర్చోబెట్టండి.
- వారిని పలకరించండి. మాట్లాడించండి.
- పిల్లలకు తెలిసిన గేయాన్ని పాడించండి. అభినందించండి.
- కింది గేయాన్ని నల్ల బల్ల పై రాయండి. పాడి వినిపించండి. పిల్లలందరితో పాడించండి.

| |
|---|
| గౌరి ఎర్రని గౌను వేసింది<br>తెల్లగ పౌడరు రాసింది<br>చకచక సైకిలు తీసింది<br>టకటక టౌనుకు వెళ్ళింది<br>లడ్డూ, మిఠాయి కొన్నది<br>చక చక ఇంటికి వచ్చింది |

– పై గేయంలో ' ౌ ' ఉన్న పదాలను గుర్తింపజేయండి.

ఉదా:– గౌరి, గౌను, పౌడరు, టౌను

– గుర్తించిన పదాలను నల్లబల్ల పై రాయండి. మరికొన్ని కొత్త పదాలను రాయండి. చదివి వినిపించండి. పిల్లలతో పలికించండి.

| | | | |
|---|---|---|---|
| నౌక | కౌముది | దౌడు | చౌక |
| గౌరి | పౌడరు | నౌకరు | గౌను |

– పై పదాలను ఉక్తలేఖనం చెప్పండి. తప్పులు సరిచేసుకోమనండి.

# గుణింత పదాలు – అభ్యాసాలు

**TEACHER SHEET:33** **Day: 33**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- పిల్లలందరినీ గుండ్రంగా కూర్చోబెట్టండి.
- వారిని పలకరించండి. మాట్లాడించండి.
- పిల్లలకు తెలిసిన గేయాన్ని పాడించండి. అభినందించండి.
- కింది గేయాన్ని నల్ల బల్ల పై రాయండి. పాడి వినిపించండి. పిల్లలందరితో పాడించండి.

రంగురంగుల పూలతోట
అందాలొలికే పూలతోట
కిలకిల పాటల కోయిలలు
గలగలమాటల మైనాలు
కళకళలాడెను పూదోట
రంగురంగుల పూదోట

- పై గేయంలోని గుణింతాక్షర పదాలను గుర్తించండి. చదవండి. పలికించండి. మరిన్ని గుణింతాక్షర పదాలను నల్లబల్ల పై రాయండి. అందరితో చెప్పించండి.

  ఉదా: పూలతోట, మైనా, కోయిల

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| కిలకిల | పాటలు | బంతిపూలు | తోట | సెలయేరు | గోపిక | పూదోట |
| లోకం | నేడు | రోజు | ఆకాశం | వాసన | | |

- పై పదాలనుండి ఉక్తలేఖనం చెప్పండి. తప్పులను సరిచేసుకోమనండి.

# గుణింత పదాలు – అభ్యాసాలు

**TEACHER SHEET:34** **Day: 34**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

– పిల్లలందరినీ గుండ్రంగా కూర్చోబెట్టండి.

– వారిని పలకరించండి. మాట్లాడించండి.

– పిల్లలకు తెలిసిన గేయాన్ని పాడించండి. అభినందించండి.

– కింది గేయాన్ని నల్ల బల్ల పై రాయండి.

| |
|---|
| పెందలకడనే లేచెదము |
| చకచక బడికి పోతాము |
| ఆటలు బాగా ఆడెదము |
| పాటలు బాగా పాడెదము |
| చదువులు బాగా చదిపెదము |
| హాయిగ ఇంటికి నడిచెదము |

– పై గేయంలో గుణింతాక్షర పదాలను గుర్తించండి. నల్లబల్ల పై రాయండి. మరిన్ని పదాలను జాబితాలో రాయండి. చదివించండి. పలికించండి.

ఉదా: ఆటలు, ఇంటికి పోతాము

– పదాలతో సొంత వాక్యాలు చెప్పించండి

| | | | |
|---|---|---|---|
| చేపల చెరువు | జరీచీర | బడి | కోకిల |
| పాప | జీవితం | ఆకుకూరలు | కందిరీగ |
| పాఠశాల | ఇసుక | గోరువంక | హాయిగ |
| చదువు | ఆటలు | మాట | వినికిడి |

– పై పదాల నుండి ఉక్తలేఖనం చెప్పండి. సరిచేసుకోమనండి.

# గుణింతాక్షరాల గుర్తింపు – పదాల కూర్పు

## గుణింత పదాలు – అభ్యాసాలు

**TEACHER SHEET:35** **Day: 35**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

– పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి.

–వారిని పలకరించండి. మాట్లాడించండి.

– కూరగాయలు, ఆకుకూరల పేర్లు చెప్పించండి. వేటిని ఇష్టంగా తింటారో అడగండి.

పిల్లలు చెప్పిన పదాలను నల్లబల్ల పై రాయండి.

ఉదా: వంకాయ, బెండకాయ, దోసకాయ, తోటకూర

– కింది పేరాను నల్లబల్లపై రాయండి. చదవండి. పిల్లలతో చెప్పించండి.

| |
|---|
| శైలజ, గోపిక, సుజాత కలసి రైతుబజారుకు వెళ్ళారు. బీరకాయలు, సొరకాయలు, దోసకాయలు, తోటకూర, పాలకూర, మెంతికూర కొనుగోలు చేశారు. |

– పై వాక్యాలలో ఉన్న గుణింత పదాలను గుర్తింప చేయండి. చదవండి. పిల్లలచే పలికించండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| అరటి | మునగ | దొండకాయ | శౌరి | మీరా | రూప |
| సీత | హేమ | తోటకూర | దోసకాయ | | |

– పై పదాల నుండి ఉక్తలేఖనం చెప్పండి. సరిచేసుకోమనండి.

# గుణింతాక్షరాల గుర్తింపు – పదాల కూర్పు

**TEACHER SHEET:36** **Day: 36**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

– పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి. వారిని పలకరించండి.

– పిల్లలకు ఇష్టమైన పండుగ గురించి మాట్లాడించండి.

– కింది గేయాన్ని నల్లబల్ల పై రాయండి. పాడండి. పిల్లలతో పాడించండి.

| |
|---|
| దసరా వచ్చేను సరదా తెచ్చేను<br>దీపావళి వచ్చేను కాంతులే చిమ్మేను<br>ఉగాది వచ్చేను ఉషస్సు నింపేను<br>సంక్రాంతి వచ్చేను సంబరాలు చేశేను<br>హోళీ వచ్చేను – రంగులే పూసేను<br>ఏరువాక వచ్చేను – ఎద్దులే లేచేను. |

– పై గేయంలో గుణింతాక్షర పదాలను గుర్తింపచేయండి. చెప్పించండి. నల్లబల్ల పై రాయండి.

ఉదా: దసరా, దశమి, దీపావళి, కాంతులే, ఉగాది, హోళీ, సరదా

– నల్లబల్ల పై రాసిన పదాలకు మరికొన్ని పదాలు చేర్చి రాయండి. చదివి వినిపించండి. పిల్లలతో చెప్పించండి.

| |
|---|
| దశమి, దసరా, దీపావళి, కాంతులే, ఉగాది, నింపేను, సిరులు, ఏరులై, పారేను, కోడి, పందెము, కనుమ, కొదమ, దూకేను, ఔరా! అంటూ, ఎగిరేను |

– పై పదాలలో ఏవైనా పదిపదాలు ఉక్తలేఖనంగా రాయించండి.

– రాసిన తరువాత సరిచేసుకోమనండి.

# అక్షరాలను గుర్తించండి – మహాప్రాణాక్షరాలు

## పద నిర్మాణం – ఖ, ఛ, ఠ, ఢ

**TEACHER SHEET:37** **Day:37**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

– పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి. వారిని మాట్లాడించండి.

– ఈ కింది గేయాన్ని నల్ల బల్ల పై రాయండి. పడండి. పాడించండి.

| |
|---|
| కోకిల కంఠం పలికింది<br>ఢమఢమ ఉరుము ఉరిమింది<br>నెమలి పింఛంతో ఆడింది<br>ఖరము బరువులు మోసింది. |

– పై గేయాన్ని చదివి వినిపించండి. చదివించండి.

– పై గేయంలోని కీలక పదాలను గుర్తింపచేయండి. చెప్పించండి.

– కీలక అక్షరాలతోగల పదాలను నల్ల బల్ల పై రాయండి.

ఉదా:– కంఠం; ఢమఢమ ; పింఛం ; ఖరము

– కీలక అక్షరాలను నల్లబల్ల పై రాయండి. చదివించండి.

ఉదా:– ఖ, ఛ, ఠ, ఢ

– కీలక అక్షరాలను పదాలను నల్లబల్ల పై రాయండి. చదివించండి.

| |
|---|
| ఉదా:– ఖగోళం, ఖగం, ఢమరుకం, ఛత్రం |

– పై పదాలను ఉక్తలేఖనం చెప్పండి. సరిచేసుకోమనండి.

# అక్షరాలను గుర్తించండి – మహాప్రాణాక్షరాలు
# పద నిర్మాణం – ధ, థ,ఫ,భ

**TEACHER SHEET:38** **Day:38**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి.
- వారిని పలకరించండి, మాట్లాడించండి.
- వారికి పరిచయమైన గేయాలను పాడించండి.
- ఈ కింది గేయాన్ని నల్ల బల్ల పై రాయండి. పాడండి. పాడించండి.

రామునికి రథం సిద్ధం చేశారు

చక్కగ గంధం పూశారు

పూలు, ఫలములు తెచ్చారు

భక్తి తో భజనలు చేశారు

– గేయంలోని మహాప్రాణాక్షర పదాలను రాయండి. మరిన్ని పదాలను నల్లబల్ల పై రాయండి.

ఉదా:– రథం, ఫలం, భజన

– పదాలలోని మహాప్రాణాక్షరాలకు ' సున్నా' చుట్టండి. వర్ణమాలలో గుర్తించండి.

– కింది పదాలను నల్లబల్ల పై రాయండి.

| | | | |
|---|---|---|---|
| సుధ | ధవళం | భజన | ఫలం |
| గంధం | ఫణి | కథ | రథం |

– పై పదాలను చెప్పించండి. వాటి నుండి పదాలను ఉక్తలేఖనం చెప్పండి. సరిచేసుకోమనండి.

# మహాప్రాణాక్షరాలు – పద నిర్మాణం
# (ఘ, ఝ, ష, ణ, ళ, హ)

**TEACHER SHEET:39** **Day:39**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి.
- వారిని పలకరించండి, మాట్లాడించండి.
- వారికి పరిచయమైన గేయాలను పాడించండి.
- ఈ కింది గేయాన్ని నల్ల బల్ల పై రాయండి. పాడండి. పాడించండి.

వీణ, వాణి ఝాన్సీ, రాణి
రారండోయ్ రారండి
ఉష, సరళ రారండి
వేగంగా రారండి
నల్లనిమేఘం కదిలింది
చల్లని గాలి వీస్తుంది.
ఎంతో హాయిగ ఉంటుంది.
రారండోయ్ రారండి
వేగంగా రారండి

- పై గేయంలో ఘ, ష, ణ, హ, అక్షరాలు ఉన్న పదాలను గుర్తించండి.

ఉదా: మేఘం, ఉష, హాయి

- గేయంలో గుర్తించిన పదాలను నల్లబల్లపై రాయండి. మరికొన్ని నూతన పదాలను రాయండి.

చదివి వినిపించండి. పిల్లలచే పలికించండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| తాళం | ఝరి | హలం | మేళం | ఝషం | మేఘం |
| ప్రాణం | బాణం | హరిత | ఉష | సరళ | ధవళం |

- పై పదాలను చదివించండి. ఉక్తలేఖనం చెప్పండి. సరిచేసుకోమనండి.

# గుణింతాక్షరాలు – వాక్యనిర్మాణం

**TEACHER SHEET:40** **Day:40**

---

ఉపాధ్యాయులకు సూచనలు

– పిల్లలందరిని గుండ్రంగా కూర్చోబెట్టండి. వారిని పలకరించండి.

– పిల్లలతో సంత/మార్కెట్టు గురించి మాట్లాడించండి. (అక్కడ దొరికే కూరగాయలు, ఆకుకూరలు, పూలు మొదలైన వాటి గురించి మాట్లాడించండి).

– కింది పేరా నల్లబల్ల పై రాయండి. చదివి వినిపించండి. పిల్లలతో మాట్లాడించండి.

| |
|---|
| కైకలూరులో కొండ అనే రైతు ఉన్నాడు. అతని భార్య కోమలి. వీరు తమ పొలాల్లో మిరప, కాకర, బీర, సొరకాయలు పండిస్తారు. వీటితోపాటు ఆకుకూరలు పండుతాయి. వీటిని మైలవరం సంతకు తీసుకుపోతారు. |

– పై పేరాలో గల వాక్యాలను పిల్లలతో చెప్పించండి. అందులోగల గుణింత పదాలు గుర్తింపజేసి నల్లబల్ల పై రాయండి. పిల్లలతో చదివించండి.

ఉదా:– కైకలూరులో కొండ అనే రైతు ఉన్నాడు.

కైకలూరు    కొండ    అనే    రైతు

– పై పేరాలోని వాక్యాలతో పాటు మరికొన్ని వాక్యాలను నల్లబల్ల పై రాయండి. చదివి వినిపించండి. పిల్లలతో పలికించండి.

1. అతని భార్య కోమలి
2. వీరికి పొలం ఉంది.
3. మిరపకాయలు పండుతాయి.
4. కాకర, సొరకాయ పండుతాయి.
5. ఆకుకూరలు పండుతాయి.
6. మైలవరం సంతకు తీసుకుపోతారు.
7. బడిలో ఆటలు ఆడాను.
8. కోమలి పసుపు గౌను వేసుకుంది.
9. పాఠశాలకు పోదాం రండి.
10. సైకిలు టైరు పేలింది.

– పై వాక్యాలలో ఏవైనా ఐదు వాక్యాలను ఉక్తలేఖనంగా రాయించండి.

– పిల్లలు రాసిన తరువాత సరిచేసుకోమనండి.

# గుణింత వాక్యాలు – అభ్యాసాలు

**TEACHER SHEET:41** **Day:41**

---

ఉపాధ్యాయులకు సూచనలు

– పిల్లలందరిని గుండ్రంగా కూర్చోబెట్టండి. వారిని పలకరించండి.

– పిల్లలకు తెలిసిన పక్షులు/జంతువులు గురించి మాట్లాడించండి.

– కింది గేయాన్ని నల్లబల్ల పై రాయండి. వినిపించండి. పిల్లలందరితో పాడించండి.

కాకి, కాకి కడవల కాకి
కోకిల, కోకిల పాటల కోకిల
జింక, జింక బంగారు జింక
గిలకల బావిని చేరాయి
బావిలో నీరును తోడాయి
మామిడి తోటను తడిపాయి
పండిన పండును చూశాయి
పైకి ఎగిరి తెంపాయి
ఆనందంగా ఆరగించాయి

– గేయంలోని గుణింత వాక్యాలు చెప్పించండి. గుణింత పదాలు గుర్తింపజేసి, నల్లబల్లపై రాయండి.

ఉదా:– గిలకల బావికాడ కలిసాయి (వాక్యం)

గిలక  బావి  కలిసాయి

– నల్లబల్ల పై రాసిన పదాలతో పాటు మరికొన్ని పదాలు చేర్చి రాయండి. చదివి వినిపించండి. పిల్లలందరితో చదివించండి.

కాకి, కోకిల, జింక, బంగారు, బావి, నీరు, తోట, పైకి, ఎగిరి, కూత, కౌరవులు, కొలను, గోపురం ...........

– పై పదాలలోని కొన్ని పదాలను ఉక్తలేఖనంగా చెప్పండి.
– రాసిన తరువాత సరిదిద్దుకోమనండి.

# గుణింత వాక్యాలు – అభ్యాసాలు

**TEACHER SHEET:42** **Day:42**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- విద్యార్థులందరిని గుండ్రంగా కూర్చోబెట్టండి. పలకరించండి. మాట్లాడించండి.
- పిల్లలతోవారు చేసుకునే పండగల గురించి మాట్లాడించండి.
- కింది వాక్యాలను నల్లబల్లపై రాయండి.

| |
|---|
| పీట మీద దేవుడు |
| దేవుని పేరు రాముడు |
| పీట ముందు దీపం |
| వేయి వెలుగుల దీపం |
| లారీ పైన రాముడు |
| లారీ ముందు మేళాలు |

- పై వాక్యలలో ఉన్న గుణింత పదాలను గుర్తించండి.

పీట మీద దేవుడు

- మరి కొన్ని గుణింత వాక్యలను, పదాలను నల్లబల్ల పై రాయండి.
- పై పేరాలోని గుణింత పదాలను నల్లబల్ల పై రాయండి

| |
|---|
| పీట దేవుడు రాముడు దీపం వేయి వెలుగు |
| పైన లారీ ముందు మేళాలు మీద |

- నల్లబల్ల పై రాసిన పదాలను ఉపయోగించి సొంతవాక్యాలు చెప్పించండి.

ఉదా: దీపావళి రోజున దీపం వెలిగించాలి.

- పై పదాలను ఉక్తలేఖనం చెప్పండి. నల్లబల్ల చూసి సరిచేసుకోమనండి.

# గుణింత వాక్యాలు – అభ్యాసాలు

**TEACHER SHEET:43** **Day:43**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- – విద్యార్థులందరినీ గుండ్రంగా కూర్చోబెట్టండి. పలకరించండి. మాట్లాడించండి.
- – పిల్లలతో కూరగాయల పేర్లు చెప్పించండి.
- – కింది కథను నల్లబల్ల పై రాయండి. చదివి వినిపించండి.

| |
|---|
| అనగనగా ఒక ఊరు. ఆ ఊరిలో పనస పండంత ఒక బుడుగు ఉన్నాడు. ఒకరోజు వాడికి వంకాయంత వజ్రం దొరికింది. దానిని బీరకాయంత బీరువాలో ఉంచాడు. తాటికాయంత తాళం వేశాడు. వంకాయంత వజ్రాన్ని దొండకాయంత దొంగ చూశాడు. తాటికాయంత తాళం తీసి బీరకాయంత బీరువా తెరిచి వంకాయంత వజ్రం దొంగిలించాడు. |

– పై పేరాలోని గుణింత వాక్యాలను గుర్తించమనండి.

ఉదా:– అనగనగా ఒక "ఊరు"

– పిల్లలచేత మరికొన్ని గుణింత వాక్యాలు చెప్పించండి. బోర్డు మీద రాయండి. పై పేరాలోని గుణింతపదాలను గుర్తించమనండి.

| | | | | |
|---|---|---|---|---|
| ఊరు బుడుగు | ఒకరోజు | వంకాయ | బీరకాయ | |
| బీరువా | తాటికాయ | తాళం | వేశాడు | |
| దొండకాయ దొంగ | తెరిచి | దొంగిలించాడు. | | |

– మరికొన్ని గుణింత పదాలు చేర్చి చదివించండి. అందరిచేత చెప్పించండి.

– పై పదాలను ఉక్తలేఖనం చెప్పండి. చూసి రాసినా అనుమతించండి. సరిచేసుకోమనండి.

# గుణింత వాక్యాలు – అభ్యాసాలు

**TEACHER SHEET:44** **Day:44**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

– విద్యార్థులందరినీ గుండ్రంగా కూర్చోబెట్టండి. పలకరించండి. మాట్లాడించండి.

– పిల్లలతో రకరకాల జంతువుల గురించి / కీటకాల గురించి మాట్లాడించండి.

అనగనగా ఒక చీమ దానికి దాహం వేసింది. అడవి అంతా తిరిగింది. దానికి ఈగ ఎదురుపడింది. నీరు కావాలని అడిగింది. ఈగ నాకు తెలియదు అంది. ఇంతలో మిడత కనిపించింది. మిడత,ఈగ చీమ వెళుతూ ఉంటే పెద్ద సుడిగాలి వచింది. చీమ నీటిలో పడింది. దాని దాహం తీరింది.

– పై పేరాలోని గుణింత వాక్యాలను గుర్తించమనండి.

ఉదా: అనగనగా ఒక చీమ

- పిల్లల చేత మరి కొన్ని గుణింత వాక్యాలు చెపించండి. నల్లబల్ల పై రయండి.
- పై పేరాలో ఉన్న గుణింత పదాలను గుర్తించమనండి.

| | | | |
|---|---|---|---|
| దాహం | నీరు | దూరం | నడక |
| ఆకు | మిడత | సుడిగాలి | తేలడం |

పైన రాసిన పదాలతో సొంతవాక్యలు చెప్పమనండి.

ఉదా: నీరు: మనం మంచి నీటినే తాగాలి.

పై పదాలను ఉక్తలేఖనం చెప్పండి. చూసి రాసినా అనుమతించండి. సరిచేసుకోమనండి.

# గుణింత వాక్యాలు – అభ్యాసాలు

TEACHER SHEET:46 Day:46

---

ఉపాధ్యాయులకు సూచనలు:

– పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి.

– వారిని పలకరించండి, మాట్లాడించండి.

– పిల్లలకు పరిచయమైన గేయాలను చెప్పమనండి.

– కింది గేయాన్ని నల్లబల్ల పై రాయండి. గేయాన్ని వినిపించండి. పాడించండి.

ఆవుల మంద లో దూడొకటి
అల్లరి ఎంతో చేసేది
అనుకోకుండా ఒక రోజు
అడవి లో దారి తప్పింది
అందరికోసం వెదికింది
అంబా అంటూ అరచింది
ఆలోచన తో నడచింది
తెలివిగ తల్లి ని చేరింది.

- గేయం లోని గుణింత పదాలను గుర్తించండి. గీతగీయండి. జాబితా తయారు చేయండి.

సొంత వాక్యాలు చెప్పించండి.

ఉదా: రోజు, అడవి, ఆలోచన, చేరింది.

- కింది వాక్యాలను నల్లబల్లపై రాయండి. చదివి వినిపించండి. పిల్లల తో చెప్పించండి.

సురేష్ ఆటలు ఆడాడు
సీత పాటలు పాడింది
రమణ వేగంగా నడిచాడు
అంబా అంటూ అరచింది.

- పై వాక్యాల నుండి ఉక్తలేఖనం చెప్పండి. సరిచేసుకోమనండి.

# గుణింత వాక్యాలు – అభ్యాసాలు

TEACHER SHEET:47 Day:47

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి.
- వారిని పలకరించండి, మాట్లాడించండి.
- ఊరు పేర్లు చెప్పించండి. వాటితో వాక్యాలు చెప్పించండి. నల్లబల్ల పై రాయండి. అందరి తో పలకరించండి.

ఉదా:

నేను అమరావతి చుశాను

మేము తిరుపతి పెళతాము

- నల్లబల్ల పై రాసిన వాక్యలను అందరిచే పలికించండి.
- కింది వాక్యాలను నల్లబల్ల పై రాయండి. చదివి వినిపించండి. పిల్లలతో చెప్పించండి.

కుందేలు, కోతి ఆడుకుంటాయి.

చీమలు చాలా తెలిపైనవి.

నేను మంచి ఆహారం తింటాను.

పాప పాలు తాగింది.

- పై వాక్యాలను ఉక్తలెఖనం చెప్పండి. సరిచేసుకోమనండి.

# గుణింత వాక్యాలు – అభ్యాసాలు

TEACHER SHEET:48 Day:48

---

ఉపాధ్యాయులకు సూచనలు:

– పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి. వారిని పలుకరించండి.

– పిల్లలకు తెలిసిన పండ్లు, కూరగాయల పేర్లు చెప్పించండి, అభినందించండి.

– కింది గేయాన్ని నల్ల బల్ల పై రాయండి, పాడి వినిపించండి, పిల్లలందరితో పాడించండి.

| | |
|---|---|
| తీపి తీపి | – ఆపిల్ తీపి |
| పులుపు, పులుపు | – చింతపండు పులుపు |
| చేదు, చేదు | – కాకర చేదు |
| వగరు వగరు | – ఉసిరికాయ వగరు |
| అందమైన పండు | – పండిన అరటి పండు |
| ఆకలి తీరేను | – అందరూతింటేను. |

- గేయంలో గల గుణింత వాక్యాలు చెప్పించండి.
- గుణింత పదాలు గుర్తింపజేసి, నల్లబల్ల పై రాయండి.

  ఉదా:– తీపి, పులుపు, చేదు, ఆపిల్, కాకర, తింటే ............
- నల్ల బల్ల పై రాసిన పదాలతోపాటు మరికొన్ని పదాలు చేర్చి రాయండి; చదివి వినిపించండి, పిల్లలందరితో చదివించండి.

| |
|---|
| కాకర, తీపి, వగరు, ఉసిరి, అందమైన, పండు, తీరేను, తింటే, పూత, గెల, చురుకైన, కోసి |

– పై పదాలలోని కొన్ని పదాలను ఉక్తలేఖనంగా రాయించండి. తరువాత సరిదిద్దుకోమనండి.

# గుణింత వాక్యాలు – అభ్యాసాలు

TEACHER SHEET:49 Day:49

---

ఉపాధ్యాయులకు సూచనలు:

– పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి. వారిని పలుకరించండి.

– పిల్లలకు తెలిసిన కధను చెప్పించండి, అభినందించండి.

– కింది కధను పిల్లలకు చెప్పండి. నల్లబల్లపై రాయండి.

| |
|---|
| అనగనగా ఒక అడవి. ఆ అడవిలో పులి, ఏనుగు, కోతి కలసి మెలసి ఒకటిగా తిరుగుతుంటాయి. ఒకరోజు అడవిలో కోతి కలప దొంగలను చూసింది. కోతి కిచకిచమని అరిచింది. ఏనుగు ఘీంకరించింది. పులి దొంగలపైకి ఉరికింది. దొంగలంతా దౌడుతీశారు. జంతువులు హాయిగాగంతు వేశాయి. |

– కధలోని గుణింతవాక్యాలను గుర్తింపజేయండి; చదివించండి.

ఉదా:– అనగనగా ఒక అడవి.

– వాక్యాలను పిల్లలచే చదివించండి; గుణింతపదాలను గుర్తింపజేయండి.

ఉదా:– అడవి, పులి,ఏనుగు, కోతి, ఒకటిగా, దొంగలపైకి ...

– గుర్తించిన పదాలతో వాక్యాలు రాయించండి.

ఉదా:– జంతువులు <u>అడవి</u>లో ఉంటాయి. కోతి గెంతుతుంది.

– ఉపాధ్యాయులు మరికొన్ని గుణింత పదాలతో వాక్య నిర్మాణం చేయండి. విద్యార్థులతో వాక్య నిర్మాణం చేయించండి.

– చిన్న చిన్న వాక్యాలు కొన్ని ఉక్తలేఖనంగా చెప్పండి. సరిచేసుకోమనండి.

# ద్విత్వాక్షర పదాలు – వాక్య నిర్మాణం
## (ట, ల ఒత్తు పదాలు)

TEACHER SHEET: 51 Day: 51

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- పిల్లలను గుండ్రంగా కూర్చోపెట్టండి.
- వారిని పలకరించండి. మాట్లాడించండి.
- వారికి ఈ క్రింది సన్నివేశం నల్లబల్ల పై రాసి చదివి వినిపించండి.

| |
|---|
| మల్లి తట్ట తలపై పెట్టుకొని వెళుతోంది. తట్టలో మల్లెలు ఉన్నాయి. దారిలో చెట్టు కనబడింది. చెట్టు కింద చేరింది. నీడ చల్లగా ఉంది. మల్లికి కునుకుపట్టింది. అల్లరి పిల్లలు చూసారు. మెల్లగా చేరి మల్లిపై నీళ్ళు చల్లి పారిపోయారు.... అపుడేమయింది. |

– పై పేరాలో ట, ల ఒత్తు పదాలను గుర్తింప చేయండి. విడిగా రాయండి

ఉదా: మల్లి, పెట్టుకొని, తట్ట, మల్లెలు, చెట్టు, చల్లగా, పట్టింది, అల్లరి, పిల్లలు, మెల్లగా, చల్లి...

– పై పదాలను చదివి వినిపించండి. పిల్లలతో చదివించండి.

– మరికొన్ని ట, ల ఒత్తు పదాలను చేర్చి నల్ల బల్ల పై కింది చూపినవిధంగా రాయండి. చదివి వినిపించండి. పిల్లలతో చెప్పించండి.

| | | | | |
|---|---|---|---|---|
| చెట్టు, | పిట్ట, | కట్టుకథ, | కట్టెలు, | పట్టీలు |
| మల్లెలు, | అల్లరి, | చెల్లి, | కల్లోలం, | పల్లీలు |

– పై పదాలను ఉక్తలేఖనం చెప్పండి. చూసిరాసిన అనుమతించండి.

# ద్విత్వాక్షర పదాలు – వాక్య నిర్మాణం
## (న, ర ఒత్తు పదాలు)

TEACHER SHEET: 52 Day: 52

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- పిల్లలను గుండ్రంగా కూర్చోపెట్టండి. పలకరించండి. మాట్లాడించండి.
- పిల్లలకు తెలిసిన గేయాన్ని పాడించండి. అభినందించండి.
- కింది గేయాన్ని నల్లబల్ల పై రాయండి. పాడివినిపించండి.

| |
|---|
| బుర్రుపిట్ట బుర్రుపిట్ట<br>తుర్రుమన్నది<br>పడమటింటి కాపురం చేయనన్నది<br>అత్త తెచ్చిన కొత్త చీర కట్టనన్నది<br>మామ తెచ్చిన మల్లెపూలు ముడవనన్నది<br>మర్రి చెట్టు నీడలోనే ఉంటానన్నది. |

– గేయంలోని ప్రతి వాక్యంలో ఉన్న ట ఒత్తు, న ఒత్తు పదాలను గుర్తించండి.

ఉదా: (బుర్రు) (పిట్ట) బుర్రు (పిట్ట) (తుర్రు) మన్నది

– గేయంలో గుర్తించిన ట్ట ఒత్తు , న్న ఒత్తు పదాలను నల్లబల్ల పై రాయండి. పలికించండి. చదివించండి. మరికొన్ని పదాలను కలిపి రాయండి.

| |
|---|
| బుర్రుపిట్ట తుర్రు చేయనన్నది కట్టనన్నది ముడవనన్నది మర్రి<br>ఉంటానన్నది గుర్రం పెన్న సున్నిపిండి సున్నం కన్నీరు చిన్నారి బర్రె జున్ను<br>పెన్నెల ఎర్రని గన్నేరు జీలకర్ర బొర్రాగుహలు |

– పై పదాలు ఉక్తలేఖనం చెప్పండి. చూసి రాసినా అనుమతించండి. సరిచేసుకోమనండి.

# ద్విత్వాక్షర పదాలు – అభ్యాసాలు
# (ప్ప, ద్ద ఒత్తు పదాలు)

TEACHER SHEET: 53 Day: 53

---

ఉపాధ్యాయులకు సూచనలు:

– పిల్లలను గుండ్రంగా కూర్చోపెట్టండి. పలకరించండి. మాట్లాడించండి.

– పిల్లలకు తెలిసిన కథను చెప్పించండి. వారిని అభినందించండి.

- కింది సన్నివేశాన్ని నల్లబల్లపై రాయండి. పిల్లలకువినిపించండి. వారితో మాట్లాడించండి.

| |
|---|
| వెంకప్ప కొత్త చెప్పులు వేసుకొన్నాడు. ఎద్దులను మేతకోసం తోటకు తీసుకుపోయాడు. పండిన బొప్పాయి తిన్నాడు. తన వద్ద ఉన్న మద్దెల కొడుతూ, పాటలు పాడాడు. ఆకాశంలో ఎగిరే గద్ద, కప్పను పట్టుకోవడానికి కిందకు దిగబోయింది. వెంకప్ప గద్దను తరిమి కప్పను కాపాడాడు. |

– గేయంలో ' ప్ప ', ' ద్ద ' ఒత్తులు కలిగిన వాక్యాలు చెప్పించండి. ' ప్ప ', ' ద్ద ' ఒత్తులు గుర్తింపజేసి నల్లబల్ల పై రాయండి.

ఉదా: వెంకప్ప కొత్త చెప్పులు వేసుకొన్నాడు

(వెంకప్ప) (చెప్పులు)

– నల్లబల్ల పై రాసిన పదాలతో పాటు మరికొన్ని పదాలు చేర్చి రాయండి. చదివి వినిపించండి. పిల్లలందరితో చదివించండి.

| |
|---|
| ఎద్దు, గద్ద, కప్ప, చెప్పులు, చద్ది, మద్దెల, మొద్దు, |
| వద్దు, సుద్ద, నిప్పు, పప్పు, అప్పడం, బొప్పాయి .... |

– పై పదాలలో కొన్ని పదాలు ఉక్తలేఖనంగా చెప్పండి.

– పిల్లలు రాసిన తరువాత సరిదిద్దుకోమనండి.

# ద్విత్వాక్షర పదాలు – అభ్యాసాలు
## (ద్విత్వం: ' చ్చ, జ్జ, స్స)

TEACHER SHEET: 54 Day: 54

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- పిల్లలను గుండ్రంగా కూర్చోపెట్టండి. పలకరించండి. మాట్లాడించండి.
- పిల్లలకు ఇష్టమైన వాటిగూర్చి మాట్లాడించండి.
- కింది సన్నివేశాన్ని నల్లబల్ల పై రాయండి. చదివి వినిపించండి. మాట్లాడించండి.

| |
|---|
| మా ఊరంటే నాకెంతో ఇష్టం. ఎందుకంటే పచ్చని చేలతో కళకళ లాడుతూ ఉంటుంది. మా బుజ్జి, నేను మా చేలో పుచ్చకాయలు తింటాము. మా సజ్జ చేలో బుజ్జి మేకను పెంచుతాము. మా ఊరికి రోజూ బస్సు వస్తుంది. మా బడిలో గజ్జెలు కట్టి పాటలు పాడిస్తారు. చల్లని మజ్జిగ అన్నం తింటాము. మేమంతా చక్కగ చదువుతాము. |

- పై సన్నివేశంలో " చ్చ, జ్జ, స్స " ఒత్తు గల వాక్యాలను గుర్తింపజేయండి, చెప్పించండి.
- ఒత్తు పదాలను గుర్తింపజేయండి.
- గుర్తించిన పదాలను నల్ల బల్ల పై రాయండి.

  ఉదా: <u>పచ్చని</u> పొలాలు
- గుర్తించిన పదాలను నల్లబల్ల పై రాయండి. మరికొన్ని పదాలను చేర్చి రాయండి.
- పదాలు లేదా చిన్న చిన్న వాక్యాలు ఉక్తలేఖనంగా చెప్పండి. సరిచేసుకోమనండి.

# ద్విత్వాక్షర పదాలు – వాక్య నిర్మాణం
# ( ్వ , ్క ఒత్తు పదాలు)

**TEACHER SHEET: 55** **Day: 55**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

– పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి.

– వారిని పలకరించండి, మాట్లాడించండి.

– పిల్లలకు తెలిసిన గేయాన్ని పాడించండి. మాట్లాడించండి.

– కింది గేయాన్ని నల్లబల్లపై రాయండి. పాడండి. పిల్లలతో పాడించండి.

| | |
|---|---|
| అమ్మ తెచ్చింది చక్కని బొమ్మ | – ఎంతో చక్కని చెక్కబొమ్మ |
| బుగ్గన చుక్క పెట్టాను | – రవ్వల హారం వేశాను |
| కాలికిమువ్వలు తొడిగాను | – మువ్వలు సవ్వడి చేశాయి |
| ఎంతో హాయిని గొలిపాయి | |

గేయంలోని ్వ , ్క ఒత్తు పదాలను గుర్తించండి. గీత గీయండి. జాబితాతయారు చేయండి. సొంత వాక్యాలు చెప్పించండి.

ఉదా:– చక్కని, బుగ్గన, చుక్క, రవ్వలు, మువ్వలు,

1. మా చెల్లికి బుగ్గన చుక్క పెట్టారు.
2. నాకు మువ్వల పట్టీ కొన్నారా?

| | | |
|---|---|---|
| దువ్వెన | తక్కెడ | మువ్వలు |
| ఎక్కాలు | నవ్వు | ముక్కెర |
| | అక్క రవ్వ లడ్డు చేసింది | |
| | అవ్వ అడిగింది చల్లబువ్వ | |

– పై పదాలను వాక్యాలను చెప్పించండి. చదివించండి.

– పదాలు, వాక్యాలను ఉక్తలేఖనం చెప్పండి. సరిచేసుకోమనండి.

# ద్విత్వాక్షర పదాలు - వాక్య నిర్మాణం

## య , మ వత్తు ద్విత్వాక్షరాలు

**TEACHER SHEET: 56** **Day:56**

---

ఉపాధ్యాయులకు సూచనలు

- పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి.
- వారిని పలకరించండి. మాట్లాడించండి.
- పిల్లలకు పరిచయమైన గేయాలను చెప్పమనండి.
- కింది గేయాన్ని నల్లబల్లపై రాయండి. గేయాన్ని పాడండి. పాడించండి.

| | | |
|---|---|---|
| అమ్మ అంటే తియ్యని బొమ్మ | - | కమ్మనైన తేనెల కొమ్మ |
| ధర్మం తెలిపే దైవం అమ్మ | - | అయ్యమాటే తియ్యని బాట |
| ధైర్యంచెప్పే దేవుడె అయ్య | - | కయ్యం తెచ్చే పనులకు టాటా |
| నిత్యం నీవు సత్యం చెబితే | - | బాల్యం ఎంతో అమూల్యం నీకు |

- గేయంలో య , మ వత్తు కలిగిన పదాలు చెప్పించండి. ఒత్తులు గుర్తింపచేసి నల్లబల్ల పై రాయండి.

  ఉదా: రామయ్య కొయ్య బొమ్మలు తెచ్చాడు. రామయ్య, కొయ్య, బొమ్మలు
- నల్లబల్ల పై రాసిన పదాలతోపాటు మరికొన్ని పదాలు చేర్చి రాయండి. చదివి వినిపించండి. పిల్లలతో చదివించండి.

| |
|---|
| కయ్యం, తియ్యని, నెయ్యి, వొయ్యి, కమ్మని, కొమ్ము, నమ్మకం, సమ్మక్క |

- పై పదాల వంటి వాటిని ఉక్తలేఖనం గా రాయండి.
- పిల్లలు రాసిన తర్వాత సరిదిద్దుకోమనండి.

# ద్విత్వాక్షర వాక్యాలు – అభ్యాసాలు

## ('బ ఒత్తు, ళ వత్తు')

**TEACHER SHEET:57** **Day:57**

---

ఉపాధ్యాయులకు సూచనలు

- పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి., వారిని పలకరించండి.

– పిల్లలు చేసే మంచి పనులు గూర్చి వారితో మాట్లాడించండి. అభినందించండి.

- కింది సన్నివేశాన్ని నల్లబల్ల పై రాయండి. చదివి వినిపించండి. మాట్లాడించండి.

| |
|---|
| మా బడి లో కొబ్బరి చెట్లు పెంచాము. భోజనవేళ చేతులు, కాళ్ళు, పళ్ళెం సబ్బు నీళ్ళతో కడుగుతాము. కొబ్బరినీళ్ళు త్రాగుతాము. కొబ్బరి ఈనెలతో చీపుళ్ళు చేసి, బడిని శుభ్రం చేస్తాము. |

- పై సన్నివెశంలో 'బ ఒత్తు, ళ వత్తు' గల వాక్యాలను గుర్తింపజేయండి. చెప్పించండి.

- 'బ ఒత్తు, ళ వత్తు' పదాలను గుర్తింపజేయండి. నల్లబల్లపై రాయండి.

ఉదా: కొబ్బరి నీళ్ళు, కాళ్ళు, సబ్బు....

- గుర్తించిన పదాలను నల్లబల్ల పై రాయండి. మరికొన్ని పదాలను చెర్చి రాయండి.

- పదాలు లెదా చిన్న చిన్న వాక్యాలు ఉక్తలెఖనంగా చెప్పండి. సరిచేసుకోమనండి.

# ద్విత్వాక్షర పదాలు

## (డ, గ, త ఒత్తులు)

**TEACHER SHEET: 58** **Day:58**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి.

- వారిని పలకరించండి. మాట్లాడించండి.

- పిల్లలకు పరిచయమైన గేయాలు చెప్పించండి. పాడించండి.

- క్రింది గేయాన్ని నల్లబల్ల పై రాయండి. గేయాన్ని పాడండి. పాడించండి.

| |
|---|
| సిగ్గుల మొగ్గ సీతమ్మ |
| బొండు మల్లెలు కోసింది. |
| మొగ్గలు అత్తకు ఇచ్చింది |
| అత్త మెత్తగా నవ్వింది |
| సీతకు లడ్డు పెట్టింది |
| గడ్డ పెరుగు వేసింది |
| బిడ్డను అక్కున చేర్చింది |

- గేయంలోని 'డ, గ, త' ఒత్తుల పదాలను గుర్తించండి. జాబితా తయారు చేయండి. సొంత వాక్యాలు చెప్పించండి.

ఉదా:- సిగ్గు మొగ్గ బొడ్డు గడ్డ

బిడ్డ అత్త మెత్త లడ్డు

మల్లెమొగ్గలు తెల్లగా ఉంటాయి.

అక్క బావను చూసి సిగ్గుపడింది.

సీత సిగ్గుల మొగ్గ అయ్యింది.

అన్నమయ్య వాగ్గేయకారుడు

| | | | |
|---|---|---|---|
| అత్తపెత్తనం | అత్తరుసీసా | చిత్తరువు | తెడ్డు |
| గొడ్డలి | వడ్డీ | వడ్డాణం | |
| పట్టపగ్గాలు | నిగ్గుతేల్చు | మడ్డిగొడ్డు | |

- పై పదాలను వాక్యాలను చెప్పించండి. చదివించండి/ ఉక్తలేఖనం చెప్పండి. విద్యార్థులను సరిచూసుకోమనండి.

# ద్విత్వాక్షర పదాల పునశ్చరణ

**TEACHER SHEET: 59** **Day:59**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి.
- వారిని పలకరించండి. మాట్లాడించండి.
- క్రింది గేయాన్ని నల్లబల్ల పై రాయండి. గేయాన్ని పాడండి. పాడించండి.

| | | |
|---|---|---|
| అక్కకు చుక్కకు | - | 'క' ఒత్తు |
| సిగ్గుల మొగ్గకు | - | 'గ' ఒత్తు |
| అచ్చికి బుచ్చికి | - | 'చ' ఒత్తు |
| బుజ్జికి బొజ్జ కి | - | 'జ' ఒత్తు |
| చెట్టుకు గట్టుకు | - | 'ట' ఒత్తు |
| అన్నుల మిన్నకు | - | 'న' ఒత్తు |

- పై గేయం నుండి ఒత్తు పదాలను వేరుచేసి రాయండి.

ఉదా: అక్క - చుక్క, సిగ్గు-మొగ్గ, అచ్చి-బుచ్చి,
బుజ్జి-బొజ్జ చెట్టు-గట్టు, అన్నుల-మిన్నుల

- పై ఒత్తు పదాలను చదివి వినిపించండి. పిల్లలతో చెప్పించండి. మరికొన్ని ద్విత్వాక్షర పదాలను కలిపి నల్లబల్ల పై రాయండి. చదివి వినిపించండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| చక్కెర, | మొగ్గ, | పిచ్చుక, | బుజ్జి, | కత్తెర, | పట్టుచీర, |
| గిన్నెకోడి, | కుచ్చుటోపి, | సజ్జ చేను, | బస్సు టైరు | | |

- పై పదాల నుండి ఉక్తలేఖనం చెప్పండి.

# సంయుక్తాక్షర పదాలు – వాక్య నిర్మాణం

## (ట, ల ఒత్తు పదాలు)

**TEACHER SHEET: 61** **Day:61**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి.

- వారిని పలకరించండి. మాట్లాడించండి.

**– కింది సంఘటనను నల్లబల్ల పై రాయండి. చదివి వినిపించండి.**

**పల్లవి కష్టపడి చదివుతుంది. తరగతిలో ఫస్టురాంక్ లో ఉంటుంది. బడిలో ఉండే చెట్లంటే పల్లవికి ఎంతో ఇష్టం. రోజు నీళ్ళు పోసి పాదులు సరిచేస్తుంది. మీరు కూడా చెట్లకు నీరు పోస్తారు కదూ...)**

**– పై పేరాలోని ట, ల ఒత్తు పదాలను గుర్తించండి. విడిగా రాయండి.**

**ఉదా:– పల్లవి, కష్టపడి, ఫస్టురాంక్, చెట్లంటే, ఇష్టం...**

**– పదాలను పిల్లలచే చెప్పించండి.**

**– మరికొన్ని పదాలను చేర్చి పట్టికలో రాయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| **శుక్లము,** | **గుగ్లీ,** | **ఆమ్లము,** | **విప్లవము,** | **అష్టమి,** |
| **కష్టము,** | **విక్టరీ,** | **కట్టెను,** | **డాక్టరు,** | **శ్లోకము** |

**– పై పదాలను చదివి వినిపించండి. పిల్లలతో చెప్పించండి. ఉక్తలేఖనం చెప్పండి. చూసిరాసినా అనుమతించండి.**

# సంయుక్తాక్షర పదాలు – అభ్యాసాలు

## (న, ర ఒత్తు పదాలు)

TEACHER SHEET: 62 Day:62

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- – విద్యార్థులందరినీ గుండ్రంగా కూర్చోబెట్టండి.
- – పలకరించండి. మాట్లాడించండి.
- – పిల్లలకు తెలిసిన పండుగల పేర్లు చెప్పించండి.
- – పండుగల గురించి మాట్లాడించండి. అభినందించండి.
- –కింది వాక్యాలను నల్లబల్ల పై రాయండి.

| |
|---|
| స్వప్న శ్రావణ శుక్రవారం రోజు తన మిత్రురాలైన శ్రావణితో కలిసి త్రయంబకం వెళ్ళింది. అక్కడ వారు శుభ్రమైన పత్రాలతో రుద్రునకు పూజ చేశారు. ఆ రోజు రాత్రి వారు పురాణ శ్రవణం చేశారు. |

– పై వాక్యాలలో 'న ఒత్తు', 'ర ఒత్తు' ఉన్న సంయుక్తాక్షర పదాలను వాక్యాలలో గుర్తించండి.

స్వప్న శ్రావణ శుక్రవారం రోజు తన మిత్రు రాలైన

– 'న ఒత్తు', 'ర ఒత్తు' ఉన్న సంయుక్తాక్షర పదాలను మరికొన్ని నల్లబల్ల పై రాయండి. చెప్పించండి. చదివించండి.

| | | | | |
|---|---|---|---|---|
| వినూత్న | శ్రవణము | స్వప్న | మిత్రురాలు | క్రతువు |
| ప్రయత్నము | శుక్రవారం | పత్రము | శుభ్రము | ప్రజలు |
| రుద్రుడు | రాత్రి | షడ్రుచులు | శ్రావణి | త్రయంబకం |
| వినమ్రత | చట్నీ | రాట్నము | చక్రవర్తి | వ్రతము |

– పై పదాలను ఉక్తలేఖనం చెప్పండి. చూసి రాసినా అనుమతించండి. సరిచేసుకోమనండి.

# సంయుక్తాక్షర పదాలు, వాక్యాలు – అభ్యాసాలు

## (ప, ద ఒత్తులు)

**TEACHER SHEET: 63** **Day: 63**

---

**ఉపాధ్యాయుల సూచనలు:**

- పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి. వారిని పలకరించండి.
- పిల్లలతో గుడి/బడి/పూలు గురించి మాట్లాడించండి.
- కింది సన్నివేశాన్ని నల్లబల్ల పై రాయండి. వినిపించండి. పిల్లలతో మాట్లాడించండి.

| |
|---|
| కల్పన, వర్ధని, స్పందన లు గుడికి వెళ్ళాలనుకున్నారు. తలకు నూనెతో మర్ధన చేసుకున్నారు. స్నానం చేశారు. ఓర్పుతో సంపెంగ, చామంతి, నందివర్ధన పూలు సేకరించారు. టెంకాయ, కర్పూరం తీసుకున్నారు. గుడికి వెళ్ళి దేవునికి అర్పించారు. ఇంటికి వచ్చి, ఉర్దూ భాషలోని 'తీర్పు'సినిమా చూశారు. |

- పై సన్నివేశంలోని వాక్యాలు చెప్పించండి. 'ప ఒత్తు, ద ఒత్తు' గల సంయుక్తాక్షర పదాలు గుర్తింపజేసి, నల్లబల్ల పై రాయండి.

ఉదా:– 1. గుడికి వెళ్ళి దేవునికి అర్పించారు. 2. కర్పూరం తీసుకున్నారు.

(అర్పించు) (కర్పూరం)

- నల్లబల్ల పై రాసిన పదాలతో పాటు, మరికొన్ని పదాలు చేర్చి రాయండి. చదివి వినిపించండి. పిల్లలందరితో చదివించండి.

| |
|---|
| కల్పన, కర్పూరం, దర్పణము, స్ఫూర్తి, స్పందన, అర్పించు, ఓర్పు, తీర్పు, శబ్దం, అర్ధం, అర్ధము, మర్ధన, నందివర్ధనాలు, ఉర్దూ, జర్దా, నిర్దయ ........... |

- పై పదాలలో కొన్నింటిని ఉక్తలేఖనంగా చెప్పండి.

# సంయుక్తాక్షర పదాలు – వాక్యనిర్మాణం

## (సంయుక్తాలు : చ్చ, జ్జ, స్స)

**TEACHER SHEET: 64** **Day: 64**

---

**ఉపాధ్యాయులకు సూచనలు:**

- పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి. పలుకరించండి.
- పిల్లల ప్రయాణ అనుభవాలను అడగండి. చెప్పించండి. అభినందించండి.
- కింది సన్నివేశాన్ని నల్లబల్ల పై రాయండి. చదివి వినిపించండి. చెప్పించండి.

| |
|---|
| అర్చన వయస్సు ఆరు సంవత్సరాలు. అర్చన వాళ్ళ అమ్మ నర్సు. అర్చన పలక, బలపం, నోట్సు, పెన్నులు కొన్నది. దర్జీ వద్ద జీన్స్ బట్టలు కుట్టించింది. కుచ్చుల జడ వేసింది. బస్సులో దర్జాగా వెళ్ళి, బళ్ళో చేరింది. గజ్జలు కట్టి ఆడింది. |

- పై సన్నివేశంలో వాక్యాలను చదివించండి.

- పై చ, జ, స ఒత్తులతో గల సంయుక్త పద వాక్యాలను రాయండి.
గుర్తింపచేయండి. చెప్పించండి.
- వాక్యాలలోని చ, జ, స ఒత్తు పదాలను గుర్తింపచేయండి.

- పదాలను నల్లబల్ల పై రాయండి.

ఉదా:– అర్చన, సంవత్సరములు, నర్సు, దర్జీ ......

- గుర్తించిన పదాలను నల్లబల్ల పై రాయండి. మరికొన్ని పదాలను చేర్చిరాయండి.

- పదాలతో చిన్ని చిన్ని వాక్యాలు చెప్పించండి. నల్లబల్ల పై రాయండి.చదివించండి.

- పదాలు/ చిన్న చిన్న వాక్యాలు ఉక్తలేఖనం చెప్పండి. సరిచేసుకోమనండి.

# సంయుక్తాక్షర పదాలు – వాక్య నిర్మాణం

## ( ్వ , ్క ఒత్తులు)

**TEACHER SHEET: 65** **Day: 65**

---

**ఉపాధ్యాయుల సూచనలు:**

– పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి. పలుకరించండి.

– వారు చేసిన ప్రయాణాల గురించి మట్లాడించండి. వాక్యాలను నల్లబల్ల పై రాయండి.

– కింది పేరాను నల్లబల్ల పై రాయండి. సంయుక్తాక్షర పదాల కింద గీత గీయండి. జాబితా రాయండి. పలికించండి. సొంత వాక్యాలు చెప్పించండి.

| |
|---|
| అశ్వని, మినర్వ స్నేహితులు. మినర్వ తండ్రి పెద్ద ఆసామి. అయినా గర్వంలేని మనిషి. అశ్వని తండ్రి పేద రైతు. ఒక రోజు అశ్వని తండ్రిని పాము కరిచింది. పెద్ద ఆసుపత్రికి తీసుకువెళ్లాల్సివచ్చింది. విషయం తెలుసుకున్న మినర్వ తమ జట్కాబండిని పంపింది. సకాలంలో వైద్యం అందింది. |

ఉదా: అశ్వని, మినర్వ, జట్కాబండి, వైద్యం, గర్వం.

– కింది పదాలను, వాక్యాలను నల్లబల్ల పై రాయండి. చెప్పించండి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| విశ్వాసం | తాత్కాలికం | మర్కటం | అంటే | కోతి | | |
| పక్వము | జట్కాబండి | అనవసర | తర్కము | పనికిరాదు. | | |
| తర్కము | సాత్వికం | ఆత్మవిశ్వాసం | కలిగి ఉండాలి | | గర్వం | తస్కరణ |

– పై పదాలను వాక్యాలను ఉక్తలేఖనం చెప్పండి. సరిచేసుకోమనండి.

# సంయుక్తాక్షర పదాలు – వాక్య నిర్మాణం
# ( ్మ , ్య వత్తులు)

TEACHER SHEET: 66 Day: 66

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి.
- వారిని పలకరించండి. మాట్లాడించండి.
- పిల్లలకు పరిచయమైన గేయాలు చెప్పించండి. పాడించండి.
- కింది గేయాన్ని నల్లబల్ల పై రాయండి. గేయాన్ని పాడండి. పాడించండి.

జన్మభూమికి జేజేలు
ధర్మధాత్రికి జేజేలు
కర్మ సాక్షికి జేజేలు
ముత్యాల మాతకు జేజేలు
భాగ్యాల భారతికి జేజేలు
సత్యం, న్యాయాల సమరస భూమికి జేజేలు

- గేయంలోని ' ్మ ' ' ్య ' వత్తుల పదాలను గుర్తించండి. జాబితాను తయారు చేయించండి. సొంతవాక్యాలు చెప్పించండి.

మర్మము, రుక్మిణి, సన్మానం, ఆత్మ, పద్మిని, కాత్యాయిని, ఆరోగ్యం, పద్యము, అభ్యున్నతి, వాత్సల్యము, ఆచార్యులు.

- పై పదాలతో ఉక్తలేఖనం చెప్పండి. వాక్యాలు రాయించండి. చదివించండి. విద్యార్థులను సరిచూసుకోమనండి.

# సంయుక్తాక్షర పదాలు – వాక్య నిర్మాణం
# ( ్బ , ్ళ వత్తులు)

**TEACHER SHEET: 67** **Day: 67**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి. వారిని పలకరించండి.
- పిల్లలు 'దీపావళి' పండుగ లేదా ఏదేని పండుగ ఎలా జరుపుకుంటారో అడగండి. చెప్పించండి. అభినందించండి.
- కింది గేయాన్ని నల్లబల్ల పై రాయండి. చదివి వినిపించండి. చెప్పించండి.

| |
|---|
| దీపావళి పండుగ వచ్చింది<br>గర్భ గుళ్ళో కెళ్ళాము<br>దేవుని కాళ్ళకు మొక్కాము.<br>కొబ్బరికాయ కొట్టాము<br>కొబ్బరి నీళ్ళు త్రాగాము<br>సద్బుద్ధితో యింటికి వచ్చాము<br>మందు గుళ్ళు సామాగ్రి తెచ్చాము.<br>ఆర్భాటముగా కాల్చాము. |

- పై గేయంలోని వాక్యాలను చదివించండి.
- ' ్బ ', ' ్ళ ' ఒత్తులు గల వాక్యాలను నల్లబల్ల పై రాయండి. గుర్తింపజేయండి. చెప్పించండి.

  ' ్బ ', ' ్ళ ' ఒత్తు పదాలను గుర్తింపజేయండి. పదాలను నల్లబల్ల పై రాయండి.

  ఉదా: గర్భగుడి, దేవుని కాళ్ళకు, కొబ్బరి నీళ్ళు, సద్బుద్ధి....

- గుర్తించిన పదాలతోపాటు మరికొన్ని పదాలను నల్లబల్ల పై రాయండి. చదివించండి.
- పదాలు లేదా చిన్న చిన్న వాక్యాలు ఉక్తలేఖనంగా చెప్పండి. సరిచేసుకోమనండి.

# సంయుక్తాక్షర పదాలు – వాక్య నిర్మాణం
# (' ్గ ' ' ్త ' , ' ్డ ' వత్తులు)

**TEACHER SHEET: 68** **Day: 68**

---

<u>ఉపాధ్యాయులకు సూచనలు</u>:

- పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి.
- పిల్లలను పలకరించండి.
- పిల్లలతో వారి దినచర్య గురించి చర్చించండి.
- ఈ క్రింది సన్నివేశాన్ని నల్లబల్ల పై రాయండి. చదివి వినిపించండి.

| |
|---|
| దుర్గ టి.వి లో వార్తలు విన్నది. బస్తా పుస్తకాలతో పోస్టాఫీసుకు వెళ్ళింది.<br>కార్డులు, మనియార్డరు ఫారం కొన్నది<br>మార్గంలో అరకిలో డాల్డా, ' ఖడ్గం' వార్తాపత్రిక కొన్నది. |

- పై సన్నివేశ వాక్యాలను పిల్లలచేత చదివించండి. తిరిగి చెప్పించండి.
- పై వాక్యాలలో ' ్గ ' ' ్త ' , ' ్డ ' వత్తులు ఉన్న పదాలను గుర్తింపచేయండి.
  రాయించండి.
- మరికొన్ని పదాలను రాయించండి. సొంతమాటల్లో చెప్పించండి. రాయించండి.

ఉదా: వాస్తవము, రుధిరోద్గారి, రక్తసిక్తము, సద్గురువు, వర్గము,
ఫల్గుణుడు, గోల్డు, వార్డెను, ఆర్డరు, బోర్డు
భర్త, అగడ్త, పొగడ్త

- పై పదాలను ఉక్తలేఖనం ఇవ్వండి. విద్యార్థులను సరిచూసుకోమనండి.

# సంయుక్తాక్షరాలు – పునశ్చరణ (మొత్తం)

**TEACHER SHEET:69** **Day:69**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

– విద్యార్థులందరినీ గుండ్రంగా కూర్చోబెట్టండి.

– పలకరించండి. మాట్లాడించండి.

– పిల్లలకు తెలిసిన జాతీయ పండుగల పేర్లు చెప్పమనండి. అభినందించండి.

– కింది అంశాన్ని నల్లబల్ల పై రాయండి. చదివి వినిపించండి.

ఆరోజు జనవరి **26**. గణతంత్ర దినోత్సవం. ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, యాజమాన్య కమిటీ సభ్యులు, గ్రామసర్పంచ్ అందరూ పాఠశాలకు వచ్చారు. అక్కడ ప్రధానోపాధ్యాయులు దుర్గారావు గారు జాతీయ జెండాను ఎగుర వేశారు. విద్యార్థులు సంయుక్త, త్రివేణి, గాయత్రి, విశిష్ఠ, త్రివిక్రమ్ జాతీయగీతం పాడారు.

– పై పేరాలోని సంయుక్తాక్షర పదాలను గుర్తింపజేయండి.

ఉదా: గణతంత్ర దినోత్సవం, ఉపాధ్యాయులు, విద్యార్థులు,
గ్రామస్తులు, యాజమాన్య కమిటీసభ్యులు, గ్రామసర్పంచ్

– పై పదాలను చదివి వినిపించండి. పిల్లలతో చదివించండి.

– మరికొన్ని సంయుక్తాక్షర పదాలను చేర్చి నల్లబల్లపై రాయండి. చదివి వినిపించండి. చెప్పించండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| కార్తీక | మార్చి | సంయుక్త | దుర్గారావు | వస్తువులు | |
| కళ్యాణం | జట్కాబండి | త్రివేణి | త్రివిక్రమ్ | కర్పూరం | |
| గుడ్లగూబ | పొట్లకాయ | వశిష్ఠ, | ఎడ్లబండి | సర్కసు | పుష్యమి |

– పై పదాలను చెప్పండి. చూసి రాసినా అనుమతించండి. సరిచేసుకోమనండి

# చిన్న పేరాలు – అభ్యాసాలు
# భాషా భాగాలు – నామవాచకాలు గుర్తించుట

**TEACHER SHEET:70** **Day:70**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి. పలకరించండి
- పిల్లలతో వారికి తెలిసిన కథలు చెప్పించండి.
- కింది సన్నివేశాన్ని నల్లబల్ల పై రాయండి. వినిపించండి. పిల్లలతో మాట్లాడించండి.
- పై పేరాలో వాక్యాలను గుర్తింపజేసి చెప్పించండి.

| |
|---|
| రాము, రహీం, రాబర్ట్ తోటకు వెళ్ళారు. జామ, సపోట, అరటిపండ్లు కోశారు. మల్లి, గులాబి, చేమంతి పూలను సేకరించారు. ఇంటికి వచ్చి వనజ, విజయ్, డేవిడ్ లకు పండ్లు ఇచ్చారు. శాంతి, కరుణ లకు పూలు పంచారు. |

నల్లబల్ల పై రాయండి. పిల్లలతో చదివిచండి.

ఉదా: **1.** రాము, రహీం, రాబర్ట్ తోటకు వెళ్ళారు.
**2.** జామ, సపోట, అరటి పండ్లు కోశారు.

- పేర్లను తెలుపు పదాలను "నామవాచకం" అంటారని చెప్పండి. మరికొన్ని పేర్లు చెప్పించండి–

  నల్లబల్ల పై రాసిన వాక్యాలతో మరికొన్ని పేర్లు చెప్పించండి.

- నల్లబల్ల పై రాసిన వాక్యాలకు మరికొన్ని వాక్యాలు జతచేసి రాయండి. చదివి వినిపించండి. పిల్లలతో చదివించండి.

ఉదా:

| | |
|---|---|
| **1.** తోటకు వెళ్ళారు. | **2.** పండ్లు కోశారు. |
| **3.** పూలు సేకరించారు | **4.** బలపాలు పంచారు. |
| **5.** రాజమండ్రి వెళ్ళారు. | **6.** పుస్తకం చదివాడు |
| **7.** ఉత్తరం రాశాడు. | **8.** ఢిల్లీ వెళ్ళాడు. |
| **9.** సినిమా చూశాడు. | **10.** గుడికి వెళ్ళాడు. |

- పై వాక్యాలలో కొన్నింటిని ఉక్తలేఖనంగా చెప్పండి. రాసిన తరువాత సరిచేసుకోమనండి.

# చిన్న పేరాలు – అభ్యాసాలు
# భాషా భాగాలు – సర్వనామాలు

**TEACHER SHEET:71** **Day:71**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి. పలకరించండి
- పిల్లలతో వారి కుటుంబం గురించి మాట్లాడించండి.
- కింది పేరాను నల్లబల్ల పై రాయండి. చదివి వినిపించండి. పిల్లలతో మాట్లాడించండి.

| |
|---|
| రామయ్యది చిన్న కుటుంబం. అతని భార్య పేరు సీత. ఆమె చాలా మంచిది. వారికి ఇద్దరు పిల్లలు. అబ్బాయి పేరు తేజ. ఇతడు కర్నూలులో చదువుతున్నాడు. అమ్మాయి పేరు పూజ. ఈమె ఊరి బడిలో చదువుతున్నది. ఒక రోజు అందరు కలసి తోటకు వెళ్ళారు. అక్కడ రకరకాల పండ్లు తిన్నారు. అవి చాలా తియ్యగా ఉన్నాయి. |

- పై పేరాలో మొదటి రెండు వాక్యాలు పిల్లలతో గుర్తింప జేసి చెప్పించండి.
- నల్లబల్ల పై ఆ వాక్యాలు రాయండి. పిల్లలతో చదివించండి.

ఉదా: **1.** రామయ్యది చిన్న కుటుంబం **2.** అతని భార్య పేరు సీత

- ఈ రెండు వాక్యాలలో ' పేరు' కు బదులుగా వాడబడిన పదాన్ని గుర్తింపచేసి నల్లబల్ల పై రాయండి.

ఉదా: 1. రామయ్య ⟶ అతని

- పేర్లకు బదులుగా వాడే పదాలను ' సర్వనామాలు' అంటారని తెలపండి.
- పై పేరాలో ఉండే సర్వనామ పదాలు గుర్తింపజేయండి. వాటికి మరికొన్ని సర్వనామాలు జతచేసి రాయండి. పిల్లలతో చదివించండి.

| |
|---|
| అతని, ఆమె, వారికి, ఇతడు, ఈమె, అందరు, అక్కడ, అవి, ఇవి, వీరు, కొందరు, మనం, మీరు, అది, ఇది........ |

– కింది వాక్యాలు నల్లబల్ల పై రాసి, పిల్లలతో చదివించండి.

1. అతని భార్య పేరు సీత   2. ఆమె చాలా మంచిది.   3. వారికి ఇద్దరు పిల్లలు.

4. ఇతడు కర్నూలులో చదువుతున్నాడు.   5. ఈమె బడిలో చదువుతున్నది.

6. వారు తోటకు పెళ్ళారు.   7. అది చాలా పెద్దది.   8. ఇది చాలా చిన్నది.

9. మీరు రావచ్చు.   10. అందరు వచ్చారు.

– పై వాక్యాలలో కొన్ని వాక్యాలు ఉక్తలేఖనం చెప్పండి.

– రాసిన తరువాత సరిచేసుకోమనండి.

# చిన్న పేరాలు – అభ్యాసాలు
# భాషా భాగాలు – క్రియలు

**TEACHER SHEET:72** **Day:72**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

– పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి. పలకరించండి

– పిల్లలతో వారు ఇంటివద్ద చేసే పనులు గూర్చి మాట్లాడించండి. అభినందించండి.

–ఈ క్రింది పేరాను నల్లబల్ల పై రాయండి. చదివి వినిపించండి. పిల్లలతో మాట్లాడించండి.

| |
|---|
| రామయ్య తోటకు వెళ్లాడు. పొలం దున్నాడు. మామిడి మొక్కలు నాటాడు. ఎరువు వేశాడు. పాదులు చేశాడు. నీరు పెట్టాడు. కలుపు తీశాడు. మొక్కలు పెరిగి పెద్దవయ్యాయి. కాయలు కాశాయి. రామయ్య కాయలు కోశాడు. సంతకు తీసుకు వెళ్ళాడు. వాటిని అమ్మాడు. |

– పై పేరాలోని వాక్యాలను పిల్లలతో గుర్తింపజేసి, చెప్పించండి.

– నల్లబల్ల పై వాక్యాలు రాయండి. పిల్లలతో చదివించండి. రామయ్య చేసిన పనులను పిల్లలతో చెప్పించండి.

ఉదా: **1.** రామయ్య తోటకు వెళ్లాడు.
**2.** పొలం దున్నాడు.

– వాక్యాలలోని చివరి పదాలను పిల్లలచే గుర్తింపజేసి, నల్లబల్ల పై రాయండి.

ఉదా: పెళ్ళాడు,  చేశాడు, దున్నాడు, నాటాడు, పేశాడు........

– 'పనిని' తెలియజేసే పదాలను 'క్రియ' అంటారని తెలపండి.

– పై పేరాలో ఉండే క్రియ పదాలను గుర్తింపజేయండి. వాటికి మరికొన్ని ' క్రియ' పదాలు
జతచేసి రాయండి. చదివించండి.

| | | | | |
|---|---|---|---|---|
| పెళ్ళాడు, | దున్నాడు, | నాటాడు, | పేశాడు, | చేశాడు, |
| పెట్టాడు, | తీశాడు, | కాశాయి, | కోశాడు, | అమ్మాడు. |

– కింది వాక్యాలు నల్లబల్ల పై రాసి, పిల్లలతో చదివించండి.

| | | |
|---|---|---|
| **1.** తోటకు పెళ్లాడు. | **2.** పొలం దున్నాడు. | **3.** మొక్కలు నాటాడు. |
| **4.** ఎరువు పేశాడు. | **5.** పాదులు చేశాడు | **6.** నీరు పెట్టాడు. |

– పై వాక్యాలలో కొన్ని ఉక్త లేఖనంగా చెప్పండి. సరిచేసుకోమనండి.

# చిన్న పేరాలు – అభ్యాసాలు
# భాషా భాగాలు – విశేషణాలు

**TEACHER SHEET:73** **Day:73**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

– పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి. పలకరించండి

– పిల్లలతో వారు చేసిన ప్రయాణం గూర్చి మాట్లాడించండి. అభినందించండి.

– కింది సన్నివేశాన్ని నల్లబల్ల పై రాయండి. చదివి వినిపించండి. పిల్లలతో మాట్లాడించండి.

| |
|---|
| రజిత, డేవిడ్, అంజలి, శ్రీను అమరావతి నగరానికి విహారయాత్రకు వెళ్ళారు. అది చాల అందమైన ప్రదేశం. అక్కడ ఎత్తైన రాజగోపురం ఉంది. ఇక్కడ కృష్ణానది ప్రవహిస్తున్నది. అది చాలా పొడవైనది. నది ఒడ్డున పచ్చని పొలాలు ఉన్నాయి. పొలాల్లో రకరకాల పంటలు పండిస్తున్నారు. వీటన్నిటిని పిల్లలు చూశారు. వారు ఆనందంతో గంతులు వేశారు. |

– పై పేరాలోని రెండవ, మూడవ వాక్యాలను గుర్తింపచేసి, చెప్పించండి.

– ఆ వాక్యాలను నల్లబల్ల పై రాయండి. పిల్లలతో చదివించండి.

ఉదా: **1.** అది చాల అందమైన ప్రదేశం.

**2.** అక్కడ ఎత్తైన రాజగోపురం ఉంది.

– పై రెండు వాక్యాలను గూర్చి మాట్లాడించండి.

ఉదా: 1. ప్రదేశం ఎలా ఉంది?

2. రాజగోపురం ఎలా ఉంది?

– ఈ వాక్యాలలో అందమైన, ఎత్తైన పదాలను ' విశేషణాలు' అంటారని తెలియచేయండి.

– పై పేరాలో ఉన్న ' విశేషణ" పదాలను గుర్తింపజేసి నల్లబల్ల పై రాయండి. చదివించండి. మరికొన్ని పదాలను జతచేసిరాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| అందమైన, | ఎత్తైన, | పొడవైన, | పచ్చని, | ఆనందంతో, | వేగంగా, |
| తీయని, | వేడిగా, | చల్లగా, | గొప్ప, | చిన్న, | పెద్ద |

– కింది వాక్యాలను నల్లబల్ల పై రాయండి. చదవండి, పిల్లలచే చదివించండి.

1. అది అందమైన ప్రదేశం
2. ఎత్తైన రాజగోపురం
3. పొడవైన నది
4. పచ్చని పొలాలు
5. ఆనందంతో గంతులు వేశారు.
6. రైలు వేగంగా వెళ్ళింది.

– పై వాక్యాలలో ఏవైనా కొన్ని వాక్యాలను ఉక్తలేఖనంగా రాయించండి. సరిచేసుకోమనండి.

# విరామ చిహ్నాలు – అభ్యాసాలు
# వాక్యాంత బిందువు (ఫుల్ స్టాప్) (.)
# స్వల్ప విరామ చిహ్నం (కామా) (,)

**TEACHER SHEET: 76** **Day:76**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

– పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి.

– పిల్లలతో పూర్తి అయిన, పూర్తి కాని వాక్యాలు చెప్పించండి.

– పిల్లలతో మాట్లాడించండి.

| | |
|---|---|
| నేను క్రికెట్ | నేను క్రికెట్ ఆడతాను. |
| నాకు కోహ్లీ, ధోనీ | నాకు కోహ్లీ, ధోనీ అంటే ఇష్టం. |
| మాతోట పూలు | మా తోటలో బంతి, చేమంతి, గులాబీలు ఉన్నాయి. |

– పై వాక్యాలను నల్లబల్ల పై రాయండి.

– పిల్లలతో చదివించండి. రాయించండి. తేడాను గమనింపచేయండి.

ఉదా: నేను క్రికెట్ (ఈ వాక్యం పూర్తి కాలేదు).

నేను క్రికెట్ ఆడతాను. (పూర్తి అయ్యింది. అర్థం ఉంది).

– వాక్యం పూర్తి అయిన తర్వాత (ఫుల్ స్టాప్) వాక్యాంత బిందువు (.) ఉంచాలని చెప్పండి.

– పదాల మధ్య కొంచెం విరామం ఇచ్చినపుడు ఆ పదాల మధ్య (కామా) స్వల్ప విరామ చిహ్నం (,) ఉంచాలని చెప్పండి.

ఉదా: బంతి, చేమంతి, గులాబీ

- నేను పెళ్ళాను.
- ఆవుపాలు ఇచ్చింది.
- పాల నుండి పెరుగు, మజ్జిగ, కోవా, పెన్న, నెయ్యి వస్తాయి.
- నాదగ్గర బలపం, పెన్ను, పెన్సిలు ఉన్నాయి.

– ఇటువంటి వాక్యాలతో విద్యార్ధులచే (.) (,) ఉంచి అభ్యసనం చేయించండి.

పిల్లలనే సరిచూసుకోమనండి.

– చిన్న పేరాలతో మరింత అభ్యసనం కల్పించండి.

# విరామ చిహ్నాలు – అభ్యసనాలు
## ప్రశ్నార్థక చిహ్నం ?

**TEACHER SHEET: 77** **Day:77**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి.
- పిల్లలతో మాట్లాడించండి. మాట్లాడండి
- పిల్లల్ని ప్రశ్నించండి. జవాబులు రాబట్టండి.
- ప్రశ్నలు అడిగినపుడు ప్రశ్నార్థక పదాలు నల్లబల్ల పై రాయండి. జవాబులు కూడా రాయండి

| | |
|---|---|
| ఉదా: రామూ! నిన్న బడికి ఎందుకు రాలేదు.<br>(ప్రశ్నార్థకపదం) – ఎందుకు<br>ఎందుకు, ఎప్పుడు, ఏమిటి, ఎంత, ఎలా, ఎంతమంది, ఎన్ని, ఎక్కడ పదాలు నల్ల బల్ల పై రాయండి. | ఊరెళ్ళానండి |

- ప్రశ్నార్థక పదాలు నల్లబల్ల పై రాయండి.
- పై పదాలను ఉపయోగించి రాసిన ప్రశ్నల తర్వాత (?) గుర్తు ఉంచాలని చెప్పండి.
- పై క్రమంలో ఫుల్ స్టాప్, కామాల పునశ్చరణ చేయండి.

| |
|---|
| నా పేరు జోషిక . సాయంత్రం బడి వదిలారు. అమ్మతో మార్కెట్ కు వెళ్లాను. అమ్మ కూరలు కొన్నది. రిక్షా కి పదిరూపాయలు ఇచ్చింది. కూరలు ఫ్రిజ్‌లో ఉంచాను. |

- పై సన్నివేశం నల్లబల్ల పై రాయండి.
- పిల్లలతో ప్రశ్నలు తయారు చేయించండి.

  ఉదా: బడి <u>ఎప్పుడు</u> వదిలారు?

- ప్రశ్నా పదాన్ని గుర్తింపచేయండి . ప్రశ్న చివర (?) గుర్తు ఉంచమనండి.
- మరిన్ని ప్రశ్నలు రాయమనండి. ప్రశ్నార్థకం ఉపయోగించి అభ్యసనం కల్పించండి.

# విరామ చిహ్నాలు – అభ్యసనాలు
## ఆశ్చర్యార్ధకం !

**TEACHER SHEET: 78** **Day:78**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

– పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి.

– పిల్లలతో మాట్లాడించండి.

–వారిని సంబోధిస్తూ, అధ్భుతమైన, ఆశ్చర్యకరమైన కధలను వినిపించండి.

– ఈ క్రింది సన్నివేశాన్ని నల్లబల్ల పై రాయండి.

| |
|---|
| మా బడి పిల్లలతో మంగినపూడి కి బయలుదేరాం. బస్సు ఆగగానే ఒక్కసారిగా పిల్లలందరు వావ్ ! అంటూ సంతోషంగా దూకారు. అమ్మో ! ఎన్ని నీళ్ళో అంది కరిష్మా. అబ్బో ! ఎంత పెద్ద అలో అంటూ ఆశ్చర్యపోయింది సాత్విక. టీచర్ ! నన్ను పట్టుకోండి అంది భువన. ఓహ్ ! ఎంత బాగుందో అంటు అందరం పరుగులు తీశాం. |

– పై సన్నివేశంలో సంతోషం, ఆశ్చర్యం, భయం కలిగించే పదాలను పిల్లలకు పరిచయం చేయండి.

– సంబోధనా పదాలను గుర్తింపచేయండి.
ఉదా: టీచర్ ! ఆహ్! ఓహో! వావ్ ! అబ్బో !

– ఆశ్చర్యం భయం, సంతోషం, సంబోధనా పదాల తర్వాత ఆశ్చర్యార్ధకం (!) వుంచాలని విద్యార్ధుల కు అవగాహన కల్గించండి.

– ఆశ్చర్యార్ధక పదాల జాబితా తయారు చేయండి.

| ఉదా: | కదా! | అంతే ! | రామ్మా ! | లేమ్మా ! | పోరా ! |
|---|---|---|---|---|---|
| | రారా! | ఓహోహో! | ఆహాహా ! | అమ్మో! | అబ్బో! అయ్యో! |

– విద్యార్ధులు ప్రతిరోజూ వాడే పదాలను గుర్తుచేయండి.

# విరామ చిహ్నాలు – అభ్యసనాలు
# పునశ్చరణ

**TEACHER SHEET: 79** **Day:79**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

– పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి.

– పిల్లలతో విరామ చిహ్నాల గురించి మాట్లాడించండి

– విరామ చిహ్నాలు లేకపోతే వచ్చే సమస్యల గురించి అవగాహన కల్పించండి

| |
|---|
| లక్ష్మి, తేజ, సాయి తోటకు వెళ్లారు. అక్కడ మామిడి, జామ, సపోట చెట్లు ఉన్నాయి. తేజ కోతిని చూసి కోతిబావా! నాకో పండు ఇవ్వవా? అని అడిగింది. కోతి తియ్య తియ్యగా, పుల్ల పుల్లగా వున్న కాయను ఇచ్చింది. అబ్బ ! ఎంత బాగుందో ! అన్నది తేజ |

– పై సన్నివేశంతో పిల్లలకు విరామ చిహ్నాలు పునశ్చరణ చేయించండి.

– ప్రశ్నార్ధక పదాలు, ఆశ్చర్యార్ధక పదాలు పునశ్చరణ చేయించండి.

# విరామ చిహ్నాలు – అభ్యసనాలు
# పునశ్చరణ

**TEACHER SHEET: 80** **Day:80**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

– పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి.

– పిల్లలతో విరామ చిహ్నాల గురించి మాట్లాడించండి

– (.) (,) (?) (!) గుర్తులపై పునశ్చరణ చేయండి.

| |
|---|
| అబ్బా! నువ్వు చెప్పినట్లే చేశాకదా! మళ్ళీ నన్ను అంటావేం? అన్నాడు రైతు. ఓహోహో! చెరకులు, పేరుశనక్కాయలు నీవా చెత్తా, చెదారం నాదా ! వద్దు బాబోయ్ వద్దు ! అంటూ ఎలుగుబంటి పరుగెత్తింది. |

– పై సన్నివేశాన్ని పరిశీలింపచేయండి. విద్యార్థులచే చదివించండి.

– విరామ చిహ్నాలను పునశ్చరణ చేయించండి.

ఉదా:-

| | |
|---|---|
| ఆశ్చర్యార్థక పదాలు | :అబ్బా ! ఓహోహో ! |
| స్వల్ప విరామ చిహ్నం | :చెరకులు, పేరుశనక్కాయలు, చెత్తా, చెదారం |
| వాక్యాంత బిందువు | : వాక్యం చివరలో |
| ప్రశ్నార్థకం | :మళ్ళీ నన్ను అంటావేం? |

– ప్రశ్నార్థక పదాలను పునశ్చరణ చేయించండి – వాటిని ఉపయోగించి ప్రశ్నలు తయారు చేయండి.

ఉదా: ఎప్పుడు, ఎక్కడ, ఎలా, ఎందుకు,
ఎంత, ఎవరు, ఎందరు, ఏమిటి.

# చిన్న పేరాలు – అభ్యాసాలు

**TEACHER SHEET: 81** **Day:81**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి. పలకరించండి.
- పిల్లల తో వారికి తెలిసిన కధను చెప్పించండి. అభినందించండి.
- కింది కధను నల్లబల్ల పై రాయండి. వినిపించి, పిల్లలతో మాట్లాడించండి.

ఒక రోజు కుందేలు ఊయల ఊగుతోంది. ఎలుగుబంటి వచ్చి కుందేలును తోసేసింది. కుందేలు ఏడుస్తూ ఎలుకలకు చెప్పింది. ఎలుకలు, ఎలుగుబంటి ఊగుతున్న, ఊయల తాళ్ళను కొరికేసాయి. అది కింద పడి ఏడ్చింది.

- పై కధలో వాక్యాలు గుర్తింపచేసి , చెప్పించండి. నల్లబల్ల పై రాయండి. పిల్లలతో చదివించండి.

ఉదా: 1. కుందేలు ఊయల ఊగుతోంది.
2. ఎలుగుబంటి వచ్చింది.

– నల్లబల్ల పై రాసిన వాక్యాలకు మరికొన్ని వాక్యాలు జతచేసి రాయండి. చదివి వినిపించండి.

– పిల్లలతో కింది వాక్యాలు చదివించండి.

| | | |
|---|---|---|
| **1.** కుందేలును తోసేసింది. | **2.** ఎలుగుబంటి వచ్చింది | **3.** కుందేలు ఏడ్చింది. |
| **4.** ఎలుకలకు చెప్పింది | **5.** తాళ్ళను కొరికేసాయి. | **6.** కిందపడిపోయింది |
| **7.** ఏనుగు పెద్ద జంతువు | **8.** సింహం అడవికి రాజు | **9.** బస్సు ఎక్కారు |

– పై వాక్యాలలో కొన్నింటిని ఉక్తలేఖనంగా చెప్పండి

– రాసిన తరువాత సరిచేసుకోమనండి.

# చిన్న పేరాలు – అభ్యాసాలు

**TEACHER SHEET:82** **Day:82**

---

ఉపాధ్యాయుల సూచనలు:

–పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి. పలకరించండి.

–పిల్లలతో వారికి తెలిసిన కథను చెప్పించండి. అభినందించండి.

–కింది కథను నల్లబల్ల పై రాయండి. వినిపించి, పిల్లలతో మాట్లాడించండి.

| |
|---|
| రంగాపురం లో ఒక పావురం ఉంది. తన పిల్లలతో హయిగా జీవిస్తోంది. చలికాలం వచ్చి, మంచుకురుస్తోంది. పిల్లలు చలికి వణికి పోతున్నాయి. పావురం అది చూసి, పుల్లలను పోగుచేసింది. మండుతున్న పుల్లను తెచ్చి చలిమంటను వేసింది. పిల్లలు చలి మంటను కాచుకున్నాయి. |

- పై కథలో వాక్యాలు గుర్తింపజేసి, చెప్పించండి. నల్లబల్లపై రాయండి. పిల్లలతో చదివించండి.

ఉదా: **1.** పిల్లలతో హయిగా జీవిస్తోంది. **2.**పుల్లలను పోగు చేసింది.

________________ ________________

– నల్లబల్లపై రాసిన వాక్యాలకు మరికొన్ని వాక్యాలు జత చేసి రాయండి. చదివించండి.

– కింది వాక్యాలు చదివి వినిపించండి. పిల్లలతో చదివించండి.

| | |
|---|---|
| **1.**రంగాపురం లో పావురం ఉంది. | **2.**హయిగా జీవిస్తోంది. |
| **3.**పుల్లలను పోగుచేసింది. | **4.**మండుతున్న పుల్లలను తెచ్చింది. |
| **5.**చలి మంటను కాచుకున్నాయి. | **6.**చలికి వణికి పోతున్నాయి. |
| **7.** చలి మంటను వేసింది. | **8.** నది తూర్పుదిక్కుకు ప్రవహిస్తున్నది. |
| **9.** రాజు పేటకు పెళ్ళాడు | **10.** తేజ ఆటలు ఆడాడు. |

- పై వాక్యాల లో కొన్ని వాక్యాలను ఉక్తలేఖనంగ చెప్పండి.
- పిల్లలు రాసిన తరువాత సరిచేసుకోమనండి.

# చిన్న పేరాలు – అభ్యాసాలు

**TEACHER SHEET:83** **Day:83**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి. పలకరించండి.
- పిల్లలతో వారు చేసిన ప్రయాణం గురించి మాట్లాడించండి.
- కింది సన్నివేశాన్ని నల్లబల్ల పై రాయండి. పిల్లలతో మాట్లాడించండి.

| |
|---|
| శాంతి, గౌరి, శీను, అంజి విజయవాడలో ఉంటారు. వీరు కైకలూరు వెళ్ళాలనుకున్నారు. ఆటో ఎక్కి రైల్వేస్టేషన్ కు వెళ్ళారు. రైలులో ప్రయాణించారు. కైకలూరులో దిగి రామారావు గారి ఇంటికి వెళ్ళారు. |

– పై పేరాలో వాక్యాలను గుర్తింపజేసి చెప్పించండి. నల్లబల్ల పై రాయండి. చదివించండి.

ఉదా: 1. విజయవాడలో ఉంటారు 2. కైకలూరులో దిగారు

3.______________________ 4.______________________

– నల్లబల్లపై రాసిన వాక్యాలకు మరిన్ని వాక్యాలు జతచేసి రాయండి. చదివించండి.

– కింది వాక్యాలు పిల్లలతో చదివించండి.

| |
|---|
| **1.** కైకలూరు వెళ్ళారు. **2.**ఆటో ఎక్కారు. **3.** రైలులో ప్రయాణించారు.<br>**4.** రైల్వేస్టేషన్ కు వెళ్ళారు. **5.** రామారావు గారి ఇంటికి వెళ్ళారు.<br>**6.** ఆటలు ఆడారు. **7.** పిల్లలు తోటకు వెళ్ళారు.<br>**8.** రజిత అన్నం తింటున్నది. |

- పై వాక్యాలలో ఏవైన కొన్ని వాక్యాలు ఉక్తలేఖనంగా రాయించండి.
- రాసిన తరువాత సరిచేసుకోమనండి.

# చిన్న పేరాలు – అభ్యాసాలు

**TEACHER SHEET:84** **Day:84**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి. పలకరించండి.
- పిల్లలతో మాట్లాడించండి.
- వారి ఇంట్లో ఎవరెవరు ఉంటున్నారో అడగండి.
- పిల్లలు చెప్పిన వాటిని వాక్యాలు గా రాయండి.

ఉదా: మా ఇంటిలో అమ్మ, నాన్న, నేను, చెల్లి ఉంటాము. మా తాత నాకు కధలు చెపుతారు.

- పిల్లలు చెప్పిన వాక్యాలను కలిపి చిన్న పేరాగా రాయండి. (నాలుగు లేదా ఐదు లైన్లు మించకుండా) పేరాను చదవండి. పిల్లలతో పలికించండి. ప్రశ్నలు అడగండి.
- కింది పేరాను నల్లబల్ల పై రాయండి.

| |
|---|
| మానాన్న వ్యవసాయం చేస్తారు. అమ్మ టైలరు పని చేస్తుంది.<br>నేను, చెల్లి బడికి వెళతాము. అమ్మ, నాన్న అంటే మాకు ఇష్టం. |

- పై పేరాను చదవండి. పలికించండి. ఏదైనా ఒక వాక్యాన్ని ఉక్తలేఖనం చెప్పండి. సరిచేసుకోమనండి.

# చిన్న పేరాలు – అభ్యాసాలు

**TEACHER SHEET:86** **Day:86**

---

ఉపాధ్యాయుల సూచనలు:

– పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి.
– పిల్లలను పలకరించండి. మాట్లాడించండి.
– సెలవులలో పిల్లలు ఏఏ ఊళ్ళు వెళ్ళారో అడగండి.
- కింది సన్నివేశాన్ని నల్లబల్లపై రాయండి. చదివి వినిపించండి.

| |
|---|
| అవినాష్ అమెరికాలో ఉద్యోగం. పెద్ద వ్యవసాయ శాస్త్రవేత్త. పల్లెలో తాతగారిని చూడాలని వచ్చాడు. ఒంటరి తాతను బీడు బారిన పొలాలను చూశాడు. బాధపడ్డాడు. తాతకు, రైతుకు తోడుగా నీడగా ఉన్నాడు. పల్లెలోనే స్థిరపడ్డాడు. |

- పై సన్నివేశంలోని వాక్యాలను పిల్లల చేత చదివించండి. తిరిగి చెప్పించండి.
- సన్నివేశపు నేపథ్యాన్ని వివరించండి. ప్రశ్నలు వేయండి. సమాధానాలు రాబట్టండి.

1. ప్రస్తుతం పల్లెల్లో ఎవరు ఉంటున్నారు?

2. అవినాష్ ఏ రంగానికి సంబంధించిన శాస్త్రవేత్త?

3. తాతయ్య ఒంటరిగా ఎందుకు ఉన్నాడు?

4. పై సన్నివేశంలో మూడవ వాక్యం ఏమిటి?

5. పొలాలు, వ్యవసాయం లేకపోతే పరిస్థితి ఏమిటి?

6. పై సన్నివేశంలోని జంటపదం ఏది?

- పై సన్నివేశం ద్వారా "పిల్లలు - పల్లెటూళ్ళ" గురించి చర్చింపచేయండి. ఉక్తలేఖనం ఇవ్వండి. చూసిరాసినా అనుమతించండి. సరిచేసుకోమని చెప్పండి.

# చిన్నపేరాలు–అభ్యాసాలు

TEACHER SHEET: 87 Day:87

---

ఉపాధ్యాయులకు సూచనలు:

–పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి.

– పిల్లలతో వారికి తెలిసిన కథను చెప్పించండి.

– కింది కథను నల్లబల్లపై రాయండి. వినిపించండి. పిల్లలతో మాట్లాడించండి.

| |
|---|
| అనగనగా కాకి, కోకిల ఒకే గూటిలో స్నేహంగా ఉండేవి. అవి గుడ్లు పెట్టి పిల్లల్నిచేశాయి. కాకి మేతకు వెళ్ళింది. పెద్ద తుఫాను వచ్చింది. గూడు పడిపోయింది. కాకికి గూడు కనబడక కావు కావు అని అరచింది. కోకిల కూ కూ అనిపాడింది. కాకి వచ్చి గూడు కట్టింది. హాయిగా నిదురించాయి. |

– పైకథలోవాక్యాలను గుర్తింపచేసి, చెప్పించండి. నల్లబల్లపై రాయండి. పిల్లలతో చదివించండి.

ఉదా:– 1. అనగనగా కాకి, కోకిల ఒకేగూటిలో స్నేహంగా ఉండేవి...

2. అవి గుడ్లు పెట్టి పిల్లల్నిచేశాయి.

- నల్లబల్లపై రాసిన వాక్యాలకు మరికొన్నివాక్యాలు జతచేసి రాయండి. చదివి వినిపించండి. పిల్లలతో చదివించండి.

ఉదా: 1. స్నేహంగా ఉండేవి. 2. గుడ్లుపెట్టి పిల్లల్నిచేశాయి.

3. కాకి మేతకు వెళ్ళింది. 4. పెద్ద తుఫాను వచ్చింది....

_______________ _________________

– పై వాక్యాలలో కొన్నింటిని ఉక్తలేఖనంగా చెప్పండి. రాసిన తరువాత సరిచేసుకోమనండి.

# చిన్నపేరాలు–అభ్యాసాలు

**TEACHER SHEET: 88** **Day:88**

---

**ఉపాధ్యాయులకుసూచనలు:**

**– పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి.**

**– వారిని పలకరించండి. మాట్లాడించండి.**

**– వారికి ఇష్టమైన పండ్ల పేర్లు చెప్పమనండి. వారు చూసిన పండ్ల చెట్ల గురించి చెప్పమనండి.**

**– వాటిని వాక్యాలుగా నల్లబల్లపై రాయండి.**

**ఉదా:– మాఇంటి దగ్గర మామిడి చెట్టు ఉంది.**

**దారి పోడవునా కొబ్బరి చెట్లు ఉన్నాయి.**

**– పిల్లలు చెప్పిన వాక్యాలను కలిపి చిన్న పేరాగా రాయండి (నాలుగు లేదా ఐదు లైన్లు మించకుండా) పేరాను చదవండి. పిల్లలతో పలికించండి.** ప్రశ్నలు అడగండి.

- కింది పేరాను నల్లబల్ల పై రాయండి.

| |
|---|
| నేను, శ్రీను తోటకు వెళ్ళాము. అక్కడ పూల చెట్లు ఉన్నాయి. పండ్ల చెట్లు ఉన్నాయి. చెట్ల కు నీళ్ళు పోశాము. పండిన కాయలు కోశాము. |

- పై పేరాను చదవండి. పిల్లలచే పలికించండి. చదివించండి. ఏదైనా ఒకటి లెదా రెండు వాక్యాలను ఉక్తలేఖనం చెప్పండి. సరిచేసుకోమనండి.

# చిన్నపేరాలు – అభ్యాసాలు

**TEACHER SHEET: 89** **Day:89**

---

**ఉపాధ్యాయులకుసూచనలు:**

**– విద్యార్థులందరినీ గుండ్రంగా కూర్చోబెట్టండి. పలకరించండి. మాట్లాడించండి.**

**– పిల్లలకు తెలిసిన చిన్న చిన్నకథలు చెప్పించండి. అభినందించండి.**

**– కింది సన్నివేశాన్ని నల్లబల్లపై రాయండి. చదివి వినిపించండి.**

| |
|---|
| **అనగనగా ఒక అడవి. అందులో ఒక పెద్ద చెట్టు. ఆ చెట్టుమీద ఒక చలాకీ ఉడత ఉంది. చెట్టు మీద పెద్ద పెద్ద కొమ్మలు ఎక్కిఅటు, ఇటు చెంగు చెంగున దూకుతుంది. అడవి అంతా సరదాగా తిరుగుతూ ఉంది.** |

**– పై సన్నివేశంలోని వాక్యాలను పిల్లలచేత చదివించండి. తిరిగి చెప్పించండి.**

**– ప్రశ్నలు వేయండి. సమాధానాలు రాబట్టండి.**

1. **అడవిలో ఏముంది?**

2. **చెట్టు మీద ఏమి ఉంది?**

3. **ఉడత ఏమి చేసింది?**

4. **పై పేరాలోఉన్నవిశేషణ పదాన్ని గుర్తించండి.**

**– పై సన్నివేశం లోని ఒకటి లేదా రెండు వాక్యాలను ఉక్తలేఖనం చెప్పించండి. చూసి రాసినా అనుమతించండి. సరిచేసుకోమనండి.**

# లేఖలు – అభ్యాసాలు

**TEACHER SHEET: 91** **Day:91**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

– పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి. పలకరించండి. మాట్లాడించండి.

– వారింట్లో పాత ఉత్తరాలు ఏమైనా ఉన్నాయేమో అడగండి.

– ఉత్తరాలు ఎవరెవరికిరాస్తామో అడగండి. నల్లబల్లపై రాయండి.

ఉదా: 1. ప్రధానోపాధ్యాయులకు
2. అధికారులకు
3. బంధువులకు
4. స్నేహితులకు

– మాదిరి లేఖను నల్లబల్లపై రాయండి. ఉత్తరం రాసే విధానాన్ని వివరించండి.

సానారుద్రవరం,
ది.**7-2-2017.**

గౌరవనీయులైన
తరగతి ఉపాధ్యాయునికి వ్రాయునది.

అయ్యా !

నాపేరు శ్రావణి. **5**వ తరగతి చదువుతున్నాను. ఈరోజు జ్వరం కారణంగా బడికి రాలేకపోతున్నాను. కావున సెలవు మంజూరు చేయవలసినదిగా కోరుచున్నాను.

ధన్యవాదములు.

ఇట్లు
డి.శ్రావణి,
రోల్.నం.15
5 వ తరగతి.

– ఉత్తరంను అవగాహనపరచి ప్రశ్నలు వేయండి. జవాబులు చెప్పించండి. నల్లబల్లపై రాయించండి.

ఉదా:– 1. ఉత్తరం ఏ తేదీన రాశారు?

2. ఉత్తరం ఎవరు రాశారు?

– పై లేఖ ఆధారంగా మాదిరి లేఖను రాయించండి. ప్రదర్శించండి.

# లేఖలు – అభ్యాసాలు

**TEACHER SHEET: 92** **Day:92**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి. పలకరించండి. మాట్లాడించండి.
- ఉత్తరంలో ఉండాల్సిన అంశాలు ఏమేమి ఉంటాయో అడగండి. నల్లబల్లపై రాయండి.

ఉదా: చిరునామా
తేది
ఎవరు రాస్తున్నారు ?
ఎవరికి రాస్తున్నారు ?
విషయం.

–మాదిరి లేఖను నల్లబల్లపై రాయండి. ఉత్తరం రాసే విధానాన్ని వివరించండి.

దామరపల్లి
8-2-2017

పూజ్యనీయులైన తాతయ్యగారికి వ్రాయునది.

మీ ఆరోగ్యం ఎలా ఉన్నది. క్రమం తప్పక మందులు వేసుకోండి. మాకు పరీక్షలు అయిపోయాయి. రెండు రోజులలో దసరా సెలవలు ప్రారంభమౌతాయి. సెలవలకు నేను మన ఊరికి రావాలనుకుంటున్నాను. నాయనమ్మను అడిగానని చెప్పండి.

నమస్కారములు.

ఇట్లు
మీ మనవడు
కె. గోవర్ధన్,
దామరపల్లి

– ఉత్తరం లోని అంశాలను అవగాహన పరచి ప్రశ్నలు వేయండి. జవాబులు చెప్పించండి. నల్లబల్ల పై రాయించండి.

- – ఉత్తరం ఎవరికి రాశారు ?
- – ఏమని రాశారు ?
- – ఏ తేదీన రాశారు ?

– పై లేఖ ఆధారంగా మాదిరి లేఖను రాయించండి. ప్రదర్శించండి.

# ఆహ్వానపత్రిక

**TEACHER SHEET: 93** **Day:93**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి. పలకరించండి. మాట్లాడించండి.
- పిల్లలతో రకరకాల లేఖల గురించి మాట్లాడండి.
- పిల్లలతో ఇటీవలి కాలంలో వారికి వచ్చిన శుభలేఖల గురించి మాట్లాడించండి.

ప్రశ్నలు అడగండి.

జవాబులు చెప్పించండి. నల్లబల్ల పై రాయండి.

ఉదా: 1. జరిగే కార్యక్రమం ఏమిటి?
2. ఆహ్వానించే వారు ఎవరు?
3. కార్యక్రమం ఏ తేదీన జరుగుతుంది.
4. కార్యక్రమం ఏ సమయంలో జరుగుతుంది?

- కింది మాదిరి ఆహ్వానపత్రికను నల్లబల్ల పై రాయండి. చదివి వినిపించండి.

శ్రీరస్తు శుభమస్తు

దీ.20.04.2017 న మా స్వగృహం లో జరిగే "ధ్యానం – ఆరోగ్యం" అవగాహన కార్యక్రమానికి మీకిదే మా ఆహ్వానం.

ప్రఖ్యాత యోగ నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొని సూచనలిస్తారు. కావున మీరు మీ కుటుంబ సభ్యులతో సహా హాజరు కావలసిందిగా కోరుచున్నాము.

సమయం: ఉ: 7 గంటలు
ఫలహారం : ఉ.**9.00** గంటలు

తూరి రామాంజనేయులు,
డోర్.నం: **20.16.,** బి.కె.సముద్రం.

– పై ఆహ్వాన పత్రిక ఆధారంగా ప్రశ్నలు అడగండి. జవాబులు చెప్పించండి.

నల్లబల్ల పై రాయండి.

– పై ఆహ్వానపత్రికలో విషయాన్ని, చిరునామాను మార్చి మరొక ఆహ్వానపత్రికను విద్యార్థులతో రాయించండి. ప్రదర్శించండి.

# సంభాషణలు – అభ్యాసాలు

**TEACHER SHEET: 94** **Day:94**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి. పలకరించండి. మాట్లాడించండి.
- పిల్లలతో ఏదైనా కథ చెప్పించండి. దానిలోని పాత్రలను ఒక్కో పిల్లవానికి కేటాయించి వారితో చెప్పించండి. సంభాషణ రూపంలో నల్లబల్ల పై రాయండి.

ఉదా: ఆవు : ఆహా ! ఈ అడవిలో గడ్డి భలే రుచిగా ఉంది. ప్రతిరోజూ ఇక్కడికే మేతకు రావాలి.

పులి: ఆగు! ఎవరునీవు ? ఎందుకొచ్చావు?

ఆవు: (భయపడుతూ) మేతకు వచ్చాను మహారాజా ! మీరు వద్దంటే తిరిగివెళ్ళిపోతాను.

పులి: ...... నిన్నెందుకు వెళ్ళనిస్తా...

.......................................................

- పై సంభాషణను పిల్లలతో పొడిగింపచేయండి. నల్లబల్లపై రాయండి.
- పిల్లలను జట్లుగా చేసి – ఒక్కొక్క జట్టుకు ఒక్కోకథను కేటాయించి సంభాషణ రూపంలో చెప్పించండి.

# సంభాషణలు – అభ్యాసాలు

**TEACHER SHEET: 95** **Day:95**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి. పలకరించండి. మాట్లాడించండి.
- పిల్లలతో "ఆటలు – వ్యాయామం" అనే అంశం గురించి మాట్లాడించండి.
- కింది సంభాషణను నల్లబల్ల పై రాయండి.

విజయ టీచర్ : పిల్లలూ ! ఈ రోజు మనం ఆరోగ్య విద్యను గురించి తెలుసుకుందాం. ముందుగా ఆరోగ్యంగా ఉండాలంటే ఏం చేయాలో చెప్పండి.

ప్రవీణ్ : వ్యాయామం చేయాలి టీచర్!

విజయ టీచర్ : బాగా చెప్పావు ప్రవీణ్. ఇంకా ఏం చెయ్యాలో చెప్పండి.

ప్రవీణ్ : రోజూ స్నానం చేయాలి టీచర్!

విజయటీచర్ :అవును. మనం ఆరోగ్యంగా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత అవసరం. ఇంకా మనం ఏమి చేయాలో చెప్పండి.

హేమ : మంచి ఆహారం తినాలి........

- పై సంభాషణను పిల్లలతో పొడిగింపజేయండి. నల్లబల్ల పై రాయండి.
- పై సంభాషణ చెప్పించడానికి తరగతిగదిలో విద్యార్థులకు పైన ఇచ్చిన పాత్రలు కేటాయించండి. వారితో కూడా పై విధంగా చేయించండి.
- పిల్లలను జట్లుగా విడగొట్టి – ఒక్కొక్క జట్టుకు ఒక్కోకథను కేటాయించి సంభాషణ రూపంలో చెప్పించండి.

# గేయకధ – అభ్యాసాలు

**TEACHER SHEET: 96** **Day:96**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

– విద్యార్థులను గుండ్రంగా కూర్చోబెట్టండి. పలకరించండి. మాట్లాడించండి.

– పిల్లలకు వచ్చిన కధలను చెప్పించండి. కధలను గేయ రూపంలో పాడితే ఎలా ఉంటుందో అడగండి.

– కింది గేయ కధను నల్లబల్ల పై రాయండి. పాడి వినిపించండి. పిల్లలతో పాడించండి.

| |
|---|
| కొంగతల్లి ఒకనాడు అడవికి విచ్చేసింది. |
| నక్క బావ ఎదురవగా కుశల ప్రశ్నలడిగింది |
| నక్క బావ సంతసించి విందుకు కొనిపోయింది. |
| పాయసాలు, అతిరసాలు, బొబ్బట్లు, బూరెలు |
| తేనెలూరు జామ పండ్లు, నోరూరగ నేతిలడ్లు. |
| కడుపారా తిన్నారు. సంతసంగ గడిపినారు. |

– పై గేయాన్ని లయబద్ధం గా పాడించండి.

– పై గేయంలోని వాక్యాలను ఉక్తలేఖనం చెప్పండి. చూసిరాసినా అనుమతించండి.

– సొంతంగా సరిచూసుకోమని చెప్పండి.

– గేయం ఆధారంగా ప్రశ్నలు అడగండి. జవాబులు చెప్పించండి.

ఉదా: నక్కబావకు ఎవరు ఎదురయ్యారు?

– గేయం ఆదారంగా వాక్యాల లోని ఖాళీలను పూరింపచేయండి.

ఉదా: కొంగబావ ఒకనాడు ______ విచ్చేసింది.

# పద్యం –అభ్యాసాలు

**TEACHER SHEET: 97** **Day:97**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి. పలకరించండి. మాట్లాడించండి.
- పిల్లలకు తెల్సిన పద్యాలు పాడించండి. అభినందించండి.
- కింది పద్యాన్ని నల్లబల్ల పై రాసి వినిపించండి. లయబద్దంగా పాడండి.

  పాడించండి. పద్యభావాన్ని సొంతమాటల్లో చెప్పండి.

| |
|---|
| తనవారులేని చోటను<br>జనువించక లేని చోట, జగడము చోటన్<br>అనుమానమైన చోటను<br>మనుజున కట నిలువదగదు మహిలో సుమతీ!<br><br>భావం: తన మంచిని కోరే ఆత్మీయులు లేని చోటను,<br>తనమాట చెల్లుబడి  కాని చోటను,<br>గొడవజరిగే చోట, గౌరవం లేని చోట<br>మనిషి ఉండడం మంచిది కాదు. |

- పై పద్యం ఆధారంగా, భావం ఆధారంగా ప్రశ్నలు వేయండి. జవాబులు చెప్పమనండి.
- పద్య భావాన్ని సొంతమాటల్లో చెప్పించండి.
- పద్యంలోని పదాలకు అర్థాలు చెప్పండి

  చనువు – ఆప్యాయత

  జగడము – గొడవ

  మనుజుడు – మనిషి

- పద్యంపాడే విధానాన్ని విద్యార్థులకు చెప్పండి.
- మరికొన్ని పద్యాలు సేకరించమని పిల్లలకు ఇంటిపని ఇవ్వండి.

# పునశ్చరణ

**TEACHER SHEET: 98** **Day:98**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

- పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి. పలకరించండి.
- మాట్లాడించండి.
- కింది సంఘటనను నల్లబల్ల పై రాయండి. చదివి వినిపించండి.

| |
|---|
| మనం పండగలకు, పుట్టినరోజులకు ఇతరుల మేలును మనస్ఫూర్తిగా కోరుతూ ప్రేమతో చేసే పలుకరింపే శుభాకాంక్ష. అది కేవలం పలకరింపు వరకే పరిమితం కాకుండా అవతలి వారి మనసుకు నచ్చే విధంగా రకరకాల శుభాకాంక్షల పత్రాలను (గ్రీటింగ్ కార్డులు) అందజేస్తాం. |

- పై పేరాలోని సరళపదాలు, గుణింత పదాలు, ద్విత్వాక్షర పదాలు, సంయుక్తాక్షర పదాలను గుర్తించండి. విడిగా రాయండి.

| | | |
|---|---|---|
| ఉదా: మనం | : | సరళ పదాలు |
| పలకరింపు, కేవలం, మేలు, రోజు, పండగ | : | గుణింత పదాలు |
| పుట్టినరోజు | : | ద్విత్వాక్షర పదాలు |
| మనస్ఫూర్తి, శుభాకాంక్షలు, పత్రాలు, గ్రీటింగ్ కార్డులు | : | సంయుక్తాక్షర పదాలు |

- ఈ పదాలను పిల్లలచేత చెప్పించండి.
- మరికొన్ని పదాలను చేర్చి నల్లబల్ల పై రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| మనం | జింక | అక్క | సంక్రాంతి | పిల్లలు |
| లత | గీత | మొగ్గ | అట్లతద్ది | శ్రీదేవి |
| కడవ | పురుగు | బుజ్జి | ఇష్టం | లిఖిత |
| అరక | పూలు | బుట్ట | రాజ్యం | రమ్య |
| పలక | తెలుపు | కొమ్మ | సౌకర్యం | గ్రీటింగ్ కార్డు |
| మడత | దైవం | ఉయ్యాల | చిట్కా | సంజన |

– పై

పదాలను చదివి వినిపించండి. పిల్లలతో చెప్పించండి. నోట్ బుక్ లో రాయించండి.

– ఉక్తలేఖనం చెప్పండి.

1. కింది వాక్యాలు చదవండి. సంయుక్తాక్షర పదం కింద గీత గీయండి. పక్కన రాయండి.

1. అమ్మ కర్పూరం వెలిగించింది ______________.
2. తాత వార్తాపత్రిక చదివాడు ______________.
3. కళ్యాణ్ తోటకు వెళ్ళాడు. ______________.
4. అర్చన బడికి వెళ్ళింది ______________.
5. వెంకట్ యాత్రలకు వెళ్ళాడు ______________..

2. పట్టికలోని పదాల ఆధారంగా చిన్న చిన్న వాక్యాలు రాయండి.

| | | | |
|---|---|---|---|
| పూర్ణ<br>శశి<br>వాసవి<br>ఆనంద్<br>మాధవి | ఆదివారం<br>సోమవారం<br>శుక్రవారం<br>బుధవారం | ఊరికి<br>సినిమాకు<br>సర్కస్ కు | వెళ్ళింది<br>వెళ్ళాడు. |

ఉదా: శశి సోమవరం సినిమాకు వెళ్ళాడు.

__________________________________

__________________________________

__________________________________

**3.** పదాలు జతపరచండి. వాక్యాలు రాయండి.

| | |
|---|---|
| 1. ఊడల | ముద్దబంతిపూలు |
| 2. విమానం ఆకాశంలో | ఊయల |
| 3. అట్టపెట్టెలో | ఎగురుతుంది. |
| 4. సూర్యుడు తూర్పున | పట్టుచీర ఉంది. |
| 5. పూలసజ్జలో | ఉదయిస్తాడు. |

**4.** కింది వాక్యాలు చదవండి, వరుసలో రాయండి.

| | |
|---|---|
| 3. కాకి గుడ్లు పెట్టింది. | 1.కాకి పుల్లలు ఏరింది. |
| 1. కాకి పుల్లలు ఏరింది. | ------------------ |
| 4. గుడ్లను పొదిగింది. | ------------------ |
| 2. గూడు కట్టింది. | ------------------ |
| 5. పిల్లలు చేసింది. | ------------------ |
| 7. ఎగిరి పోయాయి. | ------------------ |
| 6. పిల్లలకు రెక్కలు వచ్చాయి. | ------------------ |

**5.** కింద గీత గీసిన పదానికి వ్యతిరేకార్థంలో వాక్యం రాయండి.

ఆకాశం చూసినపుడు ఆనందం <u>కలుగుతుంది</u>.

ఉదా: ఆకాశం చూసినపుడు ఆనందం కలుగదు.

1. ఈరోజు చందమామ బాగా <u>ప్రకాశిస్తోంది</u>.

------------------------

2. చందమామ వృద్ధి చెందుతుంది.

________________________

3. నాకు కథలంటే ఇష్టం లేదు.

________________________

4. దేవి కి లడ్డూలంటే ఇష్టం.

________________________

**6.** కింది ఇవ్వబడిన వాక్యాలలో నామవాచకాలకు, సర్వనామాలకు, విశేషణాలకు ◯ చుట్టండి.

1. త్రివర్ణ పతాక చిత్రాన్ని గీయండి.

2. వాసవి తెలివైన బాలిక

3. అది ఎర్రని  రంగు పువ్వు.

4. ఆమె బొమ్మ  గీసింది.

5. శశి పుల్లని మామిడిపండు తిన్నది.

# పునశ్చరణ

**TEACHER SHEET: 99** **Day:99**

---

ఉపాధ్యాయులకు సూచనలు:

– పిల్లలను గుండ్రంగా కూర్చోబెట్టండి. పలకరించండి.

– మాట్లాడించండి.

– కింది సంఘటనను నల్లబల్ల పై రాయండి. చదివి వినిపించండి.

| |
|---|
| పూర్వం పరమానందపురం అనే గ్రామం ఉండేది. ఆగ్రామంలో పరమానందయ్య అనే పండితుడు ఉండేవాడు. ఆ చుట్టుప్రక్కల గ్రామాల్లో ఎవరింట్లో ఏ శుభకార్యం అయినా ఆయనే దగ్గరుండి నిర్వహించేవారు. ఆయన దగ్గర మొత్తం పన్నెండు మంది శిష్యులుండేవారు. వారు చాలా అమాయకులు. |

- పై పేరాలోని సరళ పదాలు, గుణింత పదాలు, ద్విత్వాక్షర పదాలు సంయుక్తాక్షర పదాలను గుర్తించండి. విడిగా రాయండి.

ఉదా: నంద, దగ్గర, మొత్తం, పన్నెండు, చాలా, అమాయకులు, వారు, శుభకార్యం, శిష్యులు.

- పై పదాలను పిల్లలచేత చెప్పించండి.
- మరికొన్ని పదాలను చేర్చి నల్లబల్లపై రాయండి.

| | | |
|---|---|---|
| సంతకం | నిప్పు | రాఖీపౌర్ణమి |
| తేది | గునపం | వినాయక చవితి |
| చిరునామా | హర్షం | ధర్మరాజు |
| సంబోదన | జంతుప్రదర్శనశాల | ఆస్ట్రేలియా |
| విషయం | కోతి | పుణ్యభూమి |
| ముగింపు | ఉగాది | కార్యాలయము |
| | మొహర్రం | |

- పై పదాలను చదివి వినిపించండి.
  పిల్లలతో చెప్పించండి. నోట్ బుక్ లలో రాయించండి.
- ఉక్తలేఖనం చెప్పండి.